RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in




02 జూలై 2025 బుధవారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:28



ప్రజాబలం

02 జూలై 2025 బుధవారం

# అంతా అధిష్ఠానం చేతుల్లోనే..

కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పుపై మరోసారి ఊహాగానాలు ఊపందుకున్నాయి. విజయదశమి నాటికి అధికార కాంగ్రెస్ పార్టీలో ముఖ్యమంత్రి పీఠంతోపాటు పిసిసి అధ్యక్ష స్థానం, మంత్రివర్గంలో మార్పులు చోటుచేసుకుంటాయని గత కొద్ది రోజులుగా కాంగ్రెస్ అసమ్మతి నేతలు బహిరంగంగానే ప్రకటనలు చేస్తున్నారు. అయితే అధికార మార్పిడి ఉండబోదని, సిద్ధరామయ్యే పూర్తికాలం పదవిలో కొనసాగుతారని ఆయన వర్గం నేతలు ధీమాగా ఉన్నారు. ఒకవేళ ముఖ్యమంత్రి స్థానాన్ని ఉపముఖ్యమంత్రి డికె శివకుమార్‌కు వదిలి పెట్టాల్సిన పరిస్థితి వస్తే పిసిసి అధ్యక్ష పదవిని తనకు చిరకాలంగా మద్దతు ఇస్తూ వస్తున్న మంత్రి సతీశ్ జారి?హొళికి కట్టబెట్టాలని సిద్ధరామయ్య పార్టీ అధిష్ఠానాన్ని కోరినట్లు సమాచారం.

మరోవైపు కర్ణాటకలో అధికార మార్పిడి గురించి సోమవారం విలేఖరులు అడిగిన ప్రశ్నకు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్పందిస్తూ, అంతా పార్టీ అధిష్ఠానవర్గం చేతుల్లో ఉందని వ్యాఖ్యానించడం గమనార్హం. ఈ విషయంపై ప్రతిపక్ష బిజెపి నేత తేజస్వి సూర్య స్పందిస్తూ కాంగ్రెస్ పార్టీలో అధిష్ఠానవర్గం అనేది దయ్యం లాంటిదని, అది ఎవరికీ కనిపించదు, వినిపించదని ఎద్దేవా చేశారు. పార్టీకి అధ్యక్షుడు అధిష్ఠానం కానప్పుడు మరెవరని కూడా ఆయన ఎదురుప్రశ్న వేశారు. మరోవైపు రాష్ట్ర కాంగ్రెస్‌లో ఎలాంటి లుకలుకలు లేవని, తాను, శివకుమార్‌లు కలిసి బాగానే పని చేస్తున్నామని చెప్పడానికి ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రయత్నిస్తున్నారు. సోమవారం మైసూరులో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఇరువురు నేతలు చేతులు పట్టుకుని పైకెత్తి తాము కలిసే ఉన్నామని చెప్పే ప్రయత్నం చేశారు.

అయితే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటినుంచీ ఇరువురు నేతలు కలిసి ఉన్నట్లు పైకి కనిపించినా ఇద్దరి మధ్య దూరం కొనసాగుతూనే ఉందనేది పార్టీ వర్గాల అభిప్రాయం. వాస్తవానికి 2023లో కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించినప్పటినుంచి కూడా ముఖ్యమంత్రి పీఠంపై వివాదం కొనసాగుతూనే ఉంది. సిఎం పదవికోసం సిద్ధరామయ్యతో పాటు శివకుమార్ కూడా గట్టిగానే ప్రయత్నించారు. ఇరువురూ చెరి రెండున్నరేళ్లు సిఎం పదవి చేపట్టేలా ఒప్పందం కుదిరినట్లు అప్పట్లో పెద్ద ఎత్తున ప్రచారం కూడా జరిగింది. అయితే దీనిపై అటు పార్టీ అధిష్ఠానం కానీ, ఇటు సిద్ధరామయ్య, శివకుమార్‌లు కానీ ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. రాష్ట్రంలో సిద్ధరామయ్య ముఖ్యమంత్రి పదవి చేపట్టి రెండేళ్లు పూర్తి కావస్తుండడంతో ఇప్పుడు మరోసారి నాయకత్వం మార్పుపై ఊహాగానాలు మొదలయ్యాయి.

వాస్తవానికి ముడా స్కామ్, వాల్మీకి కార్పొరేషన్ కుంభకోణం వెలుగులోకి వచ్చినప్పటినుంచి సిద్ధరామయ్య ముఖ్యమంత్రి పదవినుంచి తప్పుకోవాలని అటు ప్రతిపక్ష బిజెపితో పాటుగా ఇటు కాంగ్రెస్‌లోని అసమ్మతి నేతలు డిమాండ్ చేస్తూనే ఉన్నారు. అంతేకాదు, సిద్ధరామయ్య తప్పుకోకపోతే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రెండుగా చీలిపోతుందని అప్పుడు 'సందట్లో సడేమియా'గా తాము అధికారంలోకి రావచ్చని కాషాయ నేతలు భావిస్తున్నారని, కాంగ్రెస్‌లో అసమ్మతి కుంపట్ల వెనుక ఆ పార్టీ హస్తముందన్న విమర్శలు కూడా ఉన్నాయి. అధికారంలోకి రావడంకోసం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడానికి ఖాళీ ఖజానా పెద్ద అడ్డంకిగా మారడంతో సిద్ధరామయ్య సర్కార్‌పై ప్రజల్లో అసహనం మొదలైంది. దీనికి తోడు నిధులు లేకపోవడం, ఎక్కడికక్కడ అభివృద్ధి కార్యక్రమాలు ఆగిపోవడంతో అధికార పార్టీ నేతల్లో సైతం అసంతృప్తి ఉంది. ఈ తరుణంలో మళ్లీ పార్టీలో అసమ్మతి గళం బలంగా వినిపించడం మొదలైంది.

డిప్యూటీ సిఎం శివకుమార్ రెండు, మూడు నెలల్లో ముఖ్యమంత్రి అవుతారంటూ ఆయనకు సన్నిహితుడైన కాంగ్రెస్ ఎంఎల్ఎ ఇక్బాల్ హుస్సేన్ రెండు రోజుల క్రితం సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ ఏడాది చివర్లోగా కర్ణాటకలో నాయకత్వ మార్పు చేయాలని అధిష్ఠానం భావిస్తోందనే ఊహాగానాలు వినిపిస్తున్న తరుణంలో ఇక్బాల్ కామెంట్స్ రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఎవరు చెమటోడ్చారో అందరికీ తెలుసునని కూడా ఆయన వ్యాఖ్యానించడం గమనార్హం. తాను దాపరికపు మాటలు చెప్పనని, వాస్తవాలే చెప్తున్నానని ఆయన చేసిన వ్యాఖ్యలతో పరిస్థితి చేయిదాటేలా ఉందని కాంగ్రెస్ అధిష్ఠానం కూడా భావించినట్లు కనిపిస్తోంది. కర్ణాటక పార్టీ వ్యవహారాల ఇంచార్జి, పార్టీ ప్రధాన కార్యదర్శి రణదీప్ సింగ్ సుర్జేవాలాను హుటాహుటిన బెంగళూరుకు పంపించింది. మూడు రోజులపాటు రాష్ట్రంలోనే ఉండనున్న ఆయన అసమ్మతి ఎంఎల్ఎలందరితో ముఖాముఖి మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకుంటారని, ఆ తర్వాత అధిష్ఠానానికి ఆయన అందించే నివేదికపై సిద్ధరామయ్య భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఏదిఏమైనా కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిస్థితి మొదటినుంచీ కలహాల కాపురంగానే ఉండడం గమనార్హం. పార్టీ అధికారంలో ఉన్న మూడు రాష్ట్రాల్లో అత్యంత కీలకమైన కర్ణాటకలో పరిస్థితితో కాంగ్రెస్ అధిష్ఠానానికి కూడా తల బొప్పి కడుతోంది.

# రంగ రంగ వైభవంగా బల్కంపేట్ ఎల్లమ్మ కళ్యాణోత్సవం



**సనత్ నగర్ (ప్రజాబలం ప్రతినిధి నరేష్) జూలై 1** బల్కంపేట ఎల్లమ్మ తల్లి దీవెనలతో రాష్ట్రం సుభిక్షంగా, ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆకాంక్షించారు. మంగళవారం బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణానికి హాజరయ్యారు. ముందుగా ఆలయ పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భక్తుల కోరికలు తీర్చే అమ్మగా పూజలు అందుకుంటున్న ఎల్లమ్మ తల్లి కళ్యాణానికి ప్రతి ఏటా లక్షలాది మంది వివిధ ప్రాంతాల నుండి వస్తారని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 10 సంవత్సరాలలో ఆలయాన్ని ఎంతో అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు. పుణ్యక్షేత్రం మాదిరిగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం, దాతల సహకారంతో అనేక అభివృద్ధి పనులు చేసిన విషయాన్ని వివరించారు. ఇక్కడకు వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా అన్ని సౌకర్యాలు కల్పించడం వలన అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తుల సంఖ్య పెరిగిందని తదనుగుణంగా ఆలయ ఆదాయం కూడా గణనీయంగా పెరిగిందని అన్నారు. రాష్ట్ర ఆవిర్భావానికి ముందు అమ్మవారి కళ్యాణాన్ని ఆలయం లోపల నిర్వహించే వారని, కొందరికి మాత్రమే కళ్యాణం వీక్షించే అవకాశం ఉండేదని వివరించారు. దీనిని దృష్టిలో ఉంచుకొని ఆలయం ముందు భారీ రేకుల షెడ్డు నిర్మించి షెడ్డు క్రింద కళ్యాణాన్ని నిర్వహిస్తూ వస్తున్నట్లు వివరించారు. 10 సంవత్సరాల పాటు తెలంగాణ ప్రభుత్వ హయాంలో ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణానికి వచ్చే భక్తుల సంఖ్యను దృష్టిలో ఉంచుకొని ఎలాంటి ఆటంకాలు ఏర్పడకుండా ఘనంగా కళ్యాణాన్ని నిర్వహించడం జరిగిందని చెప్పారు. ఇక్కడకు రాలేని వారు సైతం అమ్మవారి కళ్యాణాన్ని వివిధ ప్రసార మాధ్యమాల ద్వారా వీక్షించేలా ప్రత్యక్ష ప్రసారం జరిగేలా ఏర్పాట్లు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అదే పరంపర కొనసాగుతూ ఈ సంవత్సరం కూడా అమ్మవారి కళ్యాణానికి అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని చెప్పారు. బుధవారం నిర్వహించే అమ్మవారి రథోత్సవం కూడా ఎలాంటి ఆంక్షలు, ఆటంకాలు లేకుండా జరిగేలా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఎమ్మెల్యే వెంట మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, బి ఆర్ ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు కొలన్ బాల్ రెడ్డి, హన్మంతరావు, ఆకుల హరికృష్ణ, నాయకులు అశోక్ యాదవ్, ప్రవీణ్ రెడ్డి, నామన సంతోష్ కుమార్, శ్రీహరి, కొలన్ భూపాల్ రెడ్డి, బాసా లక్ష్మి, లక్ష్మి, బలరాం, గోపిలాల్ చౌహాన్, వనం శ్రీనివాస్, నారాయణ రాజు, సురేందర్ తదితరులు ఉన్నారు.



# కిషన్‌రెడ్డి మాట్లాడే ప్రతి మాట.. కెటిఆర్ ఆఫీసు నుండి వచ్చే ప్రెస్‌నోటే..

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు





హైదరాబాద్ జూలై 1 బీకేంద్ర మంత్రి కిషన్ రెడ్డిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ను బతికించే పనిలో కిషన్‌రెడ్డి ఉన్నారంటూ షాకింగ్ కామెంట్స్ చేశారు. మంగళవారం సిఎం రేవంత్ మాట్లాడుతూ.. కిషన్‌రెడ్డి మాట్లాడే ప్రతి మాట.. కెటిఆర్ ఆఫీసు నుండి వచ్చే ప్రెస్‌నోటేనని అన్నారు. "తెలంగాణకు సంబంధించిన పలు అంశాలపై మేం కిషన్‌రెడ్డి దగ్గరికి వెళ్తే.. ఆయన ఎప్పుడూ మమ్మల్ని కేంద్ర మంత్రి దగ్గరికి తీసుకుపోలేదు. మేం పోతే.. మాకంటే ముందు రోజే ఆయన మంత్రులను కలుస్తున్నారు. కిషన్‌రెడ్డి తీరు అనుమానాలు కలిగిస్తున్నాయి. రాష్ట్ర నీటి హక్కులను కాపాడటంలో పోరాడుతునే ఉంటాం. రాజకీయంగా, న్యాయపరంగా పోరాడుతాం" అని సీఎం రేవంత్ రెడ్డి

# నేను పేరుకే అధ్యక్షుడిని.... నేనెప్పటికీ కార్యకర్తను... మీ సేవకుడినే

## బీజేపీ రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన ఎన్.రామచంద్రరావు




**నాంపల్లి ప్రజాబలం ప్రతినిధి:** కార్యకర్తలే ఈ పార్టీకి నిజమైన సారథులు

ఉమ్మడి ఏపీలో జనసంఘ్ అభ్యర్థి పోటీచేస్తే వెయ్యి ఓట్లు మాత్రమే వచ్చాయి...కమ్యూనిస్టు పార్టీ గెలిచింది

ఆనాడు జనసంఘ్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు టపాసులు కాల్చారు..

ఇదేందని కమ్యూనిస్టులు అడిగితే గత ఎన్నికల కంటే ఎక్కువ ఓట్లు వచ్చాయని సంబురాలు చేసుకుంటున్నామని చెప్పారు

ఇయాళ అదే ఉత్సాహంతో ఈరోజు తెలంగాణలో 8 ఎమ్మెల్యే, 8 ఎంపీ, 3 ఎమ్మెల్సీ సీట్లను కైవసం చేసుకున్నాం

పార్టీ కోసం సైకిల్ పై రాష్ట్రమంతటా తిరుగుతూ ఎంతో కష్టపడ్డాం

బీజేపీ ఈ స్థాయికి వచ్చిందంటే... ఎంతో మంది కార్యకర్తల, నాయకులు త్యాగాలున్నాయి

మీ చెమట కష్టంతోనే బీజేపీ ఎదిగింది

అందరి ఆశీస్సులతో నేను రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికవడం గర్వంగా ఉంది

ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికవడం చాలా సంతోషంగా ఉంది

నక్సలైట్ల తూటాలకు బలైన బీజేపీ నాయకుల బలిదానాలవల్లే పార్టీ ఈ స్థాయికి ఎదిగింది

బీజేపీ మాస్ క్యాడర్ పార్టీ... సిద్ధాంత బలమున్న పార్టీ

కలిసికట్టుగా గొల్లకొండ కోటపై కాషాయ జెండా ఎగరేద్దాం

బీజేపీలో కొత్త, పాత అనే పంచాయతీ లేదు

నది ప్రవహించాలంటే కొత్త నీరు రావాల్సిందే...

లి

తెలంగాణ యువత రాజకీయాల్లోకి రావాల్సిందే

యువకులారా...మహిళలారా... బీజేపీలోకి రండి

33 శాతం రిజర్వేషన్ల అమలుతో మహిళలకు ఎన్నో అవకాశాలు రాబోతున్నాయ్

తెలంగాణ ప్రజలంతా బీజేపీవైపు చూస్తున్నారు

పంచాయతీ నుండి పార్లమెంట్ వరకు గెలుపే లక్ష్యంగా పనిచేస్తాబీఆర్ఎస్, కాంగ్రెస్ వాట్సాప్ వర్శిటీలను పెట్టుకుని ఫేక్ న్యూస్ ను ట్రోలింగ్ చేస్తున్నారుస్వామి వివేకానంద చెప్పిన మాటలను గుర్తు తెచ్చుకుని పోరాడదాం

మీకు దమ్ముంటే... నేరుగా ఎదురుగా పోరాడదాం రండి

మీరు దమ్ములేని పిరికిపందలు కాబట్టే వెనుకుండి ఫేక్ న్యూస్ ట్రోల్ చేస్తున్నారు

నేను క్రిమినల్ లాయర్ ను.... ఫేక్ న్యూస్ సూత్రధారులను బోనులో నిలబెట్టేందుకూ వెనుకాడనురామచంద్రరావు సౌమ్యుడు కాదు...

ఏబీవీపీగా ఉన్నప్పుడే జైలుకు వెళ్లొచ్చినోడిని

పోలీసుల లాఠీ దెబ్బలు తిన్నోడిని..

కాళ్లు, చేతులు విరగ్గొట్టుకున్నా సిద్ధాంతాన్ని వీడకుండా పనిచేసినోడిని

నేను సౌమ్యుడినే.. యుద్ధంలోకి దిగితే యోధుడినే... కత్తి దూయడంలో ముందుంటా

విద్యార్థులు, న్యాయవాదులతో, పేదల పక్షాన న్యాయ పోరాటం చేసినోడిని

ఇకపై తెలంగాణ ప్రజల పక్షాన అలుపెరగని పోరాటాలకు సిద్ధం

కలిసికట్టుగా అందరితో కలిసి పనిచేస్తా.... బీజేపీని అధికారంలోకి తీసుకొస్తా

# యూరియా కోసం రైతుల బారులు

ఆర్మూరు వర్షాలు కురుస్తుండటంతో రైతులు వ్యవసాయ పనుల్లో బిజీగా మారారు.దీంతో యూరియా కు డిమాండ్ పెరిగింది.యూరియా బస్తాల కోసం సహకార సంఘాల వద్ద క్యూ ఆడుతున్నారు రైతులు.నిజామాబాద్‌జిల్లా ఆర్మూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం తెల్లవారు జామున నుంచే బారులు తీరారు.ఒకే ఒక్క లారీ లోడ్ రావడంతో రైతులు ఎగబడ్డారు.సొసైటీ పరిధిలో సుమారు 2 వేల మంది రైతులు ఉండగా చాలినంత యూరియా రావడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు రైతులు.

RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in



02 జూలై 2025 బుధవారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:28

# తెలంగాణకు నీటి కేటాయింపులు కోసం స్పష్టమైన విధానంతో ముందుకు వెళతాం

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** గోదావరి, కృష్ణా జలాలపై తెలంగాణకు నీటి కేటాయింపులు, హక్కుల సాధన కోసం స్పష్టమైన విధానంతో ముందుకు వెళతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణలో నిర్మిస్తున్న ప్రాజెక్టులకు పక్కాగా నీటి కేటాయింపులు జరిపిన తర్వాతే మిగులు, వరద జలాలకు పరిష్కారం లభిస్తుందని అన్నారు.

మిగులు, వరద జలాల్లోనూ రెండు రాష్ట్రాల మధ్య నిష్పత్తి ప్రకారం కేటాయింపులు జరగాలని స్పష్టం చేశారు.

గోదావరి – కృష్ణా బేసిన్‌లో తెలంగాణ నీటి వాటా అన్న అంశంపై పూలె ప్రజాభవన్ లో ప్రజా ప్రతినిధులకు రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ముఖ్యమంత్రి తో పాటు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , ఇతర మంత్రివర్గ సహచరులు, ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు.

జల వివాదాలపై చారిత్రక పరిణామాలు, రాష్ట్ర విభజన చట్టంలో పొందుపరిచిన అంశాలు, తెలంగాణలో చేపట్టిన ప్రాజెక్టులు, కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణ హక్కులు, చట్టాలను ఉల్లంఘించి ఆంధ్రప్రదేశ్ చేపడుతున్న ప్రాజెక్టులు, అడ్డుకోవడానికి ప్రభుత్వం చేసిన ప్రయత్నాల వంటి అన్ని అంశాలపై సమగ్రమైన వివరాలు అందించారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "ఇరు రాష్ట్రాల జల వివాదాలను పరిష్కరించడానికి కేంద్ర ప్రభుత్వం పెద్దన్న పాత్ర పోషించాలి. అలా కాకుండా ఇరు రాష్ట్రాల మధ్య వివాదాలు సృష్టించే విధానం సరైనది కాదు. తెలంగాణ కడుతున్న ప్రాజెక్టులకు పక్కాగా నీటి కేటాయింపులు జరిపినప్పుడే జల వివాదాలకు పరిష్కారం దొరుకుతుంది.

గోదావరి, కృష్ణా జలాల్లో తెలంగాణ శాశ్వత హక్కుల కోసం స్పష్టమైన విధానంతో ముందుకు పోతాం. నీటి కేటాయింపులు, వాటిపై హక్కులను ఎలా సాధించుకోవాలన్నదే ప్రభుత్వ ప్రధాన ఎజెండా. ముందుగా తెలంగాణలో చేపట్టిన ప్రాజెక్టులకు చట్టబద్ధమైన నికర కేటాయింపులు జరపాలి. ఆ తర్వాత మిగులు, వరద నీటి అంశాలకు పరిష్కారం దొరుకుతుంది.

తెలంగాణలోని పెండింగ్ ప్రాజెక్టులు కట్టుకున్న తర్వాత మిగులు, వరద జలాలెన్ని ఉన్నాయన్న అంశం వస్తుంది.

వాటిల్లోనూ ఇరు రాష్ట్రాలకు కేటాయింపులు జరగాల్సి ఉంది. మిగులు, వరద జలాల్లోనూ నిష్పత్తి ప్రకారం తెలంగాణకు హక్కులు ఉంటాయి.

పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు 45 టీఎంసీల నీటి కేటాయింపులతో పాటు ఇతర ప్రాజెక్టులకు ఆంధ్రప్రదేశ్ నిరభ్యంతర పత్రం ఇవ్వాలి. ఎందుకు ఇవ్వడం లేదు. ఒకవైపు తెలంగాణ నికర జలాలపై అభ్యంతరపెడుతూ మరోవైపు మిగులు జలాల పేరుతో ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టులు ఎలా నిర్మిస్తుంది.

తెలంగాణ నీటి హక్కుల కోసం సమయం, సందర్భానుసారంగా సాంకేతికంగా, రాజకీయంగా, న్యాయపరంగా పోరాటం కొనసాగిస్తాం. గడిచిన తొమ్మిదిన్నర సంవత్సరాల్లో తీసుకున్న నిర్ణయాలు తెలంగాణకు గుదిబండగా మారింది.

ఉమ్మడి రాష్ట్రంలో నికర జలాలపై స్పష్టమైన కేటాయింపులు జరిగాయి. ఆ తర్వాత రాష్ట్ర విభజన అనంతరం తెలంగాణలో ప్రాజెక్టులను పూర్తి చేయలేదు. నీటి కేటాయింపుల అనుమతులను కూడా తీసుకురాలేదు. ప్రాజెక్టులు పూర్తి చేసి ఉంటే ఈ పరిస్థితులు వచ్చేవి కాదు.

ఈ విషయాల్లో ఇరు రాష్ట్రాల మధ్య ఉన్నతస్థాయి అధికారుల మధ్య చర్చలు జరగాలి. అప్పటికే తేలకపోతే అపెక్స్ కమిటీ ముందు చర్చించి పరిష్కరించుకోవాలి.

గోదావరి, కృష్ణా జలాల్లో తెలంగాణ హక్కుల కోసం సాంకేతిక అంశాలను ప్రభుత్వాల ముందు, రాజకీయపరమైన అంశాలను ప్రజల ముందు, న్యాయపరమైన చిక్కులను న్యాయస్థానాల్లో పోరాటం చేస్తాం. ఈ వాస్తవాలను ప్రజలకు వివరించండి" అని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు.

# ఎల్బీ స్టేడియం ను సందర్శించిన

## తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్.. టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్..





4వ తేదీన ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే. గారు ముఖ్యఅతిథిగా పాల్గొనే గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షుల సమ్మేళనం కార్యక్రమాలు నిర్వహించే ఎల్బీ స్టేడియం ఏర్పాట్లను ఈ రోజు రాత్రి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారి వెంట ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్, సాట్ చైర్మన్ శివ సేనా రెడ్డి, ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయి తదితరులు ఉన్నారు.

# గాంధీ భవన్ లో చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ నాయకుల సమావేశం..





రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి అధ్యక్షతన సమావేశం.. ముఖ్య అతిథిగా పాల్గొన్న టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబు, ఎంపీ అనిల్ యాదవ్, చైర్మన్ ఫహీం ఖురేషి, చేవెళ్ల పార్లమెంటు ఇంచార్జ్ ఎమ్మెల్యే పర్ణికా రెడ్డి, కె.ఎల్.ఆర్., ఉపాధ్యక్షులు బొంతు రామ్మోహన్, వేణు గౌడ్, చైర్మన్ లు, ప్రధాన కార్యదర్శులు. నాయకులు

# పాశమైలారం మృతుల కుటుంబాలకు రూ.కోటి నష్టపరిహారం:సిఎం రేవంత్ రెడ్డి






**సంగారెడ్డిప్రజాబలం ప్రతినిధి జూలై 1** బీ: పాశమైలారం బాధిత కుటుంబాలకు ఆర్థికంగా తక్షణ సాయం కల్పించాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. సిగాచి ప్రమాదం దురదృష్టకరమని, అత్యంత విషాద ఘటన అని సానుభూతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తక్షణమే రూ.లక్ష, క్షతగాత్రులకు రూ.50 వేలు సాయం అందించాలన్నారు. మృతుల కుటుంబాలకు రూ.కోటి నష్టపరిహారం ఇప్పిస్తామని, క్షతగాత్రుల వైద్య ఖర్చులు తామే భరిస్తామన్న ఫ్యాక్టరీ యాజమాన్యం పేర్కొందన్నారు. సిగాచి పరిశ్రమ ప్రమాద స్థలాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. అనంతరం ఆస్పత్రిలో రేవంత్ బాధితులను పరామర్శించారు. సిఎం వెంట మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు. పాశమైలారంలో సిగాచిని పరిశీలించిన అనంతరం అధికారులతో సిఎం రేవంత్ సమీక్ష జరిపారు.పరిశ్రమ అనుమతులు, భద్రతా ప్రమాణాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరిశ్రమ బోర్డు సభ్యులు ఎవరా? అని అడిగి తెలుసుకున్నారు. పరిశ్రమను తనిఖీ చేశారా అని ఫ్యాక్టరీస్ డైరెక్టర్‌ను రేవంత్ ప్రశ్నించారు. తాజా ప్రమాదంపై నిపుణులతో విచారణ జరిపి పూర్తి నివేదిక ఇవ్వాలని సిఎం ఆదేశించారు. ఇప్పటికే తనిఖీ చేసిన అధికారులతో కాకుండా కొత్త వారితో విచారణ జరిపించాలని ఆదేశాలు జారీ చేశారు.ఇది నష్టపరిహారం కాదని అధికారులకు రేవంత్ తెలిపారు. గాయపడ్డవారికి మెరుగైన వైద్యం అందించాలని, ఖర్చును భరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. మృతులు, గాయపడిన వారి పిల్లల చదువుల బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని స్పష్టం చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రమాదానికి సంబంధించి ప్రాథమిక సమాచారం తమ దగ్గర ఉందని, విచారణ జరిగి నివేదిక వచ్చాక పూర్తి వివరాలు వెల్లడిస్తామన్నారు.

# బనకచర్లకు బ్రేక్...

కర్నూలు, జూలై 1, బనకచర్ల ప్రాజెక్టుకు సంబంధించి ఏపీ ప్రభుత్వానికి షాక్ తగిలింది. కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ అనుమతి ఇవ్వడానికి నిరాకరించింది. బనకచర్ల ప్రాజెక్టుపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వలేమని కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ తెలిపింది. అలాగే ఏపీ ప్రభుత్వానికి పలు సూచనలు చేసింది. 3000 టీఎంసీల గోదావరి జలాలు ఏటా సముద్రంలో కలుస్తున్నాయని.. ఇందులో 200 టీఎంసీలు ఉపయోగించుకునేందుకు ఏపీ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టు ప్రతిపాదించింది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి కేంద్రం షాకిచ్చింది. ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదించిన బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు నిరాకరించింది. పోలవరం – బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతి ఇవ్వలేమని కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ తెలిపింది. బనకచర్ల ప్రాజెక్టుపై పలు అభ్యంతరాలు వచ్చాయన్న కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ.. బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వాలంటే గోదావరి వాటర్ డిస్ప్యూట్ ట్రైబ్యునల్ తీర్పును పరిశీలించాలని పేర్కొంది. ఈ నేపథ్యంలో ప్రాజెక్టుకు కావాల్సిన పర్యావరణ అనుమతుల కోసం సీడబ్ల్యూసీని సంప్రదించాల్సిన అవసరం ఉందని కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ అభిప్రాయపడింది. 1983లో గోదావరి ట్రైబ్యునల్ ఇచ్చిన తీర్పునకు విరుద్ధంగా బనకచర్ల ప్రాజెక్టును నిర్మిస్తున్నారని కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ తెలిపింది.బనకచర్ల ప్రాజెక్టు లో నీటి నిల్వపై కేంద్ర ప్రభుత్వంతో అధ్యయనం చేయించడం సహా, ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు సంబంధించిన అనుమతులు, పర్యావరణంపై ఏ మేరకు ప్రభావం పడుతుందనే దానిపై అంచనా వేసిన తర్వాతే బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతి ఇవ్వడానికి అవకాశం ఉంటుందని కమిటీ వెల్లడించింది. బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతుల ఇవ్వలేమన్న కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ.. ఏపీ ప్రభుత్వానికి కీలక సూచనలు చేసింది. బనకచర్ల ప్రాజెక్టు ప్రతిపాదనలపై కేంద్ర జలసంఘం సాయంతో వరద నీటి లభ్యతపై అధ్యయనం చేయాలని సూచించింది. అలాగే గోదావరి వాటర్ డిస్ప్యూట్స్ ట్రైబ్యునల్ అవార్డుకు విరుద్ధంగా ఉన్న అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని సూచించింది. అలాగే ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య జల పంపిణీపై సెంట్రల్ వాటర్ కమిషన్ అనుమతి తీసుకోవాలని తెలిపింది.సముద్రంలో వృథాగా కలిసే గోదావరి వరద జలాలను రాయలసీమకు మళ్లించి.. రాయలసీమను సస్యశ్యామలం చేయాలని ఏపీ ప్రభుత్వం భావించింది. గోదావరి నుంచి 3000 టీఎంసీల నీరు సముద్రంలో కలుస్తోందని.. ఇందులో 200 టీఎంసీల నీటిని బనకచర్ల ప్రాజెక్టు ద్వారా ఉపయోగించుకుంటే రాయలసీమకు మేలు కలుగుతుందని సీఎం చంద్రబాబు పదే పదే చెప్తున్నారు. సముద్రంలో వృథాగా కలిసే మిగులు జలాలను రెండు రాష్ట్రాలూ ఉపయోగించుకోవాలని చంద్రబాబు సూచిస్తున్నారు. ఈ క్రమంలోనే రూ. 80,000 కోట్లతో బనకచర్ల ప్రాజెక్టు చేపట్టేందుకు ఏపీ ప్రభుత్వం ప్రణాళికలు రచించింది.అయితే, తెలంగాణ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టును తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. గోదావరి నీటి వివాదాల ట్రైబ్యునల్, పునర్విభజన చట్టం నిబంధనలకు విరుద్ధంగా బనకచర్ల ప్రాజెక్టును చేపడుతున్నారని.. బనకచర్ల ప్రాజెక్టు తెలంగాణ నీటి హక్కులకు భంగం కలిగిస్తుందని అభ్యంతరం తెలిపింది. ఈ పరిణామాల నేపథ్యంలో కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ.. బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు నిరాకరించింది.

# వివాదంలో రాయుడు మిలటరీ

విశాఖపట్టణం, జూలై 1,విశాఖపట్నం హైవే రోడ్డుపై ఓ మిలిటరీ హోటల్ తిరుమల శ్రీవారి ఆలయ గర్భగుడి నమూనాతో నిర్మించబడి ఉండటమే కాకుండా, జయ ? విజయలు, బంగారు వాకిలి, రాములవారి మెడ, కులశేఖర పడి లాంటి కీలక ప్రాంతాల నమూనాలతో సెట్ వేయడంపై కొందరు భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. హోటల్ లో నాన్ వెజ్ వంటలు వడ్డించడంతో శ్రీ వేంకటేశ్వర స్వామి ప్రతిష్ఠను కించపరచినట్లు భక్తులు మండిపడుతూ సోషల్ మీడియాలో కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. తిరుమల గర్భాలయ నమూనా.. అది కూడా హోటల్ రూపంలో? తిరుమల శ్రీవారి గర్భాలయం అంటే ప్రతి హిందువు గుండె లోతుల్లో భక్తితో నిలిచే పవిత్ర స్థలం. అలాంటి ఆలయ నమూనాను ఉపయోగించి ఓ హోటల్ నిర్మించడం, అందులో మాంసాహార వంటకాలను వడ్డించడం నిజంగా శ్రద్ధా సంపన్న భక్తుల మనసును కలచివేస్తోందన్నది అసలు ఆరోపణ. ఇది సాధారణ వ్యాపార చర్యగా కాకుండా, భక్తుల మత భావనలపై అవమానకరంగా ఉందంటూ భక్తులు మండిపడుతున్నారు. రాయుడు మిలిటరీ హోటల్ విశాఖపట్నం హైవే పక్కనే ఉన్న ఈ హోటల్ పేరు రాయుడు మిలిటరీ హోటల్. హోటల్ నిర్మాణం మొత్తం తిరుమల ఆలయ నిర్మాణ శైలిలోనే తీర్చిదిద్దబడినట్లు వైరల్ అవుతోంది. హోటల్ గేటు వద్ద జయ, విజయల విగ్రహాలు, ఆలయ సుదర్శన చక్రం గుర్తులు, స్వామివారి మెడలో కనిపించే అలంకరణలు కూడా ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు. తీర్థక్షేత్ర గౌరవాన్ని వ్యాపారానికి వాడకూడదన్నది పలువురి భక్తుల వాదన. తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం కేవలం ఆలయం ఒక్కటే కాదని, అది కోట్లాది హిందువుల ఆధ్యాత్మిక కేంద్రం. అలాంటి గర్భాలయ నమూనాను ఓ మాంసాహార హోటల్ కు ఉపయోగించడమేంటని ప్రశ్నిస్తున్నారూ భక్తులు.

ఇది భక్తుల మనోభావాలను గాయపరచడమే కాకుండా, తిరుమల ఆలయం గొప్పతనాన్ని, గౌరవాన్ని తక్కువ చేస్తుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. టీటీడీకి ఫిర్యాదు చేసిన కిరణ్ రాయల్ ఈ హోటల్ వ్యవహారాన్ని గుర్తించిన తిరుపతికి చెందిన కిరణ్ రాయల్ అనే భక్తుడు తక్షణమే టీటీడీ ఈఓ, చైర్మన్ లకు ఫిర్యాదు చేశారు. ఫోటోలు, వీడియోలతో సహా పూర్తి సమాచారం అందజేశారు. ఇదే కాకుండా హోటల్ ఎదుట నిరసన చేపట్టేందుకు సిద్ధమవుతున్నట్లు ప్రకటించారు. తిరుమల గౌరవాన్ని ఈ స్థాయిలో తక్కువ చేస్తూ ఎవరు వ్యాపారం చేసినా సహించేది లేదని స్పష్టంగా హెచ్చరించారు ఇలా శ్రీవారి గర్భాలయ నమూనాలతో నాన్ వెజ్ హోటళ్లు పెరిగిపోతే ఇది భక్తుల మనోభావాలపై ఘాతుకమే అవుతుంది. దీని పట్ల చర్యలు తీసుకోకపోతే, రాయుడు హోటల్ ఎదుట భక్తులంతా పెద్ద సంఖ్యలో ఆందోళన చేయడానికి సిద్ధం అవుతున్నామని కిరణ్ రాయల్ స్పష్టం చేశారు. ఆయన మాటలకు సోషల్ మీడియాలోను భారీ స్పందన లభిస్తోంది. ఇలాంటి వాటిని అరికట్టడానికి టీటీడీ దృష్టి పెట్టాలని కిరణ్ రాయల్ అభిప్రాయపడుతున్నారు. కిరణ్ రాయల్ చేసిన ఫిర్యాదులో మరో కీలక అంశం ఉందని కొందరు భక్తులు వాదిస్తున్నారు. భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండేందుకు విజిలెన్స్ స్పెషల్ వింగ్ ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తిరుమల ఆలయ నమూనాలు, గుర్తులు ఎవరు దుర్వినియోగం చేస్తున్నారో పర్యవేక్షించే ప్రత్యేక బృందం అవసరం అన్నది ఆయన అభిప్రాయం. మండిపడుతున్న భక్తులు ఈ ఘటనపై సోషల్ మీడియా ద్వారా పెద్ద సంఖ్యలో భక్తులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. శ్రీవారి ప్రతిష్ఠను బిజినెస్‌కు వాడుకోవడం ఎంతవరకు న్యాయం? ఇది కేవలం అలంకరణ కాదు.. మతసంబంధిత గౌరవాన్ని తృణప్రాయంగా తీసుకునే చర్య అంటూ స్పందిస్తున్నారు.

కొన్ని సంఘాలు ఇప్పటికే హోటల్ మూసివేయాలని డిమాండ్ చేస్తున్నాయి. ఇలాంటివి ఒకసారి తలెత్తితే భవిష్యత్‌లో మరిన్ని ఉదంతాలు ఎదురయ్యే ప్రమాదం ఉంటుందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. అందుకే టీటీడీ ఈ విషయంలో తక్షణమే స్పందించి, న్యాయపరంగా, పరిపాలనా పరంగా తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందంటున్నారు. తిరుమల గర్భాలయ నమూనా పేరుతో మాంసాహార హోటల్ నడిపిన వ్యవహారం పునరావృతం కాకుండా.. టీటీడీ చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు. మొత్తం మీద ఈ విషయంపై టీటీడీ దృష్టి సారించినట్లు సమాచారం. అయితే చివరగా కొసమెరుపు ఏమిటంటే.. భక్తి కొద్దీ ఆ నమూనాను తయారు చేసి ఉండవచ్చని, మరికొందరు నెటిజన్స్ హోటల్ యాజమాన్యానికి మద్దతుగా కామెంట్స్ చేయడం విశేషం

# కొత్త ఎమ్మెల్యేలకు ఫుల్ క్లాస్

విజయవాడ, జూలై 1, రాబోయే 2029 ఎన్నికలకు టీడీపీ ఇప్పుటి నుంచే రెడీ అవుతోందా? పదే పదే నేతలతో సమావేశాలు అందుకేనా? ఓ వైపు సర్వేలు.. మరోవైపు సమావేశాలు పెట్టి హెచ్చరికల వెనుక కారణం అదేనా? కొందరు నేతలు తీరు మారడం లేదా? అందులో పాతవారితోపాటు కొత్తవారు ఉన్నారా? పార్టీ ఆఫీసులో ఆదివారం జరిగిన సమావేశానికి 56 మంది డుమ్మా కొట్టడంపై ఆయా నేతలు సీఎం చంద్రబాబు లిస్టులో ఉన్నట్టేనా? అవుననే సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి. ఏపీలో ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అయిన సందర్భంగా టీడీపీ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఆదివారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో దాదాపు ఏడు గంటలపాటు సుదీర్ఘంగా సాగింది. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన సమావేశం.. సాయంత్రం 6 గంటలకు సాగింది. ఏడాది పాలన గురించి నేతలు, కార్యకర్తలకు వివరిస్తూనే.. అమలు చేసినవాటిని ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలని దిశానిర్దేశం చేశారు. ప్రత్యర్థుల వ్యూహాలు.. గతంలో జరిగిన కొన్ని పరిణామాలను వివరించారు. సుమారు రెండు గంటలు మాట్లాడిన సీఎం చంద్రబాబు.. తొలిసారి గెలిచిన ఎమ్మెల్యేలకు చురకలు అంటించారు. రాబోయే రెండు, మూడు దశాబ్దాల నాటికి అవసరమైన నాయకత్వాన్ని తీసుకురావాలనే ఆలోచనతో అవకాశం ఇచ్చానని, దాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పని చేయకుండా సలహాలకే పరిమితమైన ఎమ్మెల్యేలు రాబోయేది కష్టకాలమని స్పష్టంగా చెప్పేశారు. నిత్యం ప్రజల్లో ఉండి వారి మద్దతు ఉన్నవారికే పదవులైనా, టికెట్లయినా ఇస్తామని మరోసారి క్లారిటీ ఇచ్చేశారు. ఎంపీలు, ఎమ్మెల్యేల పనితీరుపై ఎప్పటికప్పుడు సమాచారం తెప్పించుకుంటున్నానని తెలిపారు. సర్వేలను విశ్లేషించి బేరీజు వేస్తున్నానని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం ఎమ్మెల్యేలతో ప్రత్యేకంగా మాట్లాడుతున్నట్లు తెలిపారు.

రోజుకు నలుగురు ఎమ్మెల్యేలతో వన్ టు వన్ మాట్లాడుతున్నానని వెల్లడించారు. మీరు చెప్పింది వింటానని, తాను సలహాలు ఇస్తానని అన్నారు సీఎం చంద్రబాబు. నేతలు మారితే ఓకేనని.. మారకుంటే ఆ విధంగా ముందుకు వెళ్లాల్సి ఉంటుందని కాస్త నవ్వుతూ సున్నితంగా హెచ్చరించారు. ఎలాంటి మొహమాటానికి తావు లేదని తేల్చి చెప్పేశారు. కేవలం ఎమ్మెల్యేలకు మాత్రమేకాదని, సొంత నియోజకవర్గంలో ఎవరు తప్పుచేసినా పక్కన పెడతానని అన్నారు. ఇప్పుడు గెలిచిన వాళ్లు మళ్లీ మళ్లీ గెలవాలన్నదే నా ఆశ అని, పార్టీలో నేతలంతా ఆ విధంగా ఆలోచన చేయాలని సూచన చేశారు.

డబ్బులు పంచి ఎన్నికల్లో గెలుస్తామనే ధీమా వద్దని, గత ఎన్నికల్లో ఎక్కువ ఖర్చు పెట్టిన వాళ్లు కేవలం 11 సీట్లకు పరిమితమయ్యారని గుర్తు చేశారు. సమావేశానికి గైర్హాజరు కావడానికి కారణాలు తెలుసుకున్నారు అధినేత చంద్రబాబు. కొందరు విదేశీ పర్యటనలని చెప్పారు. మరికొందరు దేవుడి దర్శనానికి వెళ్తున్నామని సమాధానం ఇచ్చారని వివరించారు. నేతలు నియోజకవర్గాల ప్రజలకు దూరంగా ఉండటం సరికాదన్నారు.

ఆహ్వానితుల్లో 56 మంది హాజరుకాలేక పోవడంపై అసహనం వ్యక్తం చేశారు సీఎం చంద్రబాబు. ఆదివారం సమావేశానికి ఎంతమంది వచ్చారు? సంతకాలు పెట్టి ఎంతమంది వెళ్లారు? చివరివరకు ఎంతమంది ఉన్నారో తన వద్ద జాబితా ఉందని హెచ్చరించారు.

పార్టీ కార్యక్రమాలకు రానివారు నియోజకవర్గాల్లో ఏం తిరుగుతారు? ఏం పని చేస్తారని మండిపడ్డారు. మొత్తానికి కొందరు నేతలకు అధినేత రెండో హెచ్చరిక ఇచ్చారని అంటున్నారు.

# యాక్షన్ లోకి దువ్వాడ శ్రీ వాణి

శ్రీకాకుళం, జూలై 1,శ్రీకాకుళం జిల్లా రాజకీయాల్లో దువ్వాడ కుటుంబం పేరు మార్మోగకుండా ఉండదు. కొన్ని నెలల క్రితం వరకూ దువ్వాడ శ్రీనివాస్, ఆయన భార్య దువ్వాడ వాణి, వేరే పక్కన వార్తల్లో నిలిచిన మాధురి.. ఈ ముగ్గురి పేర్ల చుట్టూ నిత్యం చర్చలు జరుగుతూనే ఉన్నాయి. ముఖ్యంగా మాధురితో దువ్వాడ శ్రీనివాస్ పెళ్లి వార్త బయటకు వచ్చాక, దువ్వాడ వాణి ఎమోషనల్‌గా స్పందించి దీక్ష చేపడుతున్నారని అనుకుంటే పొరపాటే.

అయితే ఫ్యామిలీ వివాదం సమయంలో వాణి చేసిన మాటలు ఎంత సంచలనంగా మారాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అయినా కాలం గడిచింది, రాజకీయాలు నిశ్శబ్దంగా మారాయి. అయితే ఇప్పుడు అదే వాణి.. మళ్లీ ఒక బిగ్ యాక్షన్‌కు సిద్ధమవుతున్నారు. అదేంటో ఇప్పుడు తెలుసుకుందాం. ఇప్పుడు దువ్వాడ వాణి ఏం చేయబోతున్నారు అంటే.. ఆమె ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధమవుతున్నారు. రాజకీయంగా పునరుజ్జీవించేందుకు కాదు, ప్రజాప్రయోజనాల కోసం. టెక్కలి మండలంలోని సర్పంచ్‌ల పట్ల జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నిస్తూ, తన నియోజకవర్గ ప్రజలకు న్యాయం జరగాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె ప్రకటించారు. దివ్వెల మాధురితో దువ్వాడ శ్రీనివాస్ వివాహం జరిగినప్పటికీ, వాణి మాత్రం రాజకీయాల్లో నిలబడటం, పబ్లిక్ ఫోరమ్స్‌లో తన హక్కును వినిపించుకోవడం ఆపలేదు. ఒక మహిళగా, ఒక నాయకురాలిగా ఆమె తన స్థానం కోల్పోకుండా ముందుకెళ్తుండటం గమనార్హం. ప్రస్తుతం వాణి టెక్కలి జెడ్పీటీసీగా కొనసాగుతుండగా, పార్టీ కార్యక్రమాల్లోనూ చురుగ్గా పాల్గొంటున్నారు. ఇదే సమయంలో, సర్పంచ్‌లు చేస్తున్న అభివృద్ధి పనులను అధికారులు అడ్డుకుంటున్నారని, ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్లను తొలగిస్తున్నారని, నిధులు విడుదల చేయడంలో అన్యాయం జరుగుతోందని, మౌలిక వసతుల విషయంలో తీవ్ర నిర్లక్ష్యం కనిపిస్తోందని, ఆమె వాదిస్తున్నారు. టెక్కలిలోని ప్రధాన పంచాయతీలో పారిశుద్ధ్యం దారుణంగా ఉందని, 196 హుదూద్ ఇళ్లకు ఇప్పటికీ విద్యుత్ కనెక్షన్లు లేవని వాపోయారు. ఈ పరిస్థితుల్లో అధికారులు స్పందించకపోతే, తాను టెక్కలిలో ఆమరణ నిరాహార దీక్ష చేపడతానని స్పష్టం చేశారు. దీనిపై వాణి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు టెక్కలి నియోజకవర్గం నుంచే కాక, జిల్లావ్యాప్తంగా హాట్ టాపిక్ అయ్యాయి. మరీ ముఖ్యంగా ఆమె గతంలోని వ్యక్తిగత సంఘటనలు.. దువ్వాడ శ్రీనివాస్, మాధురితో వివాహం అంశాలు పక్కన పెట్టుకొని, ఇప్పుడు పూర్తిగా ప్రజాప్రయోజనాల కోసం బాటపడినట్టు కనిపిస్తుండటమే చర్చనీయాంశంగా మారింది. వైసీపీ నేతలుగా దువ్వాడ శ్రీనివాస్, వాణిలకు గతంలో మంచి ప్రజాదరణ ఉండేది. అయితే వ్యక్తిగత విభేదాల కారణంగా ఇద్దరూ వేర్వేరుగా రాజకీయంగా కొనసాగుతున్నారు. ఇప్పుడు వాణి తిరిగి రాజకీయంగా పట్టు సాధించేందుకు ప్రజల సమస్యలను ముందుకు తెచ్చి పోరాట పథకంలోకి వెళ్లినట్టు కనిపిస్తోంది. ప్రజలే ఈ వ్యవహారాన్ని ఎలా స్వీకరిస్తారన్నది వేచి చూడాలి. దివ్వెల మాధురితో దువ్వాడ శ్రీనివాస్ పెళ్లి వ్యవహారం వల్ల రాజకీయంగా ఆమె నష్టపోయారా? లేక అదే సంఘటన ఆమెను మరింత బలంగా మార్చిందా? అన్న ప్రశ్నలకు సమాధానం ఈ ఆమరణ దీక్షతో తేలే అవకాశం ఉంది. ఒకవేళ వాణి దీక్షతో ఏదైనా సమస్య పరిష్కార దిశలో కదలిక వస్తే, అది ఆమెకు రాజకీయంగా మరింత ఊపిరిగా మారనుంది

# పొలిటికల్ కేసు స్టడీగా రావెల స్టోరీ

గుంటూరు, జూలై 1,ఆంధ్రప్రదేశ్ లో 2024లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో కూటమి పార్టీల నుంచి అనేక మంది కొత్త వారు ఎన్నికయ్యారు. దాదాపు ఎనభై మందికి పైగా ఫస్ట్ టైం ఎమ్మెల్యేగా గెలిచిన వారున్నారు. అయితే వీరు మాజీ మంత్రి రావెల కిశోర్ బాబును చూసి నేర్చుకోవాలి. అలాగే తొలిసారిగా ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి పదవి చేపట్టిన వారు సయితం రావెల కిశోర్ బాబును చూసి తమ నడవడికను మార్చుకోవాలి. ఎందుకంటే రావెల కిశోర్ బాబు రాజకీయ జీవితం కొత్తతరం నేతలకు ఒక పాఠంగా చెప్పొచ్చు. ఎలా ఉండకూడదో ఆయనను చూసి నేర్చుకోవాలి. గెలుపు తర్వాత గర్వం తలకెక్కితే రావెలకు పట్టిన గతి భవిష్యత్ లో పట్టక తప్పదన్నది ఆయనను చూసి నేర్చుకోవాలి. 2014లో రావెల కిశోర్ బాబు రాజకీయ రంగంలోకి కాలు మోపారు. మచి టైం చూసుకుని ఐఆర్ఎస్ అధికారిగా ఉన్నప్పటికీ సామాజికవర్గం కోణంలో రావడంతోనే తెలుగుదేశం పార్టీలో చేరి ప్రత్తిపాడు టిక్కెట్ ను కొట్టేశారు. తొలి ఎన్నికలోనే గెలుపు రుచి చూశాడు. దానికి తోడు ఐఆర్ఎస్ మాజీ అధికారి కావడంతో 2014మంత్రివర్గంలో చంద్రబాబు రావెల కిశోర్ బాబుకు తన కేబినెట్ లో చోటు కల్పించారు. కుదురుగా ఉండాల్సిన రావెల గెలుపు తర్వాత మైండ్ సెట్ మారిపోయింది. ఇక నియోజకవర్గంలో తనకు తిరుగు లేదని భావించారు. కార్యకర్తలు తన వెంట తిరుగుతుండటాన్ని బలహీనతగా భావించి కష్టాలను కొని తెచ్చుకున్నారు. ఫలితంగా మంత్రి పదవిని పోగొట్టుకున్నారు. 2019 ఎన్నికలకు ముందు జనసేన పార్టీలో చేరి మళ్లీ ప్రత్తిపాడు నియోజకవర్గం నుంచి చేరి పోటీ చేసి ఓటమి పాలయ్యాడు. తర్వాత 2022 లలో భారతీయ జనతా పార్టీలో చేరారు. తర్వాత 2024 ఎన్నికలకు ముందు రావెల కిశోర్ బాబు బీజేపీకి రాజీనామాచేసి వైసీపీలో చేరిపోయారు. అంతకుముందు బీఆర్ఎస్ పార్టీలో చేరి ఏపీ పార్టీలో కీలక నేతగా ఎదిగారు. 2024లో వైసీపీ ఓటమి పాలు కావడంతో కొన్నాళ్ల నుంచి ఆయన కనిపించడం లేదు. వైసీపీకి కూడా రాజీనామా చేశారు. ఇలా దాదాపు అన్నిపార్టీలను చుట్టివచ్చిన రావెల కిశోర్ బాబు 2014 లో ఫస్ట్ టైం ఎమ్మెల్యేగా గెలిచిన వేసినతప్పటుడుగులతో ఇప్పటి వరకూతిరిగి కోలేదు. ఆయన కెరీర్ ఫస్ట్ టైం ఎమ్మెల్యేలకు కేస్ స్టడీస్ గా చెప్పొలి.

# ఆళ్ల నానికి అండ ఎవరు...

ఏలూరు, జూలై 1,మాజీ మంత్రి ఆళ్లనాని తెలుగుదేశం పార్టీలో చేరి కొన్ని నెలలవుతుంది. అయినా సరే తెలుగు తమ్ముళ్లు మత్రం ఆయనను తమ నేతగా పరిగణించడం లేదు. పార్టీ కార్యక్రమాలకు కూడా ఆళ్ల నానికి ఆహ్వానం లేదు. ఇంతోటి దానికి పార్టీ మారడం ఎందుకు? టీడీపీలో చేరడం ఎందుకు ? అని నాని అనుచరులే ప్రశ్నిస్తున్నారు. గత కొన్నేళ్లుగా ఆళ్ల నాని అనుచరులుగా ఉన్న వారిని కూడా టీడీపీ కార్యాలయం దరిదాపుల్లోకి కూడా రానివ్వడం లేదట. ఏలూరు నియోజకవర్గం నేతలు ఎంతగా వ్యతిరేకిస్తున్నారో ఇప్పటికే ఆళ్ల నానికి అర్థమయి ఉంటుంది. అయితే ఆళ్ల నాని పార్టీని ఎందుకు వీడినట్లు? జగన్ ఇచ్చిన ప్రాధాన్యతను మరిచి అదృష్టాన్ని వెతుక్కుంటూ వెళ్లింది ఎందుకు? అన్నది మిలియన్ డాలర్ ప్రశ్నలుగానే మిగిలిపోతున్నాయి.నిజానికి కి ఆళ్లనానికి ఇప్పటికిప్పుడు పార్టీ మారాల్సిన అవసరం లేదు. ఆయనను లక్ష్యంగా చేసుకుని కూటమి ప్రభుత్వం చర్యలకు కూడా దిగదు. ఎందుకంటే ఆయన సామాజికవర్గంతో పాటు ఆళ్లనాని అధికారంలో ఉన్నప్పుడు కూడా వివాదాలకు దూరంగా ఉండటమే కారణం. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో మంచి పదవులే లభించాయి. అసలు ఆళ్లనానిని ఎమ్మెల్సీ చేసింది జగన్. తర్వాత 2019 ఎన్నికల్లో గెలిచిన తర్వాత తొలి మంత్రివర్గంలోనే కీలకమైన వైద్య ఆరోగ్యశాఖను అప్పగించడమే కాకుండా ఉప ముఖ్యమంత్రి పదవిని కూడా అప్పగించారు. రెండో విడత విస్తరణలో మాత్రం ఆళ్ల నాని మంత్రి పదవిని కొనసాగించకపోవడంతో కొంత అసంతృప్తికి గురయ్యారు.అందువల్లనే పార్టీ మారినట్లు అనిపిస్తుందని భావించాల్సి వస్తుంది. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఆళ్ల నానికి ఏలూరు జిల్లాలో కూడా కీలక బాధ్యతలను జగన్ అప్పగించారు. కాపు సామాజికవర్గం నేత కావడంతో మంచి ప్రయారిటీ ఇచ్చారు. అయితే అదే అదనుగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నేతలపై అక్రమ కేసులు పెట్టించడంలో ఆళ్ల నాని అత్యుత్సాహం చూపించారన్న విమర్శలున్నాయి. అయితే అది దిగువ స్థాయి నేతలపైనేనని అంటారు. ఆళ్ల నాని టీడీపీలో చేరే సమయంలోనే అనేక మంది అభ్యంతరాలు నేరుగా అధినాయకత్వానికి తమ అసంతృప్తిని తెలియజేశారు. అయినా నాయకత్వం అనేక అవసరాల దృష్ట్యా నాని మెడలో కండువా కప్పేసింది. ఇప్పుడు టీడీపీ నేతలంతా ఒక్కటయ్యారు.

అందరూ దూరం పెట్టడటంతో ఏకాకిగా మారారు. నిజానికి పశ్చిమ గోదావరి జిల్లాలో ఆళ్ల నాని అవసరం టీడీపీకి లేదు. సీనియర్ నేతలు అనేక మంది ఉన్నారు. కాపు సామాజికవర్గ నేతలతో పాటు అనుభవమున్న లీడర్లు కూడా అక్కడ ఎన్నాళ్ల నుంచో ఉన్నారు. మరో వైపు జనసేన పార్టీ నుంచి కూడా బలమైన నేతలున్నారు. టీడీపీ, జనసేన నేతలను దాటుకుని టీడీపీలో రాజకీయంగా పశ్చిమ గోదావరి జిల్లాలో ఎదగడం అంత సులువు కాదు. కానీ ఆళ్ల నాని సాహసం చేశారనే చెప్పాలి. పార్టీ మారిన తర్వాత ఆళ్ల నానిని పట్టించుకునే వారు లేరు. జనాలతో పాటు ఏ పార్టీ నేతలు ఆయనను కలవడానికి కూడా రాకపోవడంతో ఆయన ఒంటరిగానే కాలం వెళ్లబుచ్చుతున్నారు. అందుకే పార్టీ మారేటప్పుడు భవిష్యత్ ను చూసుకుని అడుగులు వేయాలంటారు. కానీ నాని మాత్రం ఏ ఆశించి మారారో కానీ, ప్రస్తుతం ఆయన సింగిల్ అయ్యారు.

## తాడిపత్రిలో టెన్షన్.. టెన్షన్

అనంతపురం, జూలై 1, ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు వేడెక్కాయి. అనంతపురం జిల్లా తాడిపత్రిలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అందుకు కారణం కేతిరెడ్డి రాక. దీంతో పోలీసులు వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. ఏడాది తర్వాత ఆయన తిరిగి రావడంతో జేసీ వర్గీయులు వ్యతిరేకించారు. మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి అనుచరులతో ఆయన ఇంటికి వెళ్లారు. శాంతి భద్రతల దృష్ట్యా కేతిరెడ్డిని పోలీసులు అనంతపురం తరలించారు. ఎన్నికల సమయంలో కేతిరెడ్డి చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా హీటెక్కింది. అనంతపురం జిల్లా తాడిపత్రిలో తీవ్ర ఉత్కంఠకర పరిస్థితులు నెలకొన్నాయి. వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సుమారు సంవత్సరం తర్వాత.. కేతిరెడ్డి తాడిపత్రిలోని తన ఇంటికి వచ్చారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఒక్కసారిగా షాక్ అయ్యారు. ఇదిలా ఉండగానే కేతిరెడ్డి రాక గురించి తెలుసుకున్న జేసీ వర్గీయులు ఆయన తాడిపత్రి రావడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు.కేతిరెడ్డి వచ్చిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి.. తన అనుచరులతో కలిసి పెద్దారెడ్డి ఇంటికి బయలు దేరారు. మరోవైపు కేతిరెడ్డి వచ్చిన విషయం తెలుసుకున్న పరిసర గ్రామాల టీడీపీ కార్యకర్తలు ఆయన ఇంటికి వద్దకు చేరుకున్నారు. కేతిరెడ్డి ఇంటిని ముట్టడించేందుకు ప్రయత్నించారు. దీంతో కేతిరెడ్డి, జేసీ ప్రభాకర్ రెడ్డి నివాసాల దగ్గర తీవ్ర ఉద్రిక్త పరిణామాలు ఏర్పడ్డాయి. విషయం తెలుసుకున్న పోలీసులు కేతిరెడ్డి ఇంటి వద్దకు చేరుకున్నారు. ఆయనను అదుపులోకి తీసుకుని అనంతపురం తీసుకెళ్లారు.కేతిరెడ్డికి తాడిపత్రి వెళ్లేందుకు హైకోర్టు అనుమతి ఉంది. అయితే న్యాయస్థానం ఆదేశాలు పాటించకపోవడంతో.. కొన్నిరోజుల క్రితమే ఆయన కోర్టు ధిక్కార పిటిషన్ దాఖలు చేశారు. ఇదిలా ఉండగానే కేతిరెడ్డి తన ఇంటికి రావడంతో తాడిపత్రిలో టెన్షన్ నెలకొంది. కేతిరెడ్డి తమకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా తాడిపత్రి రావడంపై పోలీసులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో తాడిపత్రిలోని ఆయన నివాసంలోనే కేతిరెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. అక్కడి నుంచి అనంతపురం తరలిస్తున్నారు. జిల్లాలో శాంతి భద్రతల సమస్య లేకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని పోలీసులు వెల్లడించారు.ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల సమయంలో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల్లో తాను విజయం సాధించినా లేక ఓడిపోయినా సరే.. తాడిపత్రిలో మాత్రం ఫ్యాక్షనిజం చేస్తానంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈక్రమంలోనే టీడీపీ నేతలు గత కొంత కాలంగా కేతిరెడ్డిని తాడిపత్రి రాకుండా అడ్డుకుంటున్నారు. దీనిలో భాగంగానే టీడీపీ నేత జేసీ ప్రభాకర్ రెడ్డి.. ఎట్టి పరిస్థితుల్లోనూ కేతిరెడ్డిని తాడిపత్రికి రానివ్వబోనని గతంలో హెచ్చరించిన సంగతి తెలిసిందే.

# క్వాంటం తో మారనున్న ఏపీ...

విజయవాడ, జూలై 1, క్వాంటం వ్యాలీ.. సిలికాన్ వ్యాలీ తరహాలో ఏపీలో ఒక సరికొత్త సాంకేతిక విప్లవం! చంద్రబాబు నాయుడు ఆలోచనలతో, దేశంలోనే మొదటిసారిగా అమరావతిలో క్వాంటం వ్యాలీ రూపుదిద్దుకుంటోంది. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో, పరిశోధన కేంద్రాలతో, స్టార్టప్‌లతో నిండిన ఈ వ్యాలీ.. రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ పటంలో నిలుపుతుందనడంలో సందేహం లేదు. దీని ద్వారా రాష్ట్రానికి ఎలాంటి లాభాలు చేకూరనున్నాయో చూడాలి.క్వాంటం వ్యాలీ.. ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు నోట పదే పదే వినిపించే మాట. సిలికాన్ వ్యాలీ తరహాలో క్వాంటం వ్యాలీ తయారు చేస్తామని సీఎం చంద్రబాబు పదే పదే చెప్తుంటారు. రాబోయే రోజులన్నీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌వే నంటున్న చంద్రబాబు.. హైదరాబాద్ హైటెక్స్ సిటీ నిర్మాణ సమయంలో ఐటీకి భవిష్యత్తు అని చెప్పానని.. ఇప్పుడు ఏఐదే భవిష్యత్తు అని అంటున్నారు. అప్పట్లో ప్రతి ఇంటికి ఓ ఐటీ ఉద్యోగి అని చెప్పిన చంద్రబాబు.. ఇప్పుడు ప్రతి ఇంట్లో ఓ ఎంట్రపెన్యూయర్, ఓ ఏఐ ఉద్యోగి అని పిలుపునిస్తున్నారు. ఈ క్రమంలోనే దేశంలోనే తొలిసారిగా అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేయాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 2026 జనవరి నుంచి అమరావతిలో క్వాంటం వ్యాలీ కార్యకలాపాలు ప్రారంభించాలని ప్రణాళికలు రచిస్తోంది. ఇందులో ఐటీ, ఫార్మా, నిర్మాణ రంగం, వాణిజ్య రంగాలకు చెందిన దిగ్గజ సంస్థల ప్రతినిధులు పాల్గొంటున్నారు. టీసీఎస్, ఐబీఎం, ఎల్అండ్‌టీ సహకారంతో దేశంలోనే తొలి క్వాంటం వ్యాలీ టెక్ పార్కు అమరావతిలో ఏర్పాటు చేసే ప్రయత్నాల్లో ఏపీ ప్రభుత్వం ఉంది.భారతదేశంలోనే తొలి క్వాంటం కంప్యూటింగ్, టెక్నాలజీ హబ్.. అమరావతి క్వాంటం వ్యాలీ. 2026 జనవరి 1వ తేదీన అమరావతి క్వాంటం వ్యాలీని ప్రారంభించాలని భావిస్తున్నారు. 2031 నాటికి క్వాంటం టెక్నాలజీలో భారతదేశాన్ని గ్లోబల్ లీడర్‌గా నిలపడమే లక్ష్యంగా 6,000 వేల కోట్లతో జాతీయ క్వాంటం మిషన్ ఏర్పాటైంది. అందులో భాగంగానే అమరావతిలో క్వాంటం వ్యాలీ టెక్ పార్కు ఏర్పాటు చేయనున్నారు.అమరావతి క్వాంటం వ్యాలీ టెక్ పార్క్‌లో దేశంలోనే అత్యంత శక్తివంతమైన క్వాంటం కంప్యూటర్ అయిన.. 156-క్యూబిట్ హెరాన్ ప్రాసెసర్‌తో పనిచేసే ఎఃఓ క్వాంటం సిస్టమ్ టూ ఏర్పాటు చేయనున్నారు. ఇదే గనుక వాస్తవ రూపం దాల్చితే భారతదేశంలోనే అతిపెద్ద క్వాంటం కంప్యూటర్ కానుంది. ఎల్ అండ్ టీ, ఐబీఎం, టీసీఎస్ సహకారంతో అమరావతి క్వాంటం వ్యాలీ టెక్ పార్కు ఏర్పాటు కానుంది. టీసీఎస్, ఐబీఎం వంటి దిగ్గజ సంస్థల భాగస్వామ్యంతో విద్యా సంస్థలు, స్టార్టప్‌లు, పరిశ్రమల కోసం ఎకోసిస్టమ్ అభివృద్ధి చేయనున్నారు.. ఎఆా సహకారంతో లైఫ్ సైన్సెస్, క్రిప్టోగ్రఫీ, మెటీరియల్స్ సైన్స్, ఎనర్జీ ఆప్టిమైజేషన్ వంటి రంగాలలో క్వాంటం అల్గారిథమ్‌లు, అప్లికేషన్‌లను అభివృద్ధి చేయనున్నారు.అమరావతి క్వాంటం వ్యాలీలో క్వాంటం కంప్యూటింగ్, ఏఐ రీసెర్చ్ కోసం కేంద్రాలు, స్టార్టప్స్, ఐటీ కంపెనీల ఆవిష్కరణల్లో సహకారానికి ఇంక్యుబేషన్ సెంటర్లు, ఏఐ నిపుణుల తయారీకి ట్రైనింగ్ కేంద్రాలు, హైటెక్ ల్యాబ్స్, డేటా సెంటర్లు, ఐటీ కంపెనీల కోసం మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయనున్నారు.అమరావతిలో ఏర్పాటు చేసే క్వాంటం వ్యాలీ టెక్ పార్క్ ద్వారా.. క్వాంటం రీసెర్చర్స్, సైంటిస్టులు, ఇంజనీర్లను రాష్ట్రానికి ఆకర్షించాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. అలాగే క్వాంటం రీసెర్చ్, డెవలప్‌మెంట్‌లో దేశీయ, అంతర్జాతీయ స్థాయిలో పెట్టుబడులు ఆకర్షించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఏఐ, సైబర్ సెక్యూరిటీ, డిఫెన్స్, ఫైనాన్సియల్ మోడలింగ్, హెల్త్ కేర్, ఎన్విరాన్‌మెంటల్ టెక్నాలజీస్‌లో అడ్వాన్స్ క్వాంటం కంప్యూటింగ్ అప్లికేషన్లు తీసుకురానుంది.

మరోవైపు అమరావతి క్వాంటం వ్యాలీని రెండు దశల్లో ఏర్పాటు చేయనున్నారు. తొలివిడతలో మౌలిక వసతుల అభివృద్ధి, విద్యారంగం, పైలెట్ ప్రోగ్రాముల మీద దృష్టిపెట్టనున్నారు. రెండో దశలో క్వాంటం టెక్నాలజీ కమర్షియలైజేషన్, ఎక్స్‌పోర్ట్స్ మీద దృష్టి సారించనున్నారు. క్వాంటం వ్యాలీ టెక్ పార్క్ కోసం ఏపీ ప్రభుత్వం ఐదేళ్లలో రూ.4000 కోట్లు కేటాయించనుంది. దీనితో పాటుగా జాతీయ క్వాంటం మిషన్ నుంచి కూడా కేంద్రం సహకారం అందించనుంది.

# బీహార్ లో ఇదేమి చోద్యం...

# 100 కోట్ల రహదారి...

పాట్నా, జూలై 1, (న్యూస్ పల్స్) బీహార్‌లో ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం మరోసారి బయటికి వచ్చింది. జెహానాబాద్ జిల్లాలో రూ.100 కోట్లతో చేపట్టిన రోడ్డు నిర్మాణంలో దారుణమైన నిర్లక్ష్యం వెలుగు చూసింది. కొత్తగా రోడ్డు వేసిన అధికారులు.. దాని మధ్యలో చెట్లను తొలగించకుండానే వాటి చుట్టూ రోడ్డు వేయడం ఇప్పుడు తీవ్ర విమర్శలకు తావిస్తోంది. నడిరోడ్డుపై చెట్లు తొలగించకుండానే కొత్త రోడ్డు వేయడంతో వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని.. స్థానికులు, ఆ రోడ్డుపై ప్రయాణించే వాహనదారులు తీవ్ర భయభ్రాంతులకు గురి అవుతున్నారు.పాట్నా-గయా ప్రధాన రహదారిపై జెహానాబాద్ జిల్లాలో ఈ రోడ్డును నిర్మించారు. ఇక్కడ 7.48 కిలోమీటర్ల మేర కొత్తగా రోడ్డును విస్తరించారు. సాధారణంగా రోడ్డు విస్తరణ పనులు చేపడితే.. వాటికి అడ్డుగా ఉన్న చెట్లను తొలగించాలి. ఆ తర్వాతే రోడ్డును విస్తరించాల్సి ఉంటుంది. కానీ అధికారులు మాత్రం అలా చేయలేదు. రోడ్డు విస్తరణకు ముందు అటవీశాఖను అనుమతుల కోసం సంప్రదించారు. అయితే చెట్లను తొలగించడానికి 14 హెక్టార్ల భూమిని పరిహారంగా అటవీశాఖ కోరింది. అందుకు అధికారులు ఆ 14 హెక్టార్ల భూమిని ఇవ్వలేకపోయారు. దీంతో అటవీశాఖ చెట్లను తొలగించడానికి అనుమతి ఇవ్వలేదు.అటవీశాఖ అధికారులు అనుమతి ఇవ్వకపోవడంతో అధికారులు చెట్లను తొలగించకుండానే అలాగే రోడ్డు వేశారు. రోడ్డు మధ్యలో పెద్ద చెట్లు ఉండగా.. వాటి చుట్టూ రోడ్డును వేశారు. దూరం నుంచి చూస్తే ఆ రోడ్డు పచ్చగా అందంగా కనిపిస్తోంది. కానీ దగ్గరికి వెళ్తే మాత్రం అసలు ప్రమాదం తెలుస్తోంది. ఆ రోడ్డు “జిగ్‌జాగ్ గేమ్” లా ఉందని వాహనదారులు వాపోతున్నారు.ఆ రోడ్డుపై చెట్లు ఉండటం వల్ల చాలా ప్రమాదాలు జరిగాయని స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రూ.100 కోట్లతో ప్రమాదకరమైన రోడ్డును నిర్మించిన అధికారులపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏదైనా జరగరాని పెద్ద ప్రమాదం జరిగి ప్రాణనష్టం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని అక్కడి ప్రజలు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారుజఇంత జరుగుతున్నప్పటికీ ఇంకా అధికారులు మాత్రం ఆ సమస్యను పరిష్కరించలేదు. రోడ్డు మధ్యలోనే సమస్యను ఉంచారని ప్రజలు విమర్శలు చేస్తున్నారు. రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం చాలా డబ్బు ఖర్చు చేస్తోందని.. కానీ ఇలాంటి నిర్లక్ష్యపు పనులతో ప్రజల పణాలను ప్రమాదంలో పడేస్తున్నారని మండిపడుతున్నారు. వెంటనే చెట్లను తొలగించి రోడ్డును మంచిగా వేయాలని ప్రజలు కోరుతున్నారు. ఇక ఈ రోడ్డుకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో.. అధికారులపై నెటిజన్లు సెటైర్లు వేస్తున్నారు. ఒకవైపు ప్రభుత్వం రోడ్ల కోసం రూ. వందల కోట్లు ఖర్చు చేస్తోందని.. మరోవైపు అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడుతున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి చెట్లను తొలగించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# వచ్చేస్తున్న అగ్ని 5

ముంబై, జూలై 1, (న్యూస్ పల్స్) భారత్ బంకర్-బస్టర్ బాంబుల తయారీని వేగవంతం చేసింది. భవిష్యత్తులో జరిగే యుద్ధాలకు సిద్ధమయ్యేందుకు శక్తివంతమైన క్షిపణి వ్యవస్థను నిర్మిస్తోంది.

భారత రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ ( డీఆర్‌డీఓ ) అగ్ని-5 ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి కొత్త వెర్షన్‌ను అభివృద్ధి చేస్తోంది. దీని పరిధి 5 వేల కిలోమీటర్ల కంటే ఎక్కువ ఉంటుందని సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. కొత్తగా రూపొందించే క్షిపణి 7500 కిలోల బరువు ఉన్న బంకర్-బస్టర్ వార్‌హెడ్‌ను మోసుకెళ్లగలదని చెబుతున్నారు. ఈ క్షిపణి 80 మీటర్ల నుంచి 100 మీటర్ల వరకు భూమిలోకి చొచ్చుకుపోయి పేలే సామర్థ్యం ఉందని సంబంధిత నిపుణులు అంచనా వేస్తున్నారు.ఇటీవల ఇరాన్, ఇజ్రాయెల్ యుద్ధంలో భాగంగా జూన్ 22వ తేదీన ఇరాన్‌లోని ఫోర్డో అణు కర్మాగారంపై అమెరికా బంకర్-బస్టర్ బాంబులను వేసింది. బీ-2 బాంబర్ విమానాల ద్వారా జీబీయూ-57/ఏ మాసివ్ ఆర్డినెన్స్ పెనెట్రేటర్స్ బాంబులను జారవిడిచింది.

ఈ దాడిలో ఇరాన్ అణు కర్మాగారం తీవ్రంగా ధ్వంసం కావడంతో ప్రపంచం దృష్టి దానిపైనే పడింది. ఇరాన్ తన అణు కర్మాగారాన్ని పర్వతాల మధ్య, భూమికి 100 మీటర్ల లోతులో నిర్మించింది. అయితే సాధారణ బాంబులతో ఈ అణు కర్మాగారాన్ని నాశనం చేయడం చాలా కష్టం.

అందుకే అమెరికా బంకర్-బస్టర్ బాంబులను ఉపయోగించింది. ఈ బాంబులు 60 మీటర్ల నుంచి 70 మీటర్ల రంధ్రం చేసి మరీ భూమిలోకి చొచ్చుకువెళ్లి పేలే గుణాన్ని కలిగి ఉంటాయి. శత్రువుల భూగర్భ బంకర్లను కూడా నాశనం చేసేందుకు ఈ బంకర్ బ్లస్టర్ బాంబులను ఉపయోగిస్తారు.ఈ క్రమంలోనే సరిహద్దు ఉద్రిక్తతలు పెరుగుతున్న వేళ.. భారత్ కూడా వీటిపై దృష్టి సారించింది.

ఇందులో భాగంగానే రెండు కొత్త రకాల అగ్ని-5 క్షిపణులను భారత్ అభివృద్ధి చేస్తోంది. ఒకటి ఎయిర్‌బర్స్ట్ వార్‌హెడ్‌తో, మరొకటి లోతైన-ఛేదక వార్‌హెడ్‌తో తయారు చేస్తున్నారు. హైపర్‌సోనిక్ వేగంతో దూసుకెళ్లేలా ఈ రెండు అగ్ని-5 క్షిపణులను తయారు చేస్తున్నారు. భూగర్భ లక్ష్యాలను ఛేదించగల శక్తివంతమైన కొత్త క్షిపణి వ్యవస్థను నిర్మించడం ద్వారా భారత్ భవిష్యత్ యుద్ధాలకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోందని అధికారులు వెల్లడించారు.

దీని ద్వారా దేశ రక్షణ మరింత పటిష్టంగా ఉంటుందని నిపుణులు భావిస్తున్నారు.

## రామచంద్రరావుకు శుభాకాంక్షలు ఎంపి ఈటల

హైదరాబాద్ మనందరి ఆమోదయోగ్యంతో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన రామచంద్రరావు కి శుభాకాంక్షలని ఎంపి ఈటల రాజేందర్ అన్నారు. మనందరి కర్తవ్యం.. యావత్ తెలంగాణ జాతి మన పట్ల ఏం కోరుకుంటుందో కిషన్ రెడ్డి సవివరంగా చెప్పారు. దానిని సాధించే బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్త, నాయకుల మీద ఉంది. రామచంద్ర రావు నాకంటే చాలా పెద్దవారు కానీ.. నాకు ఆయనకు చాలా రోజుల నుంచి మంచి స్నేహితం ఉంది. మా అన్న తో పాటు వెళ్ళినప్పుడల్లా ఆయనని కలిసేవాన్ని. చదువుకునేటప్పుడు కూడా విద్యార్థి సంఘాల్లో పనిచేశాము. 35 ఏళ్లుగా ఆయన్ను దగ్గర నుంచి చూసాము. సౌమ్యుడు.కమిట్మెంట్ ఉన్న కార్యకర్త. అనేక విషయాలపట్ల సంపూర్ణ అవగాహన ఉన్న నాయకుడు. శాసనమండలిలో మేము మంత్రులుగా ఉన్నప్పుడు బీజేపీ నుంచి ఒక్కరే ఎమ్మెల్సీగా ఉన్నా.. ఆయన నిర్వహించిన పాత్ర ఎంత గొప్పగా ఉందో అని అనేకసార్లు ప్రశంసించాము. కార్యకర్తల నమ్మకాన్ని నడిపించడంలో తప్పకుండా మందు భాగంలో ఉంటారని.. మేమందరము సంపూర్ణ సహకారము అందిస్తామని అన్నారు.

# కో లివింగ్ వల్ల నేరాలు పెరుగుతున్నాయా,

తెలుగు రాష్ట్రాల్లో కో లివింగ్ కల్చర్‌పై ఆందోళన వ్యక్తమౌతోంది,అమెరికా, కెనడా లాంటి దేశాల్లో కో లివింగ్‌కు, హైదరాబాద్, బెంగళూరు, భారత్‌లోని ఇతర నగరాల్లో కో లివింగ్‌కు తేడా ఏంటి?భారత్‌లాంటి దేశాల్లో ఒకప్పుడు పరిచయంలేని అమ్మాయిలు, అబ్బాయిలు రోడ్డు మీదో, ఇంకెక్కడైనా బహిరంగ ప్రాంతాల్లోనో కలిసి కనిపించడాన్నే తప్పుగా భావించేవారు.కో ఎడ్యుకేషన్ కాలేజీలు, యూనివర్సిటీల్లో చదువుకున్నా...అమ్మాయిలు, అబ్బాయిల మధ్య స్నేహానికి, కలిసి తిరగడానికి సమాజం ఓ విభజన రేఖను ఏర్పరిచింది. ఆ పరిధిలోనే మనుషుల ఆలోచనా విధానం ఉండేది.కానీ కాలక్రమేణా పరిస్థితులు మారాయి. దిల్లీ, ముంబై, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ లాంటి మెట్రోపాలిటన్ సిటీల్లో జీవన విధానంలో మార్పులొచ్చాయి. ఐటీ రంగం విస్తృతితో గతంలోలా ఆడ, మగ మధ్య పెద్దగా భేదాలుండటం లేదు. ఒకేచోట కలిసి పని చేయాల్సి రావడం, యువతీ యువకుల ఉద్యోగ విధులు ఒకే తరహాలో ఉండడంతో వారి ఆలోచనా విధానంలోనూ మార్పులొచ్చాయి.ఆఫీసు అవసరాల రీత్యా కలివిడిగా ఉండడం తప్పనిసరైంది. అదే సంస్కృతి జీవన విధానంలోనూ ప్రతిబింబిస్తోంది రెండు దశాబ్దాలుగా సామాజికపరంగా వచ్చిన మార్పు ఇదైతే, అదే సమయంలో ఓ మోస్తరు పట్టణాల నుంచి భారీ నగరాల దాకా అన్నిచోట్లా భారీ స్థాయిలో పెరిగిన జీవన వ్యయం.. జీవన విధానాలపై పెను ప్రభావం చూపుతోంది. ఈ నేపథ్యం నుంచి ఆవిర్భవించిందే కో లివింగ్ కల్చర్.రక్తసంబంధం, బంధుత్వం, వివాహ బంధం వంటివేమీ లేని ఓ అమ్మాయి లేదా అబ్బాయి, కొందరమ్మాయిలు లేదా అబ్బాయిలు ఒకే ఇంట్లో కలిసి ఉండడమే కో లివింగ్.ఇద్దరు ముగ్గురు అమ్మాయిలు కలిసి ఉన్నట్లుగా, ఇద్దరు ముగ్గురు అబ్బాయిలు కలిసి ఉన్నట్లుగానే, ముగ్గురు నలుగురు అబ్బాయిలు, అమ్మాయిలు కలిసి ఒకే ఇంట్లో ఉండటం అత్యంత సహజమని, దాన్ని శారీరక సంబంధాల కోణంలో చూడాల్సిన అవసరం లేదని కో లివింగ్ సంస్కృతి గురించి తెలిసిన వాళ్లు అంటున్నారు.కలిసి ఉన్నంత మాత్రాన వారు శారీరక సంబంధాలు ఏర్పరుచుకుంటారన్న భావన సరికాదని, ఒకవేళ అలా ఏర్పరుచుకున్నా అది వ్యక్తిగత విషయంగా చూడాలని వారు అంటున్నారు.అయితే, పెళ్లి కాని అమ్మాయి, అబ్బాయి ఒక ఇంట్లో కలిసి ఉండడం తప్పన్న అభిప్రాయం మన సమాజంలో ఉంటుంది. ఈ కోణంలో చూసి, ఈ సంస్కృతికి అడ్డుకట్ట వేయాలని వీహెచ్ కోరారు.పెళ్లిచేసుకుని విడిపోవడం కన్నా, ఒక చోట కొంతకాలం కలిసి జీవించడం ద్వారా వివాహ బంధంలోకి అడుగుపెట్టాలా లేదా అన్నదానిపై నిర్ణయం తీసుకోవచ్చని భావించేవారు, హాస్టళ్లు, పేయింగ్ గెస్ట్‌ల వంటి ఖర్చులు భరించలేనివారు కో లివింగ్ స్పేసెస్‌కు ప్రాధాన్యమిస్తున్నారు.తెలుగు రాష్ట్రాల్లో హైదరాబాద్, విజయవాడ సహా అనేక ప్రాంతాల్లో వర్కింగ్ విమెన్స్ హాస్టళ్లు, బాయ్స్ పీజీలకు చాలా డిమాండ్ ఉంటుంది. ఇలాంటి నివాస సదుపాయాలు అమ్మాయిలకు, అబ్బాయిలకు వేర్వేరుగా ఉంటాయి. వాళ్లు వెచ్చించగలిగే మొత్తాన్ని బట్టి సౌకర్యాలు అందిస్తుంటారు.యువతీ యువకులు, స్టూడెంట్లు, ఉద్యోగాలు చేసేవారు పీజీల్లో ఉండేందుకు ఎక్కువగా మొగ్గు చూపిస్తారు. భోజన సదుపాయంతో పాటు పీజీల్లో భద్రత ఉంటుందని భావించడం దీనికి మరో కారణం.అయితే పీజీల్లో ఉండడం ఇష్టం లేనివారు, మరింత సౌకర్యవంతంగా ఉండాలని భావించే కొందరు... ముగ్గురు, నలుగురు కలిసి సొంతంగా గదులు అద్దెకు తీసుకుని ఉంటుంటారు.ఇవి కాకుండా ఇప్పుడు కొత్తగా వ్యాప్తి చెందుతున్న సంస్కృతి కో లివింగ్.వారు ఒకే ఇంట్లో నివసించడానికి వీలుగా అవసరమైన సదుపాయాలను నిర్వాహకులు కల్పిస్తారు. ఇది సరైన విధానం కాదని, నేరాలు పెరిగే ప్రమాదముందని ఆయన హెచ్చరించారు.సైబరాబాద్ కేంద్రంగా ఈ సంస్కృతి విస్తరించిందని వీహెచ్ చెబుతున్నారు. ఐటీ రంగం ప్రభావం హైటెక్‌సిటీతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో గడచిన 20ఏళ్లుగా బాగా పెరిగింది. రియల్ ఎస్టేట్ ప్రభావంతో ఇళ్ల స్థలాల ధరలు, ఇళ్ల ధరలు ఊహించని స్థాయిలో పెరిగాయి హైటెక్ సిటీ చుట్టుపక్కల పీజీల సంఖ్యా బాగా పెరిగింది. అయితే పీజీలు సౌకర్యవంతం కాదని భావించేవారికి, స్థోమత ఉన్నవారికి, ఇంట్లోనే ఉంటున్నామన్న భావన కల్పించడానికి, మరింత మెరుగైన సౌకర్యాలతో కో లివింగ్ హాస్టళ్లు అందుబాటులోకొచ్చాయి. లగ్జరీ హోటళ్లలో దొరికే సౌకర్యాలు, సేవలను ఈ పీజీల్లో కల్పిస్తున్నారు.”ఆఫీసులో కొంచెం లైక్‌మైండెడ్ అనుకున్న వాళ్లమంతా కలిసి ఒకే ఇల్లులాంటి స్పేస్‌లో ఉండటం బాగుంది. ఖర్చులూ కలిసొస్తాయి. బయట ఎక్కడో హాస్టల్లోనో, రూమ్ తీసుకుని ఒంటరిగానో ఉంటున్నామన్న ఫీలింగ్ కూడా ఉండదు” అని వరంగల్ నుంచి వచ్చి హైదరాబాద్‌లో తన స్నేహితులతో కలిసి ఒక ఫ్లాట్‌లో ఉంటున్న ఓ యువతి చెప్పారు. ఆమె తన పేరు ప్రచురించడానికి ఇష్టపడలేదు.పెద్దగా ఖర్చుపెట్టే ఆర్థిక స్థోమత లేనివారికీ ఇది సదుపాయంగా ఉంది. కొందరు భోజన సదుపాయం కల్పిస్తుంటే మరికొందరు కామన్ కిచెన్, కామన్ లివింగ్ రూమ్, సెపరేట్ బెడ్‌రూంలో ఆడా, మగా ఒకే చోట నివసించే సదుపాయం కల్పిస్తున్నారు..భారత్‌లోని వివిధ రాష్ట్రాల నుంచి చదువు, ఉద్యోగాల కోసం అమెరికా, కెనడా వంటి దేశాలకు వెళ్లేవారు ఇలా కో లివింగ్‌కే ప్రాధాన్యం ఇస్తారు. స్వదేశంలో ఉన్న పరిచయంతో పాటు, ఒకే దేశం, ఒకే ప్రాంతానికి చెందిన వాళ్లమన్న భావన కోసం, ఆర్థిక భారం తగ్గించుకోవడం కోసం నలుగురు లేదా ఐదుగురు అమ్మాయిలు, అబ్బాయిలు కలిసి ఒకే ఇంట్లో ఉంటుంటారు. వంటపని, ఇంటిపని షేర్ చేసుకుంటూ కలిసి జీవిస్తుంటారు.ఇది రహస్య వ్యవహారమేమీ కాదు. స్వదేశంలోని వారి తల్లిదండ్రులకు, బంధుమిత్రులందరికీ ఈ విషయం తెలిసేలానే ఉంటారు. అందరూ ఇది సాధారణ విషయంగానే భావిస్తారు.ఇక సింగపూర్, మలేషియా లాంటి దేశాల్లో మరో రకం కో లివింగ్ కల్చర్ ఉంది. ఇక్కడ కుటుంబాలే ఒక ఇంటిని షేర్ చేసుకుంటుంటాయి. ఒక డబుల్ బెడ్ రూం ఇంట్లో ఒక బెడ్ రూంలో ఓ కుటుంబం, మరో బెడ్ రూంలో మరో కుటుంబం ఉంటాయి. కిచెన్, లివింగ్ ఏరియాను షేర్ చేసుకుంటాయి.కాస్ట్ ఆఫ్ లివింగ్ ఎక్కువగా ఉండే అలాంటి దేశాల్లో భారత్ నుంచి వలసవెళ్లిన వాళ్లు ఎక్కువగా ఈ జీవన విధానాన్ని ఆశ్రయిస్తుంటారు.ఇక బెంగళూరు, దిల్లీ, ముంబై, చెన్నై వంటి నగరాల్లోనూ ఈ కల్చర్ చాలా ఎక్కువగానే ఉంది. ఇది నైతికమా కాదా అన్న సంగతి పక్కన పెడితే కాస్త మెరుగైన సౌకర్యాలతో జీవించాలనుకునేవారు ఈ లైఫ్ స్టైల్‌కు ఆకర్షితులవుతున్నారు.లివింగ్ స్పేస్‌లో ఉండడానికి వచ్చిన యువతీ యువకుల దగ్గరి నుంచి ఆధార్, పాన్ కార్డులు, ఆఫీసు అడ్రస్, తల్లిదండ్రుల కాంటాక్ట్ తీసుకుంటాం. మా దగ్గర నివసించడానికి వచ్చే అమ్మాయిలు, అబ్బాయిల తల్లిదండ్రులకు కో లివింగ్ గురించి తెలుసో లేదో మాకు తెలియదు” అని ఆయనన్నారు.తాము నివాస, భోజన సదుపాయం కల్పిస్తామని చెప్పారు.పెళ్లి కానివారే కాకుండా, నివసించడానికి సరైన ఇల్లు దొరకని పెళ్లయినవారు సైతం కో లివింగ్ స్పేస్‌లో ఉంటుంటారని ఆయన తెలిపారు.పెళ్లితో సంబంధం లేకుండా అమ్మాయిలు, అబ్బాయిలు ఒక చోట ఉండడంలో ఎలాంటి తప్పులేదని సంధ్య (పేరు మార్చాం) అనే యువతి చెప్పారు.”శారీరక సంబంధం సంగతి పక్కనపెడితే... చిన్నప్పటి నుంచి అమ్మాయిలను, అబ్బాయిలను వేరుగా ఉంచే సంస్కృతి వల్ల వారిద్దరికీ ఒకరినొకరు గౌరవించుకోవడం కూడా తెలియని పరిస్థితి ఉంటోంది. ఇది సమాజానికి మంచిది కాదు. ఒక చోట కలిసి ఉండడం, శారీరక సంబంధంలోకి వెళ్లాలనుకోవడం, దాన్నుంచి బయటకు రావాలనుకోవడం పూర్తిగా వారి వ్యక్తిగత విషయం” అని ఆమె అన్నారు.మెట్రోపాలిటన్ నగరాల్లో జీవన వ్యయం బాగా పెరిగిపోయిందని, మన ఆలోచనా విధానంలోనే ఉన్న సేమ్ జెండర్‌కు చెందినవారు దొరకడం కష్టమైనప్పుడు, ఆడా, మగా అన్న భేదం లేకుండా ఒక చోట కలిసి ఉండడంలో తప్పేంటని ఆయన ప్రశ్నించారు.

నైతిక విలువలు, సామాజిక కట్టుబాట్లు అన్ని కాల ~ల్లోనూ ఒకేలా ఉండవని, ఒకప్పుడు మహిళకు పరదా తప్పనిసరని, ఇప్పుడు పెళ్లికాకముందే ఒకరి గురించి ఒకరు పూర్తిగా తెలుసుకోవడమనే సంస్కృతి ఉందని, ఇది కాలానుగుణంగా వచ్చిన మార్పు అని ఆయన విశ్లేషించారు.

# ఏమైంది రాజా...

హైదరాబాద్, జూలై 1, బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ పార్టీకి రాజీనామా చేశారు. ఈరోజు తనను పార్టీ పదవికి నామినేషన్ వేయనివ్వలేదని ఆయన తన పదవికి రాజీనామా చేశారు. రాజీనామా లేఖను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డికి పంపారు. తాను పార్టీ కోసం సర్వస్వం ధార పోశానని, అయినా తనను అణగదొక్కేందుకు కొందరు పార్టీ నేతలే ప్రయత్నిస్తున్నారని అన్నారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడానికి పోరాడుతున్నానని, అధికారంలోకి రాకూడదని ఎక్కువ మంది కోరుకుంటున్నట్లుందని రాజాసింగ్ తెలిపారు. వాళ్లు అనుకున్న వాళ్లకే అధ్యక్షపదవి ఇచ్చారని, తనను నామినేషన్ వేయడానికి కూడా అంగీకరించకపోవడానికి కారణాలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.రాజాసింగ్ మూడు సార్లు గోషామహల్ నుంచి బీజేపీ ఎమ్మెల్యేగా ఎన్నికవుతూ వస్తున్నారు.ఆయన గత కొంతకాలంగా పార్టీ లోని రాష్ట్ర నాయకుల పట్ల అసంతృప్తిగా ఉన్నారు. ఇటీవల కొందరు నేతలపై బహిరంగంగానే వ్యాఖ్యలు చేశారు. అధినాయకత్వం కూడా వారికే వత్తాసు పలుకుతుందని తెలుసుకునితాను రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. తన ఎమ్మెల్యే పదవికి కూడా రాజీనామా చేస్తున్నానని, కిషన్ రెడ్డి తనను ఎమ్మెల్యే పదవి నుంచి సస్పెండ్ చేయాలని స్పీకర్ కు లేఖ రాయాలని రాజాసింగ్ కోరారు. 2014 నుంచి తాను పార్టీలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని తెలిపారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి చాలా రోజుల తర్వాత వచ్చిన ఆయన నామినేషన్ వేయగడా అందుకు నేతలు అంగీకరించలేదు. . ముందుగానే రాష్ట్ర అధ్యక్షుడి పేరును నిర్ణయించుకుని నావాడు - నీవాడు అంటూ నియమించుకుంటూ పోతే ఇక ఎన్నిక ఎందుకు? అని రాజాసింగ్ ప్రశ్నించారు. బీజేపీ నుంచి ఎనిమిది మంది శాసనసభ్యులు, ఎనిమిది మంది పార్లమెంటు సభ్యులు గెలవడానికి బూత్ లెవెల్ కమిటీ కార్యకర్తలే కారణమని, అధ్యక్షుడిని ఎన్నుకోవాల్సింది వారేనని, నేతలు కాదని రాజా సింగ్ అన్నారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాలంటే ఖచ్చితంగా ఎన్నిక నిర్వహించాలని ఆయన డిమాండ్ చేసినా పట్టించుకోలేదన్నారు. 2014 నుంచి తాను పార్టీలో ఇబ్బందులు పడతున్నానని రాజా సింగ్ చెప్పారు. కాగా రాజాసింగ్ రాజీనామాపై పార్టీ నేతలు ఎవరూ స్పందించకపోవడం కొసమెరుపు. ఆయనను బుజ్జగించేందుకు కేంద్ర నాయకత్వం రంగంలోకి దిగే అవకాశం ఉంది..

మరో వైపు తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా రామచందర్ రావు పేరు ఖరారు అయింది. రామచందర్ రావు కూడా తొలి నుంచి బీజేపీ కార్యకర్త స్థాయి నుంచి నాయకుడిగా ఎదిగారు. ఆయన ఆర్ఎస్ఎస్ నేపథ్యం కలిగిన నేత కూడా. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో విద్యార్థినేతగా ఎదిగి తర్వాత భారతీయ యువమోర్చా తొలి రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశారు. బీజేపీ లీగల్ సెల్ కన్వీనర్ గా కూడా రామచందర్ రావు గతంలో న్యాయసేవలను అందించారు. రామచందర్ రావు 2015లో జరిగిన తెలంగాణ శాసనమండలి ఎన్నికల్లో మహబూబ్‌నగర్ - రంగారెడ్డి - హైదరాబాద్ జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం నుండి పోటీ చేసి గెలిచి ఎమ్మెల్సీ అయ్యారు. పార్టీలో అనేక పదవులనుపొందిన ఎన్. రామచందర్ రావును పార్టీ అధ్యక్షుడిగాఎంపిక చేసింది. సీనియారిటీ,సిన్సియారిటీకి మాత్రమే రెండు తెలుగు రాష్ట్రాల్లో పార్టీ అధ్యక్ష పదవికి ఎంపిక చేసింది. ఇద్దరూ మాజీ ఎమ్మెల్సీలే కావడం విశేషం.

# భారత్ ఖతర్నాక్ ప్లాన్

శ్రీహరికోట, జూలై 1, (న్యూస్ పల్స్) దేశ భద్రత కోసం 2029 చివరిలోపు 52 ఉపగ్రహాల ఉత్పత్తి, ప్రయోగాలు చేపట్టేలా పనులు వేగంగా పూర్తిచేయాలని భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో), మూడు ప్రైవేట్ కంపెనీలను కేంద్ర సర్కారు ఆదేశించింది. ఇందులో భాగంగా మొదటి ఉపగ్రహాన్ని వచ్చే ఏడాది ఏప్రిల్‌లో ప్రయోగించనున్నారు.

52 ఉపగ్రహాల్లో 21 శాటిలైట్లను అభివృద్ధి చేసి, ప్రయోగించే బాధ్యత ఇస్రోపై ఉంది. మిగతా ఉపగ్రహాలను మూడు ప్రైవేట్ కంపెనీలు తయారు చేస్తాయి.ఆయా ఉపగ్రహాలను త్వరగా లో ఎర్త్ ఆర్బిట్, జియోస్టేషనరీ ఆర్బిట్‌లో ప్రవేశపెట్టేందుకు గడువులను కుదించే పనిలో ఉన్నామని సంబంధిత వర్గాలు మీడియాకు తెలిపాయి. ఉపగ్రహాల తయారీ కోసం ఒప్పందం చేసుకున్న మూడు ప్రైవేటు కంపెనీలకు కూడా ఈ మేరకు ఆదేశాలు అందాయని చెప్పాయి. ఉపగ్రహాల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఆ మూడు కంపెనీలను చెప్పినట్లు తెలిపాయి.

రూ.26,968 కోట్ల వ్యయంతో చేపట్టిన స్పేస్ బేస్ట్ సర్వేలెన్స్ (ఎస్‌బీఎస్) ప్రోగ్రాం 3వ దశలో భాగంగా ఈ ప్రాజెక్ట్ జరుగుతోంది. క్యాబినెట్ కమిటీ ఆన్ సెక్యూరిటీ 2023 అక్టోబర్‌లో దీనికి ఆమోద ముద్ర వేసింది. ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ స్టాఫ్ ఆధ్వర్యంలో డిఫెన్స్ స్పేస్ ఏజెన్సీ ఈ ఉపగ్రహాలను లో ఎర్త్ ఆర్బిట్, జియోస్టేషనరీ ఆర్బిట్‌లో ప్రవేశపెట్టే మిషన్‌కు నేతృత్వం వహిస్తోందిఎస్‌బీఎస్-3 ద్వారా చైనా, పాకిస్థాన్, హిందూ మహాసముద్ర పరిధిలోని ప్రాంతాలను విస్తృతంగా కవర్ చేస్తారు. తక్కువ రివిజిట్ టైం, మెరుగైన రిజల్యూషన్ దీని లక్ష్యం. అంతరిక్ష వ్యూహాన్ని సైతం మెరుగుపరిచే పనిలో భారత్ ఉంది. ఉపగ్రహాల ప్రాజెక్టుతో పాటు, సైనిక అవసరాల కోసం సమగ్ర అంతరిక్ష వ్యూహాన్ని రూపొందిస్తున్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో దేశీయ కార్టోసాట్ ఉపగ్రహాలు, విదేశీ కమర్షియల్ ఉపగ్రహాల సాయంతో పాకిస్థాన్ సైనిక చర్యలను ట్రాక్ చేశారు.ఇస్రో చైర్మన్ వి.నారాయణన్ మే 12న ఇంఫాల్‌లోని సెంట్రల్ అగ్రికల్చరల్ యూనివర్సిటీలో మాట్లాడుతూ.. 10 ఉపగ్రహాలు 24 గంటలు వ్యూహాత్మకంగా పనిచేస్తున్నాయని చెప్పారు. దేశ ప్రజల రక్షణ, భద్రతకు ఇవి ఉపయోగపడుతున్నాయని తెలిపారు. భారత్‌కి ఉన్న 7,000 కి.మీ తీరరేఖ, ఉత్తర సరిహద్దులపై నిఘా పెట్టాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఇన్ స్పేస్ చైర్మన్ పవన్ కుమార్ గోయెన్‌కా కూడా భారత్ 5 ఏళ్లలో 52 ఉపగ్రహాల కన్షిలేషన్ ప్రవేశపెట్టే ప్రణాళికలో ఉన్నట్లు వెల్లడించారు.చైనా సైనిక అంతరిక్ష సామర్థ్యం వేగంగా పెరుగుతోంది. 2020లో 36 ఉపగ్రహాలు ఉండగా, 2024 నాటికి 1,000కు పైగా చేరాయి. వీటిలో 360 ఉపగ్రహాలు ఇంటెలిజెన్స్, సర్వైలెన్స్, రీకానసెన్స్‌కు ఉపయోగపడుతున్నాయి

# మళ్లీ యాక్షన్ లోకి హైడ్రా..



హైదరాబాద్, జూలై 1, హైదరాబాద్ ఎల్లారెడ్డిగూడలో మధురానగర్ మెట్రో స్టేషన్ దగ్గరలోని ఆక్రమిత పార్కు స్థలాన్ని హైడ్రా అధికారులు తిరిగి స్వాధీనం చేసుకున్నారు. 60 ఏళ్లుగా ఎదురుచూస్తున్న సాయి సారధినగర్ వాసులకు ఇది నిజంగా శుభవార్త. 1533 గజాల స్థలాన్ని ఆక్రమణదారుల నుంచి విడిపించి, ప్రజలకు అంకితం చేశారు. హైదరాబాద్‌లోని ఎల్లారెడ్డిగూడ మధురానగర్ మెట్రో రైల్వే స్టేషన్ సమీపంలో దశాబ్దాలుగా ఆక్రమణకు గురైన పార్కు స్థలాన్ని హైడ్రా అధికారులు విజయవంతంగా తిరిగి స్వాధీనం చేసుకున్నారు. ఇది సాయి సారధినగర్ నివాసితులకు 60 ఏళ్ల సుదీర్ఘ పోరాటానికి శుభప్రదం పలికింది. 1533 గజాల విస్తీర్ణంలోని ఈ పార్కు ఇప్పుడు స్థానిక ప్రజలకు అందుబాటులోకి వచ్చింది.ఈ భూమి ఆక్రమణకు సంబంధించిన వివరాల్లోకి వెళ్తే.. 1961లో సాయి సారధినగర్ పేరుతో ఐదు ఎకరాల విస్తీర్ణంలో 35 ప్లాట్లతో ఒక లేఅవుట్ను రూపొందించారు. ఈ లేఅవుట్ ప్లాన్‌లో 1533 గజాల స్థలాన్ని పార్కు కోసం కేటాయించారు. అయితే.. లేఅవుట్ నిర్మించిన నారాయణ ప్రసాద్ వారసులు ఈ పార్కు స్థలంలో షెడ్డు వేసి ఆక్రమించుకున్నారు. అంతేకాకుండా.. వ్యవస్థలను ప్రభావితం చేసి, ఇంటి నంబర్ కూడా పొందినట్లు విచారణలో వెల్లడైంది.స్థానికులు పలుమార్లుకి ఫిర్యాదు చేసినప్పటికీ, 60 ఏళ్లుగా ఈ ఆక్రమణను తొలగించలేకపోయారు. దీంతో.. సాయి సారధినగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ప్రజావాణిలో హైడ్రాకు ఫిర్యాదు చేశారు. హైడ్రా కమిషనర్ ఏ.వీ. రంగనాథ్ ఆదేశాల మేరకు.. హైడ్రా అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టారు. వివిధ ప్రభుత్వ శాఖల సహకారంతో సమగ్ర దర్యాప్తు నిర్వహించి, పార్కు స్థలం ఆక్రమణకు గురైనట్లు నిర్ధారించారు. ఉదయం హైడ్రా కమిషనర్ ఆదేశాల మేరకు అధికారులు రంగంలోకి దిగి, పార్కు స్థలంలో ఉన్న ఆక్రమణలను పూర్తిగా తొలగించారు. ఆ స్థలాన్ని పార్కుగా గుర్తించి, "ప్రొటెక్టెడ్ బై హైడ్రా" అనే బోర్డును ఏర్పాటు చేశారు. దశాబ్దాల తరబడి కొనసాగిన తమ పోరాటం హైడ్రా చొరవతో కేవలం కొద్ది రోజుల్లోనే పరిష్కారమైందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. హైడ్రా అధికారులకు తమ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ చర్యతో.. ఆ ప్రాంతంలో బహిరంగ ప్రదేశాల పరిరక్షణకు, ప్రజల జీవన నాణ్యత మెరుగుదలకు హైడ్రా కట్టుబడి ఉందనడంలో సదేహం లేదు. భవిష్యత్తులో ఇలాంటి ఆక్రమణలు జరగకుండా నిరోధించడానికి హైడ్రా నిరంతరం కృషి చేయాల్సిన అవసరం ఉంది. స్థానిక ప్రభుత్వాలు, నివాసితుల భాగస్వామ్యంతో పార్కులు, బహిరంగ ప్రదేశాలను అభివృద్ధి చేసి, వాటిని కాపాడటం సమాజ ఆరోగ్యానికి, పచ్చదనానికి అత్యవసరం.

పాత అపార్ట్ మెంట్లకు గిరాకీ

హైదరాబాద్ లో పాత అపార్ట్ మెంట్లకు డిమాండ్ పెరుగుతుందా? అంటే అవుననే అంటున్నారు. నాలుగు దశాబ్దాల క్రితం హైదరాబాద్ నగరం పెద్దగా విస్తరించలేదు. అయితే హైదరాబాద్ లో అప్పటికింకా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందలేదు. మూడు దశాబ్దాల క్రితం అప్పుడప్పుడే ఐటీ రంగం ఊపందుకుంటుంది. దీంతోపాటు కార్పొరేట్ సిటీగా హైదరాబాద్ నగరం వృద్ధి చెందుతుందన్ననమ్మకం పెట్టుబడి దారుల్లో కలిగింది. అప్పటికే కేంద్ర ప్రభుత్వంలో నడిచే అనేక పరిశ్రమలు ఉన్నాయి. దీనికి తోడు మెడికల్ రంగానికి అడుగులు పడటంతో అపార్ట్ మెంట్ల సంస్కృతి విస్తరించింది. 1980వ దశకంలో అపార్ట్ మెంట్లు ప్రారంభమయినప్పటికీ 1990 నాటికి కొంత అపార్ట్ మెంట్లు ఊపందుకున్నాయి.అప్పట్లో నగరం విస్తరించకపోవడంతో పాత అపార్ట్ మెంట్లన్నీ ఇప్పుడు నగరం నడి బొడ్డున ఉన్నాయి. ఆబిడ్స్, లక్డీకాపూల్, అమీర్ పేట్ వంటి ప్రాంతాలతో పాటు తర్వాత ఐటీ రంగం బూమ్ తో ఏర్పడిన మాదాపూర్ లో కూడా అపార్ట్ మెంట్లు వెలిశాయి. అయితేఅప్పట్లో కొన్నిబడా సంస్థలు మాత్రమే అపార్ట్ మెంట్లు నిర్మించేవి. ఎక్కవగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం చేపట్టేవి. అప్పటికింకా ట్రిపుల్ బెడ్ రూమ్ ల సంస్కృతి రాలేదు. ఎక్కువగా సింగిల్, డబుల్ బెడ్ రూమ్ ల నిర్మాణాలు మాత్రమే జరిగాయి. అయితే అవి ఇప్పటికి పాత బడిపోయాయి. కానీ వాటి విలువ ఏ మాత్రం తగ్గలేదంటారు రియల్ నిపుణులు. ఆ అపార్ట్ మెంట్ ను కూల్చి తిరిగి నిర్మాణం చేపట్టి ఫ్లాట్ యజమానులకు కొత్తవి నిర్మించి ఇస్తామని ఆఫర్లు ఇస్తున్నారు. నిర్మాణ వ్యయం మాత్రం తామే భరిస్తామని అనేక మంది ముందుకు వస్తున్నారు. నాడు ఐదు నుంచి పది లక్షలు పెట్టి కొనుగోలు చేసిన ప్లాట్లు ఒక సంవత్సరం నిర్మాణానికి వదిలేసినా తమ ఫ్లాట్ విలువ కోటి రూపాయలకుపైగానే పలుకుతుందని కొందరు అంగీకరిస్తున్నారు. అంతే కాదు కొత్త ఫ్లాట్ అప్పగించేంత వరకూ అప్పటి వరకూ అద్దెఇంట్లో ఉండాల్సి వస్తే వాటిని కూడా తాము చెల్లిస్తామని బిల్డర్లుముందుకు వస్తున్నారని అంటున్నారు. రీ కనస్ట్రక్షన్స్ ఇప్పుడు చాలా చోట్ల ప్రారంభయ్యాయని, పాత భవనంలో లీకేజీలు కూడా వస్తుండటంతో ఫ్లాట్ల యజమానులు కూడా ఎగిరి గంతేసి సంతకాలు పెడుతున్నారట. ఓల్డ్ అపార్ట్ మెంట్లకు ఇప్పుడు గిరాకీ పెరగడానికి కారణం అదే. స్థలం విలువ పెరగడంతో బిల్డర్ల దృష్టి వీటిపై పడిందంటున్నారు. సో.. ఓల్డ్ ఈజ్ గోల్డ్ అంటే ఇదేనేమో.

## కాకినాడ శరవణ ఆధ్వర్యంలో జేఎన్టీయూకేలో ఘనంగా నేషనల్ డాక్టర్స్ డే వేడుకలు

ఇవాళ ప్రపంచ వైద్యుల దినోత్సవం ఘనంగా జరిగింది. ప్రాణం పోసే వైద్యుడు దైవంతో సమానమని అందుకే వైద్యో నారాయణో హరి అన్నారని పలువురు వక్తలు కొనియాడారు. వైద్యులను సత్కరించారు. నేషనల్ డాక్టర్స్ డే, చార్టర్డ్ అకౌంటెంట్స్ డే సందర్భంగా అలయెన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ శరవణ ఆధ్వర్యంలో ఏఔజఐ క్యాంపస్లోని డిస్పెన్సరీలోఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా అలై. డా. డి.వి.వి. సత్యనారాయణ, డా. ఎన్. సుదీప్తి, చార్టర్డ్ అకౌంటెంట్ అలై. నంబూరి సతీష్ గార్లను శాలువా, స్మృతి చిహ్నాలతో సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని క్లబ్ అధ్యక్షుడు అలై. యాళ్ళ రత్నారావు నిర్వహించగా, క్లబ్ సభ్యులు, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రత్నారావు డాక్టర్లు, చార్టర్డ్ అకౌంటెంట్ల సేవలను అభినందిస్తూ వారి పాత్రను ప్రశంసించారు. అలై. డా. డి.వి.వి. సత్యనారాయణ ధన్యవాదాలు తెలుపుతూ వైద్య వృత్తిలో నిబద్ధత అవసరమని పేర్కొన్నారు. డా. ఎన్. సుదీప్తి ఆరోగ్య సూత్రాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తెలియచేశారు. చార్టర్డ్ అకౌంటెంట్ అలై. నంబూరి సతీష్ మాట్లాడుతూ ఆర్థిక పారదర్శకతలో అంల పాత్రను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం చైర్మన్ అలై. యాదవిలి మురళీధర్, పూర్వ గవర్నర్ అలై. కోవ్వూరి మునిరెడ్డి గారు క్లబ్ సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో అలై. సి.హచ్. కుతుంబరావు, అలై. యల్లా పద్మ, అలై. కుడిపూడి వెంకటేశ్వరరావు, అలై. చిత్తూరి వీరవర ప్రసాద్, అలై. కోల సాయిబాబా, అలై. డి.ఎల్. శాస్త్రి, అలై. గోపీ కృష్ణ, జేఎన్టీయూకే డిస్పెన్సరీ సిబ్బంది శిరోమణి బొద్దుకొళ్ల, వసుంధర, ఫార్మసిస్ట్ పి. శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా పాఠశాలను పరిశీలించిన మంత్రి వాకిటి శ్రీహరి

మేడ్చల్ శామీర్పేటలోని తెలంగాణ రాష్ట్ర క్రీడ పాఠశాలను మంత్రి వాకిటి శ్రీహరి సందర్శించారు. క్రీడాకారులకు అందుతున్న వసతులను పరిశీలించారు. పాఠశాల నిర్వహణపై అసంతృప్తి, క్రీడాకారుల శారీరక దృఢత్వంపై అసహనం వ్యక్తం చేసారు. కోచ్ ల కొరతపై సమీక్షనిర్వహించారు. పిండి లేకుండా రొట్టె ఎట్లా వస్తాడంటూ ఎద్దేవ చేసారు. ప్రతీ ఏటా ఎంతమంది అంతర్జాతీయ క్రీడల్లో విజయం సాధించారంటూ ఆరా తీసారు. క్రీడా పాఠశాల నిర్వాహణలో లోపాలను ఎత్తి చూపారు. తెలంగాణ కోచ్ లు ఉన్నారా అంటూ ప్రశ్నించారు. చాలా మార్పులు అవసమంటూ సూచించారు. నెలకోసారి పాఠశాలకు వస్తానని మంత్రి అన్నారు

# రోడ్లపైనే విక్రయాలు.. ముందుకు సాగేదెలా..

హైదరాబాద్, జూలై 1, ఘట్ కేసర్ పట్టణంలో రైతు బజారు ఏర్పాటు చేయకపోవ దంతో రైతులు, చిరువ్యాపారులు తీవ్ర ఇ బ్బందులు ఎదుర్కొంటున్నారు. గత కాంగ్రె స్ ప్రభుత్వ హాయాంలో రైతుబజార్ ఏర్పాటుకు స్థల సేకరణ జరుపగా నిర్మాణ కార్య రూపం మాత్రం జరుగలేదు. ఇక్కడి రైతులు పండించిన కూరగాయలను ఉప్పల్ మా ర్కెట్ కు తరలించాల్సి వస్తోంది. రైతు బజా రు ఉన్నట్లయితే దళారులకు తావులేకుండా రైతులే నేరుగా వారు పండించిన కూరగాయలను అమ్ముకునే అవకాశం ఉంటుందిపట్టణ కేంద్రంలోని జాతీయ రహదారి ఇరువైపులా అక్కడక్కడ కూరగాయల దుకాణా లు ఉన్నా, చిరువ్యాపారులు మాత్రం కాలనీలలోని రోడ్లపక్కనే సంతలు ఏర్పాటు చేసు కుని వారవారం అమ్ముకుంటున్నారు. ఘట్ కేసర్ అంబేద్కర్ కాలనీ ఎదులాబాద్ రోడ్డు లో ప్రతి శుక్రవారం, బుధవారం ఈడబ్ల్యూఎస్ కాలనీలో, గురువారం ఎన్ ఎఫ్ సి నగర్ లో, పోచారం మున్సిపల్ పరిధిలోని అ న్నోజిగూడ ఎస్ఐజీ కాలనీ రోడ్డు, బైపాస్ సర్వీస్ రోడ్డులో కూరగాయల వ్యాపారాలు జోరుగా సాగుతున్నాయి.చుట్టుపక్కల కాలనీల మహిళలు జాతీయ రహదారి వద్దకు వెళ్లడం కంటే తమ కాలనీ సమీపంలో విక్రయిస్తున్న కూరగాయల మార్కెట్లకే ఎక్కువ ప్రాధాన్యతనిస్తూ ధరలు ఎలా ఉన్నా పెద్ద సంఖ్యలో వచ్చి కూరగాయలను కొనుగోలు చేస్తున్నారు. రోడ్ల పక్కనే పెట్టి అమ్మకాలు జరుపడం వల్ల పూర్తిగా జనాలతో రోడ్లు నిండి ఉండటంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎదులాబాద్ రోడ్డులో భారీ వాహనాలు, బస్సులు, లారీలు, ఇతర వాహనాలు వేగంగా ప్రయాణిస్తుంటాయికూరగాయలు కొనుగోలులో నిమగ్నమైన మహిళలు, వారి పిల్లలకు ఎప్పుడు ఏప్రమాదం ముంచుకొస్తుందో తెలియకుండా ఉన్నది. సాయంత్రం నుండి రాత్రి 10 గంటల వరకు సాగే ఈకూరగాయల వ్యాపారాలకు తగిన సదుపా యాలు కూడా లేకపోవడంతో నానా అవస్థలు పడుతున్నారు. కూరగాయల వ్యాపా రుల వద్ద ఆయా మున్సిపాలిటీ వారు కొంత రుసుము వసూలు చేస్తున్నా వారికి ఎలాం టి సౌకర్యం కల్పించకపోవడం అన్యాయం.అటు రైతులు, కూరగాయల వ్యాపారులు ఇటు ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ఉండాలంటే కూరగాయలను ఒకే చోట అమ్ముకునే అవకాశం ఉండే రైతుబజార్ ను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందంటున్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం వల్లనే రైతుబజార్ నిర్మించడంలో ఆలస్యం జరుగుతుందని, ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, కలెక్టర్ మను చౌదరి, స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రత్యే క శ్రద్ధ తీసుకున్నట్లయితే రైతుబజార్ ఏర్పా టు త్వరలో నిర్మించడం కష్టమేమి కాదని పట్టణ, ఉమ్మడి మండల ప్రజలు చెప్పుకుంటున్నారు. గత జిల్లా కలెక్టర్ శ్వేతా మహంతి వెజ్, నాన్ వెజ్ బజార్ నిర్మాణాల కోసం ఘట్ కేసర్, పోచారం మున్సిపల్ ప్రాంతాలలో పలు స్థలాలను పరిశీలించిన విషయం తెలిసిందే. అదే కార్యరూపం దాల్చితే మాత్రం ఈప్రాంత రైతులకు, ప్రజలకు ఎంతోమేలు జరుగుతుందన్నదినిజం.

# గౌడన్లలో మునుగుతున్న ఖరీఫ్ ధాన్యం

అదిలాబాద్, జూలై 1, మంచిర్యాల జిల్లాలో 2024 వానా కా లం సీజన్‌కు సంబంధించి మిల్లుల్లో దిగిన సీఎంఆర్ ధాన్యం ఉందో..! లేదో..! తెలుసుకునేందుకు సివిల్ సప్లయ్ కమిషనర్ కార్యా లయం నుంచి ఆదేశాలిచ్చారు. వారం రోజుల్లోపు వానా కాలం సీజన్‌లో జిల్లాలోని 30 మిల్లులకు కేటాయించిన ధాన్యాన్ని తనిఖీ చేయనున్నారు.

ఈ తనిఖీలతోనే మిల్లుల్లో ధాన్యం ఉందా! లేదా అనేది తేలడంతో పాటు, మిల్లుల్లో ఉన్న ధాన్యం ఆధారంగానే ఉన్నతాధికారులు వానా కాలం సీజన్ సీఎంఆర్‌కు ఎక్స్ టెన్షన్ ఇచ్చే అవకాశం ఉంటుం ది.

తనిఖీల అనంతరం భయటపడనుందిజిల్లాలోని 30 మిల్లుల్లో ఎఫ్సీఐ అధికారులతో పాటు పౌరసరఫరాల శాఖ, పౌర సరఫరాల సంస్థ సభ్యులు జాయింట్ ఫిజికల్ వెరిఫికేషన్ (జేపీవీ) చేయనున్నారు. సివిల్ సప్లయ్ కమిషనర్ ముజామ్మిల్ ఖాన్ నుంచి అందిన ఆదేశాల మేరకు ఈ నెల ఆరవ తేదీలోపు తనిఖీలు చేసి నివేధికను ఉన్నతాధికారులకు అందజేయాల్సి ఉంటుం ది. నివేధిక ఆధారంగానే సీఎంఆర్ పెట్టేందుకు మిల్లర్లకు గడువు ఇవ్వనున్నారు.

2024- వానాకాలానికి సీఎంఆర్ కింద జిల్లాలో 30 బాయిల్డ్, రా రైస్ మిల్లులకు 78,879 మెట్రిక్ టన్నులు కేటాయిం చారు. మిల్లింగ్ చేసి 53,120 మెట్రిక్ టన్ను ల (1832 ఏసీకేల) బియ్యం ప్రభుత్వానికి ఇవ్వాల్సి ఉండగా ఇప్పటి వరకు 32,891 మెట్రిక్ టన్నులు (1134 ఏసీకేలు) అందజేశారంటే 62 శాతం సీఎంఆర్ పెట్టినట్టు. ఇంకా 20,229 మెట్రిక్ టన్నుల బియ్యం అందజేయాల్సి ఉంది. జేపీవీలో మిల్లుల్లో ధాన్యం ఉందో..! లేదో...! ఎంత ధాన్యం షార్టేజీ ఉందో భయటపడనుంది. 30 మిల్లుల్లో సుమారు 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉండాలి కానీ ఇప్పటికే చాలా మిల్లు ల్లో ఖరీఫ్ ధాన్యం మాయమైనట్టు సమాచా రం. జేపీవీలో అది నిర్ధారణ కానుందని కొం దరు మిల్లర్లే బాహాటంగా చెప్పుకొస్తున్నారు.సివిల్ సప్లయ్ కమిషనరేట్ కార్యాలయం నుంచి జూన్ 28వ తేదీన జిల్లాలోని మిల్లు ల్లో జాయింట్ ఫిజికల్ వెరిఫికేషన్ చేయాల ని ఆదేశాలు వచ్చినా ఇప్పటి వరకు ఇంకా సంబంధిత అధికారులు మొదలే పెట్టలేదు.

ఆరు రోజుల్లో 30 మిల్లుల్లో ఉండాల్సిన 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం బస్తాలను కౌంటింగ్ సాధ్యపడుతుందా..? మిల్లుల్లో ధాన్యం బస్తాలు కౌంటింగ్ కు అనుకులంగా నిలువ చేసి ఉండవు, ఇలాంటి సమయంలో ధాన్యం అమ్ముకున్న మిల్లర్లు ఈజీగా బయటపడే అవకాశం లేకపోలేదు. మిల్లుల్లో ధా న్యం బస్తాలను కౌంటింగ్ కు అనుకూలంగా ఉంచాలని సంబంధిత శాఖ అధికారులు ఎన్ని సార్లు చెప్పినా ఏ ఒక్క మిల్లులో అలా ఉండవనేది జగమెరిగిన సత్యం. ఇలాంటి తరుణంలో ఆరు రోజుల్లో కౌంటింగ్ తూతూ మంత్రంగానే జరుగనుందా..! వేచి చూడాలి మరి..

# చికెన్, మటన్ లను మించిపోయిన కాకర..



అదిలాబాద్, జూలై 1, ఆదిలాబాద్ జిల్లా మార్కెట్ లోకి బోడా కాకర కాయలు తొందరగానే వచ్చేసాయి. ఈ సీజన్ లో బోడ కాకరకాయలకు అధిక డిమాండ్ ఉంది. బోడ కాకరను ఆగాకర.. అడవి కాకర, స్పైని గార్డ్ లేదా జంగ్లీ కరేలా అని కూడా పిలుస్తారు. ముఖ్యంగా మహారాష్ట్ర ఆదిలాబాద్ సరిహద్దు ప్రాంతాల ప్రజలు ఎక్కువగా మరాఠీ భాషను మాట్లాడుతుంటారు కాబట్టి వారి భాషలో బోడ కాకరను "కర్టూలే" అని పిలుస్తారు.ఆదిలాబాద్ జిల్లాలోని మార్కెట్లో బోడ కాకర ప్రస్తుతం కిలో ధర రూ.300 కు విక్రయిస్తున్నారు. ఇది చికెన్ ధర కంటే ఎక్కువగా ఉంది. చికెన్ ధర కిలోకు 210 వరకు ఉంది. ఆదిలాబాద్ పట్టణంలోని మార్కెట్ లో బ్రాండ్‌పై దాని ధర ఆధారపడి ఉంటుంది. చాలా మంది ప్రజలు బోడ కాకర అత్యధిక పోషక విలువలు కలిగి ఉంటుందని, ఆరోగ్య ప్రయోజనాల కోసం ఈ సీజన్ లో వచ్చే బోడ కాకరకాయల కూర తినడానికి ఇష్టపడతారు. ప్రకృతి సహజ సిద్ధమైన పోషక విలువలు కలిగిన ఈ బోడ కాకర అడవి రకం (జంగ్లీ కరేలా) అడవులు మరియు వ్యవసాయ క్షేత్రాలలో చాలా అరుదుగా కనిపిస్తుంది. ఆదిలాబాద్ ఆర్టీసీ డిపో ముందు మొహమ్మద్ జబీ అనే వ్యక్తి ఈ బోడ కాకరకాయలను విక్రయిస్తున్నారు. ప్రస్తుతం బోడ కాకరకాయల సీజన్ ప్రారంభమైంది. మార్కెట్ లో కిలో ధర రూ.300 ఉందన్నారు. మహారాష్ట్రలోని పాండ్రకవడలోని వ్యవసాయ క్షేత్రాలు మరియు అడవులలో బోడ కాకరను సేకరించే వ్యక్తుల నుండి కొనుగోలు చేసి ఆదిలాబాద్ మార్కెట్ లో విక్రయిస్తున్నారని అన్నారు. దిగుబడి మెరుగుపడినప్పుడు జూలై మరియు ఆగస్టులో ధరలు తగ్గుతాయన్నారు. ఆర్టీసీ డిపో ముందు అరటి పండ్లు కూరగాయలు ఇలా అమ్ముకుంటూ తాను జీవనం కొనసాగిస్తున్నానన్నారు. ప్రతిసారి ఈ సీజన్ లో బోడ కాకరకాయలతో మంచి ఉపాధి ఉంటుందని, ప్రస్తుతం అడవుల్లో గ్రామాల్లో సేకరించి తీసుకువచ్చిన వారి వద్ద బోడ కాకరకాయలను కిలో రూ.260 కి కొనుగోలు చేసి మార్కెట్లో రూ.300 వరకు విక్రయిస్తున్నానని, రోజు కూలి రిత్యా మంచి లాభం ఉందన్నారు. బోడకాకరలను సేకరించి తీసుకువచ్చే వారికి, మార్కెట్ లో విక్రయించే తమకు ఈ సీజన్ లో మంచి ఉపాధి అన్నారు.బోడ కాకరకాయల్లో పోషక విలువలు కలిగి ఉంటాయని, వీటి విలువ మరియు ఆరోగ్యానికి తగినట్లుగా, ముఖ్యంగా అధిక రక్తపోటు, డయాబెటిస్, ఒబ్సీ టై మరియు ఇతర ఆరోగ్య కాండి-టయ్స్‌లతో బాధపడుతున్న రోగులు, ప్రజలు సాధారణంగా బోడా కాకర కాయల కూరను తింటే ఆరోగ్యం బాగుంటుందని, జీర్ణ క్రియ మెరుగుపడుతుందని, ఈ బోడ కాకరకాయ కూర రుచి చాలా బాగుంటుందని అతి ఇష్టంగా ప్రజలు తింటారు. తెలంగాణ - మహారాష్ట్ర సరిహద్దులోని పేన్ గంగానది పరివాహక ప్రాంతాల్లో ఈ బోడ కాకరకాయలు అత్యధికంగా లభ్యమవుతాయి. పస్సి పార్ది తెగకు చెందిన వారు వీటిని ఈ సీజన్ లో ఉపాధిగా ఎంచుకుంటారు. అదనంగా, కొంతమంది రోజువారీ వేతన కార్మికులు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని అడవుల్లో అలాగే ఎక్కువగా బేల, సాత్నాలతో పాటు సరిహద్దులో ఉన్న పాథన్ బోరీ, మాండ్వికి దగ్గరగా ఉన్న ఉన్కేశ్వర్ సమీపంలో ఉన్న అడవుల నుండి బోడ కాకరకాయలను సేకరిస్తారు. ఈ సీజన్లో పేన్ గంగానది పరివాహక ప్రాంతాల్లో అడవుల్లోకి వెళ్లి ఈ బోడకాకరకాయలను సేకరించి ఆదిలాబాద్ మార్కెట్లోకి తీసుకొచ్చి విక్రయిస్తారు. పోషక విలువలు రుచికరమైనటువంటి ఈ బోడ కాకరకాయల కూర చాలా బాగుంటుందని, ఈ సీజన్లో అత్యధికంగా అందరూ తింటుంటారు. చికెన్ మటన్ కంటే ఎక్కువగా పోషక విలువలు కలిగి ఉండడంతో పాటు ఇది ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని, ప్రజలు ఈ సీజన్ లో దొరికే బోడ కాకరకాయలను ఎక్కువగా తింటారు.

# బ్రాహ్మణ పరిషత్ క దారేదీ

హైదరాబాద్, జూలై 1, తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరి షత్‌ను కష్టాలు వెంటాడుతున్నాయి. పాలకమండలి రద్దు, పథకాల అమలులో ఆల స్యంతో పేద బ్రాహ్మణులకు సంక్షేమ పథకాలు అందడం లేదు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత అనేక సంక్షేమ కార్యక్రమాలు మొదలయ్యాయి. దానిలో భాగంగానే అప్పటి ప్రభుత్వం 2017 జనవరి 28న పేద బ్రాహ్మణులను ఆర్థికంగా ఆదుకునేందుకు తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌ను ప్రారంభించింది.పరిషత్ ద్వారా పథకాల అమలు, నిర్వహణకు రూ.100కోట్లు కేటాయించింది. రాష్ట్రంలోని బ్రాహ్మణుల అభ్యున్నతికి బలమైన ఆర్థిక మద్దతు ఇవ్వాలనే సదుద్దేశంతో దాదాపు 17పథకాలకు రూపకల్పన చేశా రు. అందులో బ్రాహ్మణ సమాజానికి చెం దిన వారికి వ్యాపార అవకాశాలను కల్పించడానికి బెస్ట్(తెలంగాణ బ్రాహ్మణ వ్యవ స్థాపకత పథకం–బ్రాహ్మిణ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ స్కీమ్ ఇన్ తెలంగాణ) పథకా న్ని ప్రారంభించింది.ఈ పథకం కింద రా ష్ట్రంలోని యువ వ్యవస్థాపకులు స్వయం ఉపాధితో ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుంది. 'వివేకానంద' పేరుతో విదేశీ విద్యా పథకం, 'శ్రీ రామానుజ' పేరుతో ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం, 'వేదహిత' పేరుతో వేద పాఠశాలలకు, వేద విద్యార్థులకు ఆర్థిక సాయం, ప్రతీ నెల వేద శాస్త్ర పండితులకు గౌరవ వేతనం, ఔత్సాహిక పారిశ్రామిక, వ్యాపారవేత్తలకు ఆర్థిక ప్రోత్సాహం, బ్రాహ్మణ యువతకు పోటీ పరీక్షల శిక్షణ వంటి పథకాలను పొందుపరిచారు.2023 మే 31న బ్రాహ్మణుల సంక్షేమం కోసం అప్పటి ప్రభుత్వం రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం గోపనపల్లిలో రూ.12 కోట్లతో 10 ఎకరాల విస్తీర్ణంలో విప్రహిత పేరుతో బ్రాహ్మణసదన్ నిర్మించింది. ఈ విప్రహిత బ్రాహ్మణసదన్ వినియోగంలోకి వచ్చింది.

ఎదురుచూపులు..

రూ.5 లక్షలు అంతకంటే తక్కువ ఆదాయం ఉన్న బ్రాహ్మణ కుటుంబాలకు చెందిన విద్యార్థులు విదేశాల్లో చదువుకోవాలనుకుంటే రూ. 20లక్షల ఆర్థిక సాయం అందజేస్తారు. కుటీర పరిశ్రమల ఏర్పాటుకు, స్వయం ఉపాధి వ్యాపారాలకు సబ్సిడీతో కూడిన బెస్ట్ పథకం కింద ఆర్థిక సాయం అందిస్తారు.2023 ఆగస్టు నుంచి బ్రాహ్మణ పరిషత్ ద్వారా స్కీంల నిర్వహణ అనుకున్నంత లేదని, బ్రాహ్మణ పరిషత్ ద్వారా ఉపా ధి, స్కాలర్‌షిప్‌లు, ఆర్థిక సాయం పొందుదామనుకుంటున్న లబ్ధిదారులు తమ అసంతృప్తిని వ్య క్తం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బెస్ట్, విదేశీ విద్య పథకాలకు 2024–25 బడ్జెట్‌లో రూ.50 కోట్లు కేటాయిస్తే దీనిలో 2025 మార్చిలో రూ. 25 కోట్లు విడుదలయ్యాయి.అయితే విదేశీ పథ కం లబ్ధిదారులకు అందజేసేందుకు రూ.12.50 కోట్లు ఆర్థిక శాఖ క్లియరెన్స్ కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. లబ్ధిదారుల ఖాతాలో జమచేయకపోవడంతో వారు ఆందోళనలో ఉన్నారు. ఇప్పటివరకూ 788 మంది లబ్ధిపొందగా వీరిలో 350 సంపూర్ణంగా లబ్ధిపొందారని, దీనికోసం దాదాపు రూ.83 కోట్లు పరిషత్ అందజేసిందని అధికారులు అంటున్నారు.అయితే ఇంకా 288 మంది విద్యార్థులకు పరిషత్ ద్వారా ఆర్థిక సాయం అందుకోవాల్సి ఉందని, నిధులు ఎప్పుడు ఇస్తారని తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘాల సమాఖ్య అధ్యక్షుడు మోతుకూరి రాము ప్రశ్నించారు.

సమస్యలు పరిష్కరించాల్సిందే..

బ్రాహ్మణ సామాజికవర్గ విశ్వాసం చూరగొనాలంటే ప్రభుత్వం పరిషత్ కార్యకలాపాలను మరింత వేగంగా, మెరుగైన నిర్వహణకు చర్యలు తీసుకోవాలని బ్రాహ్మణ సామాజిక సంఘాలు, లబ్ధిదారులు విజ్ఞప్తి చేశారు. విదేశీ విద్యాపథకం, బెస్ట్ పథకాల లబ్ధిదారుల్లో నెలకొన్న ఆందోళన గమనించి వెంటనే నిధుల మంజూరు చేయాలని కోరారు. అలాగే కొత్త పాలకమండలి ఏర్పాటుతో పాటు ఆశించిన స్థాయిలో నిధులు, సంక్షేమ పథకాల అమలు కోసం కొత్త దరఖాస్తులు ఆహ్వానించాలని కోరారు.ప్రభుత్వం మారిన తర్వాత పాలకమండలి రద్దు అయింది. దీంతో పరిషత్ కార్యకలాపాల నిర్వహణ సందేహాస్పదంగా మారిందన్న విమర్శలు వెల్లువెత్తున్నాయి. బడ్జెట్ కేటాయింపులు అరకొరగా ఉండటంతో కొత్త దరఖాస్తులను ఆహ్వానించలేని పరిస్థితి నెలకొన్నది.

కొంతకాలంగా కార్యకలాపాలు అంతంత మాత్రంగా ఉన్న బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌లో దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజారామయ్యర్‌ను పరిషత్ వైస్ చైర్‌పర్సన్‌గా నియమించడం, ఆమెకు చెక్‌పవర్ కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయడంతో బ్రాహ్మణసంఘాలు హర్షం వ్యక్తంచేశాయి. గతంలో పరిషత్ చైర్మన్‌గా కేవీ రమణాచారి పదవీకాలం పూర్తిచేసుకున్న తర్వాత.. చైర్మన్ పదవి ఖాళీగానే ఉంది. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.100 కోట్లు పరిషత్‌కు ప్రభుత్వం కేటాయించింది. మూడు నెలల కాలం గడిచినా దీనిపై అధికారులు స్పష్టత ఇవ్వలేదు.

అయితే తాజాగా అందిన సమాచారం మేరకు నేడో రేపో తొలివిడతగా రూ. 25కోట్లు నిధుల మంజూరుకు ప్రభు త్వం సిద్ధమైనట్లు సమాచారం. ఈ మేర కు ఎప్పుడైనా నిధుల విడుదలకు ఉత్తర్వులు వెలువడే అవకాశాలున్నాయని అధికారులు చెప్తున్నారు.

# రాజకీయపార్టీ లు ప్రజాసంఘాల రౌండ్ టేబుల్ సమావేశం

## ఏడవ రోజు రిలే దీక్షలకు శ్రీశైలం నిర్వాసితుల మద్దతు

## వారం రోజుల కార్యాచరణ కార్యక్రమం తీర్మానాలు




కొల్లాపూర్ ప్రజాబలం ప్రతినిధి: కొల్లాపూర్ నియోజక వర్గంలోని జర్నలిస్టులకు ఇవ్వాలని కోరుతూ కొల్లాపూర్ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారం నాటికి ఏడవ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీలు ప్రజాసంఘాల నాయకులతో దీక్ష శిబిరంలో డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ కృష్ణ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ రౌండ్ టేబుల్ సమావేశం అయిదు తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించింది.

తీర్మానాలు

1.బుధవారం %&02-07-2025&% సంతకాల సేకరణ కార్యక్రమం కొనసాగుతుంది.

2. గురువారం%&03-07-2025&% మౌన దీక్ష కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది.

3. శుక్రవారం%&04-07-2025&% కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన కార్యక్రమం కొనసాగుతుంది.

4. శనివారం%&05-07-2025&% అర్ధనగ్న ప్రదర్శన నిరసన కార్యక్రమం కొనసాగుతుంది.

5.ఆదివారం రోజు%&06-07-2025&% భిక్షాటన కార్యక్రమం కొనసాగుతుంది.

ఈ ఐదు రోజుల కార్యక్రమం అనంతరం కూడా ప్రభుత్వం స్పందించకపోతే కలిసి వచ్చే ప్రజాసంఘాలను ప్రజాస్వామిక వాదులను కలుపుకొని ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయడానికి కూడా వెనకాడబోమని రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానించింది. ఈ సమావేశంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు రామచందర్ నియోజకవర్గం కన్వీనర్ జలకం మద్దిలేటి, జిల్లా నాయకులు మల్లికార్జున, సీనియర్ జర్నలిస్టులు బచ్చలకూర కురుమయ్య, సిపి నాయుడు, గోవిందు, స్వాములు, సురేందర్, తరుణ్ లతో పాటు బీఆర్ఎస్ టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కట్ట శ్రీనివాసులు, బిజెపి మండల అధ్యక్షుడు కేతూరి నారాయణ, సిపిఐ మండల కార్యదర్శి తుమ్మల శివుడు, సిపిఎం మండల కార్యదర్శి శివవర్మ , శ్రీశైలం నిర్వాసిత సంఘం గౌరవ అధ్యక్షులు నారాయణరెడ్డి, అధ్యక్షులు దాగోజిరావు, ఉపాధ్యక్షులు రంగస్వామి, శ్రీనివాసులు కార్యదర్శి కృష్ణ సాగర్, ప్రధాన కార్యదర్శులు చెల్లపాడు నరసింహులు, ఉత్తరన్న గౌడ్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు అగ్ర స్వామి, మండల ఇన్చార్జి రాములు ఎం ఈ ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షుడు కారంగి నరసింహా, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కోదేరు నరసింహా, మాల మహానాడు నాయకుడు విష్ణు, బిఆర్ఎస్వి నాయకుడు శేఖర్, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు అశోక్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు మధు, టిడిపి నియోజకవర్గ నాయకుడు ఊరి సుధాకర్, మాజీ ఎంపీటీసీ శంకర్ నాయక్, డివైఎఫ్ఐ నాయకుడు శంకర్, కెవిపిఎస్ నాయకులు బత్తిని రాము, ఎన్జీవో వచ్చింద సేవా సంస్థ నాయకుడు కలబంద శేఖర్ లు ఉన్నారు.

# ప్రమాదాలను నివారించలేమా... నిర్లక్ష్యానికి భారీ మూల్యం...

మెదక్, జూలై 1, సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామిక వాడలో భారీ పేలుడు సంభవించింది. సిగాచీ రసాయన పరిశ్రమలో రియాక్టర్ పేలడంతో 33మంది కార్మికులు చనిపోయారు. 20 మంది కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. తరచూ పరిశ్రమల్లో ఇలాంటి ప్రమాదాలు చోటుచేసుకోవడం, వాటి వల్ల కార్మికులు చనిపోవడం లేదా తీవ్రంగా గాయపడిన సంఘటనలు ఇటీవలి కాలంలో బాగా పెరిగాయి. అయితే, ఈ పరిశ్రమల్లో ఎందుకు పేలుళ్లు జరుగుతాయన్న అంశాలను ఇప్పుడు పరిశీలిద్దాం.పరిశ్రమల్లో ఉత్పత్తి జరగాలంటే రసాయన పదార్థాలు వాడటం తప్పనిసరి. అందులో కొన్నిసార్లు ప్రమాదకరమైన రసాయనాలు కూడా వాడాల్సిన అవసరం ఉంటుంది. ఈ సందర్భంలో, రసాయన ప్రతిచర్యలు కొన్నిసార్లు నియంత్రణ కోల్పోవడం జరుగుతుంది. అంటే, రియాక్టర్లలో అధిక ఉష్ణోగ్రత, పీడనం పెరిగిపోయి నియంత్రణ కోల్పోయే పరిస్థితులు తలెత్తుతాయి. ఉష్ణాన్ని విడుదల చేసే ప్రతిచర్య సరిగా చల్లబడకపోతే, అవి పేలుడుకు దారితీస్తాయి.

రసాయన మిశ్రమాల వల్ల పేలుళ్లు

కొన్ని సందర్భాల్లో, పరిశ్రమల్లో ప్రమాదకర రసాయన పదార్థాలను వాడాల్సి వస్తుంది. వీటిని కార్మికులు తెలిసీ తెలియక కలిపినా, లేక పొరపాటున రెండు ప్రమాదకర రసాయన పదార్థాలు కలిసినా అవి తీవ్రమైన, వేగంతో ప్రతిచర్యకు దారితీసే ప్రమాదం ఉంది. ఈ ప్రతిచర్యలు పేలుళ్లకు కారణం కావచ్చు. నిపుణులు చెప్పేది ఏంటంటే, కొన్ని రసాయనాలు సహజంగా అస్థిరంగా ఉంటాయి. ఉదాహరణకు, పెరాక్సైడ్‌లు వంటి రసాయన పదార్థాలు చిన్న మార్పులకు లోనైనా పేలుళ్లకు కారణం కావచ్చు.పరిశ్రమల్లో వినియోగించే రసాయనాల వల్ల, కొన్నిసార్లు ఉత్పత్తికి అవసరమైన వాయువులు వాడే సందర్భంలో ఈ పేలుళ్లు జరగవచ్చు. రసాయన ప్రక్రియ సందర్భంలో పెద్ద ఎత్తున వాయువులు జనించే అవకాశం ఉంది. వాటిని సరైన రీతిలో ఒత్తిడి లేకుండా బయటకు పంపించాల్సి ఉంటుంది. అలా వాటిని సరిగా బయటకు పంపకపోతే, రియాక్టర్లలో తీవ్రమైన ఒత్తిడి పెరిగి భారీ పేలుళ్లు జరిగే అవకాశం ఉంది.పైన చెప్పినవన్నీ రసాయన, వాయు పదార్థాల ప్రభావంతో జరిగే పేలుళ్లు. వీటిని ఎప్పటికప్పుడు గమనిస్తూ, ఈ ప్రమాదాలు జరగకుండా సంబంధిత యాజమాన్యం పర్యవేక్షణ జరపాల్సి ఉంటుంది. ఉద్యోగులకు, కార్మికులకు వీటిపై పూర్తి అవగాహన కల్పించాల్సి ఉంటుంది. అయితే, మానవ నిర్లక్ష్యం, పర్యవేక్షణ లోపాలు, యంత్రాలలో లోపం, యంత్రాలను సరిగా వినియోగించకపోవడం వల్ల కూడా పేలుళ్లు జరిగే అవకాశం ఉంది. అవేంటో ఇప్పుడు చూద్దాం.పరిశ్రమల్లో వాడే పరికరాల్లో లోపాలు కూడా ప్రమాదాలకు కారణం అవుతున్నాయి. పాతబడిపోయిన పరికరాలు వాడటం, లేదా వాటి నిర్వహణ సరిగా ఉండకపోవడం వల్ల ప్రమాదాలు జరుగుతాయి. రియాక్టర్లు, బాయిలర్లు, పైప్‌లైన్లు, స్టోరేజ్ ట్యాంకుల అంతర్గత పీడనం, అధిక ఉష్ణోగ్రతను తట్టుకోలేక పేలిపోయే ప్రమాదం ఉంది. లీకేజీలు, తుప్పుపట్టడం, పూర్తిగా అరిగిపోవడం, సరిగా నిర్వహణ పనులు లేక మరమ్మతులు చేపట్టకపోవడం వల్ల పరికరాలు బలహీనంగా మారి అధిక ఒత్తిడి లేదా ఉష్ణోగ్రత ఏర్పడినప్పుడు అవి పేలిపోతుంటాయని నిపుణులు చెబుతున్నారు.పరిశ్రమల్లో వాడే పంపులు, కంప్రెసర్లు, కూలింగ్ సిస్టమ్స్ వంటి కీలక యంత్రాలు సరిగా పనిచేయకపోయినా పేలుళ్లు జరుగుతాయి. ఈ యంత్రాలు సరిగా పని చేయకపోతే నియంత్రణ కోల్పోయి పేలుళ్లు జరిగే అవకాశం ఉంది. వీటిని ఎప్పటికప్పుడు తనిఖీ చేసి, సరిగా ఉందో లేదో సరి చూసుకోవాల్సి ఉంది.

సేఫ్టీ వాల్వ్‌లు పాడైనా ప్రమాదాలు

పరిశ్రమల్లో సేఫ్టీ వాల్వ్‌లు అత్యంత కీలకమైనవి. వీటిని బాయిలర్లు, రియాక్టర్లు, ప్రెషర్ వెసెల్స్, పైప్‌లైన్లు, రిఫ్రిజిరేషన్ సిస్టమ్స్ వంటి వాటిల్లో పీడనాన్ని తగ్గించేందుకు ఉపయోగిస్తారు. ఇవి అధిక పీడనం వల్ల ఏర్పడే ప్రమాదాల నుండి కార్మికులను, యంత్ర సామగ్రిని కాపాడటానికి ఉపయోగపడతాయి. ఇవి ఫెయిల్ అయితే అధిక పీడనం ఏర్పడి పేలుళ్లు సంభవించే అవకాశం ఉంది.పరిశ్రమలలోని బాయిలర్లు, కంప్రెసర్లు, కూలింగ్ సిస్టమ్, రియాక్టర్లు వంటి యంత్రాలు గరిష్ట పీడనం ఎంతో అంతవరకు పని చేస్తాయి. అంతకన్నా పీడనం ఎక్కువైతే సేఫ్టీ వాల్వ్ తెరుచుకోవాలి. ఇందుకోసం అవసరమైన సెన్సార్లు, ఇతర మెకానిజం ఏర్పాట్లతో వీటిని తయారు చేస్తారు. ఇవి ఫెయిల్ అయినప్పుడు ఆ అధిక పీడనం తట్టుకోలేక బాయిలర్లు, రియాక్టర్లు, ఇతర యంత్రాలు వాటి నిర్మాణం ఆ పీడన ఒత్తిడిని తట్టుకోలేక పేలిపోతాయి.పరిశ్రమల్లో విద్యుత్ లోపాల కారణంగా కూడా పేలుళ్లు జరుగుతాయి. షార్ట్ సర్క్యూట్ వల్ల కొన్నిసార్లు అధిక విద్యుత్ ప్రవాహం జరగవచ్చు. దీని వల్ల వైర్లు కాలిపోయి మంటలు చెలరేగే అవకాశం ఉంది. ఈ మంటలు పక్కనే ఉన్న మండే అవకాశం ఉన్న రసాయన పదార్థాలు, వాయువులు లేదా ఇతర ద్రవాల ద్రమ్ములు అంటుకుని పేలే అవకాశం ఉంది. ఓవర్‌లోడింగ్, వైరింగ్ లోపాలు, పాత వైర్లు వాడటం, విద్యుత్ పరికరాలు ఫెయిల్ అవ్వడం కారణంగా అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. వీటి వల్ల రసాయన పరిశ్రమల్లో, మండే స్వభావం ఉన్న ద్రవాలు, వాయువుల కారణంగా పేలుళ్లు జరిగే అవకాశం ఉంటుంది.మానవ తప్పిదాలు, నిర్లక్ష్యం కారణంగా పరిశ్రమల్లో ప్రమాదాలు జరుగుతున్నాయి. పరిశ్రమలో భద్రతా నియమాలు, అందుకు ఏర్పాటు చేసిన ప్రమాణాలను పరిశ్రమల్లో పాటించకపోవడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. బాయిలర్లు, రియాక్టర్లు, కూలింగ్ కంప్రెసర్‌లు వంటి చోట పని చేసే కార్మికులకు సరైన శిక్షణ లేకపోవడం కూడా ప్రధాన కారణం. దీంతో పాటు, యంత్రాలు, ఇతర పరికరాలను సరిగా వినియోగించకపోవడం, పాడైతే వెంటనే మార్చకపోవడం, పరిశ్రమల్లో రసాయన పదార్థాలను ఇష్టారీతిన ఎక్కడపడితే అక్కడ నిల్వ చేయడం, రక్షణ పరికరాలు వినియోగించకపోవడం వంటి అంశాలు కూడా పరిశ్రమల్లో భారీ ప్రమాదాలకు, పేలుళ్లకు కారణంగా చెప్పవచ్చు.

# కాళేశ్వరం కూలేశ్వరంగా మారింది.. మంత్రి సీతక్క ఎద్దేవా



నిజామాబాద్ జూలై 1 : బిఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన మూడేళ్లకే కాళేశ్వరం కూలేశ్వరంగా మారిందని ఇంఛార్జ్ మంత్రి సీతక్క ఎద్దేవా చేశారు. మంగళవారం నిజామాబాద్, జహీరాబాద్ పార్లమెంట్ ఉమ్మడి జిల్లాల కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఆమె మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని నాశనం చేసిందని దుయ్యబట్టారు. 2014 తెలంగాణ నూతన రాష్ట్రం ఏర్పడిన తర్వాత బిఆర్ఎస్ పార్టీ నిధులు, నియామకాలు అని చెప్పి నిధులన్నింటిని కెసిఆర్ కుటుంబసభ్యులు నీళ్లన్నీ ఫాంహౌస్ లోకి తరలించారని ఆరోపించారు. వరి వేస్తే రైతులకు ఉరి పడ్డట్టేనని అన్నారని, కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం సన్నబియ్యం పండించిన రైతులకు రూ 500 బోనస్ ఇస్తుందని ప్రశంసించారు. దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలోని పేద ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం అందిస్తుందని, అలాగే 200 యూనిట్ల వరకు ఉచితంగా ఇళ్లకు కరెంట్ ఇస్తోందని కొనియాడారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేవలం పదేళ్లలో కేవలం 60 వేల ఇళ్లు మాత్రమే మంజూరు చేసిందని, అందులో సగానికి పైగా బిల్లులు ఇవ్వలేదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలన్నీ ప్రజల్లోకి వెళ్లే విధంగా ప్రతికార్యకర్త కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రూపు రాజకీయాలు పక్కన పెట్టి పార్టీ కోసం పనిచేయాలని తెలిపారు. గ్రూపు రాజకీయాలతో పార్టీ స్థాయి తగ్గిపోతుందని కార్యకర్తలు, నాయకులను హెచ్చరించారు.





గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:మాజీమంత్రి ముఖేష్‌గౌడ్ జయంతి సందర్భంగా మొజాంజాహి మార్కెట్ నివాసంలో గోషామహల్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు ముఖేష్‌గౌడ్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగినది.

# పిల్లల ముఖాల్లో చిరునవ్వు చిందించాలి

## ఆపరేషన్ ముస్కాన్ -11 సమీక్షా సమావేశం లో

## జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి




**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా జూలై 1:** పిల్లల ముఖాల్లో చిరునవ్వులే కాకుండా వారికి బంగారు భవిష్యత్తు అందించే వరకు వారి పట్ల బాధ్యతగా వ్యవహారించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు మిక్కిలినేని మను చౌదరి అధికారులను ఆదేశించారు.

జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఆపరేషన్ ముస్కాన్ -11 సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆపరేషన్ ముస్కాన్-11 లో భాగంగా ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రజావాణి సమావేశంలో జిల్లా కలెక్టర్ మను చౌదరి, వివిధ జిల్లా అధికారు ల సమన్వయంతో ఏర్పాటు చేసుకున్న జిల్లాలోని బాల కార్మికులు లేని జిల్లాగా ఏర్పాటు చేసుకోవాలని, రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు చందన పేర్కొన్నారు. జిల్లా బాలల కమిషన్ సభ్యురాలు సరిత మాట్లాడుతూ, జిల్లాలోని బాల కార్మికులుగా పనిలో పెట్టుకున్న యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వివిధ జిల్లా శాఖల అధికారులకు వారికి సూచించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ జిల్లాలోని పారిశ్రామిక వాడల్లో పని చేస్తున్న బాల కార్మికులు లేని పారిశ్రామిక వాడలుగా ఉండాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. చైల్డ్ లేబర్, రవాణకు




గురవుతున్నవారు, అనాథ బాల, బాలికలు ఉన్నారని, జిల్లాలో పది సంరక్షణ కేంద్రాలు ఉన్నాయని గుర్తించిన వారి వివరాలు మిషన్ వాత్సల్య పోర్టల్ లో అప్లోడ్ చేయాలని, ఆపరేషన్ ముస్కాన్ లో జిల్లాలోని జవహర్ నగర్, సూరారం లాంటి ప్రాంతాలపై దృష్టి పెట్టాలని కలెక్టరు సూచించారు. ఈ సమన్వయ సమావేశంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్పర్సన్ రాజారెడ్డి మాట్లాడుతూ, జూలై నెలలో రక్షించిన పిల్లల కోసం 24/7 అందుబాటులో ఉంటామని తెలియజేశారు. జిల్లా సంక్షేమ అధికారి శారద మాట్లాడుతూ, బాల కార్మికులు, భిక్షాటన చేయుచున్న పిల్లలు, అనాథలైన పిల్లలు, వదిలేయబడిన పిల్లలు ను రక్షించి గౌరవ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరిచి వారి సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని అన్నారు. వివిధ జిల్లాల నుంచి వచ్చి పారిశ్రామిక వాడల్లో, ఇతరత్రా పని ప్రాంతాల్లో బాల కార్మికుల కనిపిస్తే వెంటనే 1098, కానీ 100 కాల్ చేసి సమాచారం ఇవ్వవచ్చని తెలిపారు.

ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధికారులు లేబర్ డిపార్ట్మెంట్, డి ఎం అండ్ హెచ్ ఓ ఉమా గౌరీ, పంచాయతి రాజ్ అధికారి, డీఈవో విజయ్ కుమారి, పోలీస్ కమిషనరేట్ సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ పోలీస్ అధికారులు, మల్కాజిగిరి ఆర్పిఎఫ్ ఇన్స్పెక్టర్, ఎక్సైజ్ శాఖ, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు రామ్మోహన్, బి ఆర్ బి కోఆర్డినేటర్ తిరుమల దేవి, జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఇంతియాజ్, వారి సిబ్బంది, వివిధ స్వచ్ఛంద సంస్థలు పాల్గొన్నారు.

# 75 చరిత్ర సంవత్సరాల దేశ చరిత్ర లో సర్వోన్నత న్యాయస్థానం చారిత్రాత్మక నిర్ణయం

## తొలిసారిగా సిబ్బందికి రిజర్వేషన్లు..!



న్యూ ఢిల్లీ జూలై 1 : 75 చరిత్ర సంవత్సరాల చరిత్ర కలిగిన దేశ సర్వోన్నత న్యాయస్థానం చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నది. తొలిసారిగా సిబ్బందికి రిజర్వేషన్లు అమలు చేయబోతున్నది. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల సిబ్బంది ప్రత్యక్ష నియామకం, పదోన్నతులను కల్పించేందుకు మొదటిసారిగా అధికారిక రిజర్వేషన్లు ప్రవేశపెట్టింది. దాంతో సుప్రీంకోర్టులో నాన్-జ్యుడీషియల్ పోస్టులకు ప్రత్యక్ష నియామకాలు, పదోన్నతుల్లో రిజర్వేషన్ల ప్రయోజనాన్ని పొందనున్నారు. సుప్రీంకోర్టు రిజర్వేషన్ విధానం 23 జూన్ 2025 నుంచి అమలులోకి తీసుకువచ్చింది. ఇది భారత సుప్రీంకోర్టులో పరిపాలనా పనితీరులో భారీ మార్పునకు సంకేతంగా నిలుస్తున్నది. అయితే, ఈ రిజర్వేషన్లు న్యాయమూర్తులకు వర్తించదు. రిజిస్ట్రార్, సీనియర్ పర్సనల్ అసిస్టెంట్, అసిస్టెంట్ లైబ్రేరియన్, జూనియర్ కోర్ట్ అసిస్టెంట్, ఛాంబర్ అటెండెంట్ తదితర పోస్టులకు మాత్రమే రిజర్వేషన్ వర్తిస్తుంది. సుప్రీంకోర్టులో రిజర్వేషన్ కింద మూడు కేటగిరిలు ఉంటాయి. అవి ఎస్సీ, ఎస్టీ, నాన్ రిజర్వ్‌డ్. రిజర్వేషన్ల అమలుపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ మాట్లాడుతూ.. అన్ని ప్రభుత్వ సంస్థలు, వివిధ హైకోర్టుల్లో రిజర్వేషన్ విధానం వర్తిస్తే.. సుప్రీంకోర్టు మాత్రమే ఎందుకు మినహాయింపుగా ఉండాలి? మన విలువలు.. మన చర్యలకు అద్దం పట్టాలన్నారు. జూన్ 24న జారీ చేసిన సర్క్యులర్ ప్రకారం, షెడ్యూల్డ్ కుల (ఎస్సీ) ఉద్యోగులకు సుప్రీంకోర్టులో 15 శాతం రిజర్వేషన్లు లభించనుండగా.. డ్యూల్డ్ తెగ (ఎస్టీ) వర్గానికి 7.5 శాతం రిజర్వేషన్లు అమలవుతాయి. రోస్టర్ లేదంటే రిజిస్టర్‌లో తప్పులు లేదా సరికాని వాటి గురించి ఉద్యోగులు ఎవరైనా అభ్యంతరాలు లేవనెత్తినట్లయితే వాటి గురించి రిజిస్ట్రార్ (రిక్రూట్‌మెంట్)కు తెలియజేయవచ్చని సర్క్యులర్ పేర్కొంది.

# ఆంధ్రప్రదేశ్ లో బిజెపిని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దుతా

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్ మాధవ్



అమరావతి జూలై 1 : ఆంధ్రప్రదేశ్ లో బిజెపిని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దుతానని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన పి.వి.ఎన్ మాధవ్ తెలిపారు. పదవి అనేది గొప్పస్థానం కాదని, అదొక బాధ్యత అని అన్నారు. ఈ సందర్భంగా విజయవాడ బిజెపి రాష్ట్ర కార్యాలయం లో ఆయన మాట్లాడుతూ.. కార్యకర్త గర్వపడేలా బిజెపిని తీర్చిదిద్దుతానని తెలియజేశారు. తన చిన్న వయసులో దేశంలో ఎమర్జెన్సీ విధించారని, ఎమర్జెన్సీ సమయంలో తన తల్లితో పాటు తాను జైలుకెళ్లాను అని ఆవేదనను వ్యక్తం చేశారు. అందరితో కలిసి బిజెపిని బలంగా మారుస్తాం అని మాధవ్ పేర్కొన్నారు.

# ప్రతి జర్నలిస్టుకు పక్క ఇల్లు నిర్మించి ఇవ్వాలి

## అవసరమైతే నిబంధనల సడలింపు చేయాలి

### గాడి తప్పుతున్న ప్రజాపాలన

### ఉద్యమం ఉదృతం కాకముందే ప్రభుత్వం స్పందించాలి

### ఐక్య ఉద్యమాల ద్వారానే ప్రభుత్వం దిగివస్తుంది

### కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ప్రతి జర్నలిస్టుకు 250 గజాల స్థలములో పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలని బీసీ మహాసభ జాతీయ అధ్యక్షులు మెట్టుకాడి శ్రీనివాసులు డిమాండ్ చేశారు.




**మహబూబ్ నగర్ ప్రజాబలం ప్రతినిధి:** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో తొమ్మిది రోజులుగా జరుగుతున్న దీక్ష శిబిరంలో ఆయన ప్రసంగించారు. ఐక్య ఉద్యమాల ద్వారా పాలకవర్గాలను మెడలు వంచే అవకాశం ఉందన్నారు. న్యాయమైన హక్కుల కోసం ఉద్యమాలు చేస్తుంటే కనీసం చర్చలు చేయకపోవడం దారుణం అన్నారు. ధర్మం నాలుగు పాదాల మీద నడవడానికి సమాజంలో మీడియా పాత్ర చాలా గొప్పదని రాజ్యాంగ ఫలాలు సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా కథనాలు రాసే మీడియా పట్ల ప్రభుత్వం వివక్ష చూపడం సరికాదన్నారు. కడుపు కాళీ ఆందోళన చేస్తున్న మీడియాపై అర్థరహితమైన ఆరోపణలు చేయడం సరికాదన్నారు. రైతు భరోసా రుణమాఫీ ఒంటి పథకాలకు లేని దరిద్ర రేఖ దిగువననే అంశం మీడియా విషయంలోనే ఎందుకు వస్తుందని ప్రశ్నించారు. యూనియన్లకు అతీతంగా జరుగుతున్న ఉద్యమానికి ప్రతి ఒక్కరూ సంఘీభావం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. చీలిపోతే పడిపోతాం కలిసి ఉంటే ఎంతటి నియంత ప్రభుత్వాలైనా దిగివస్తాయన్నారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు వాకిట అశోక్ కుమార్ మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రత్యేక రాష్ట్రం కోసం జర్నలిస్టులో ఉద్యమంలో పాల్గొన్న విషయం గుర్తు చేశారు. యాజమాన్యం ఒత్తడి చేసిన వెనకాడకుండా కేసులకు బెదరకుండా ఆందోళనలు చేసిన విషయం మర్చిపోయారా అని ప్రశ్నించారు. ప్రజాపాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు నియంతృత్వం మాదిరిగా వ్యవహరిస్తుందన్నారు. గత పాలకులు మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని విలేకరులకు 150 గజాలు ఇవ్వగా ఏడాదిన్నర నుండి పాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతమంది జర్నలిస్టులకు ఇండ్లు ఇచ్చిందని ప్రశ్నించారు. మహబూబ్నగర్ లో ఏర్పడిన దీక్ష రాష్ట్రవ్యాప్తంగా ఎగబాకకముందే సమస్య పరిష్కారం చేసి జర్నలిస్టుకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో శ్రీనివాసులు ఉమామహేశ్వరరావు రమాకాంత్ రామకృష్ణ పసుపుల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

# పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేయాలి

## ప్రజలకు అందుబాటులో ఉండటమనేది చాలా ముఖ్యం

## పార్టీ శ్రేణులకు వైసిపి అధినేత జగన్ మోహన్ రెడ్డి పిలుపు



అమరావతి జూలై 1: పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేయాలి అని వైసిపి అధినేత జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని నిలదీయడంలో యువతది కీలక పాత్ర అని అన్నారు. తాడేపల్లి పార్టీ యువజన విభాగం నేతలతో జగన్ భేటీ అయ్యారు. పార్టీలో యూత్ వింగ్ క్రియాశీలకం అని.. లీడర్లుగా ఎదిగేందుకు ఇప్పుడు గొప్ప అవకాశమని, పార్టీ ప్రారంభించిన కొత్తలో అందరూ కొత్తవాళ్ళే అని తెలియజేశారు. పార్టీ పెట్టిన కొత్తలో తాను, తన అమ్మ మాత్రమే ఉన్నాం అని, తన మీద వ్యక్తిగతంగా అభిమానం ఉన్నవాళ్లు తనతో వచ్చారు అని అన్నారు. తన ప్రస్థానం అక్కడ నుంచి మొదలయ్యింది అని ఎన్ని కష్టాలు వచ్చినా, విలువలు, విశ్వసనీయతకు పెద్దపీట వేశామని పేర్కొన్నారు. రాజకీయంగా ఇబ్బందులు వచ్చినా రాజీపడలేదని, ఉప ఎన్నికల్లో దేశంలోనే అత్యధిక మెజార్టీ తమకు వచ్చిందని చెప్పారు. " పార్లమెంట్ లో ప్రతి సభ్యుడూ మన వైపే చూసే పరిస్థితి అని దాన్ని జీర్ణించుకోలేక మన మీద పగబట్టారు" అని ఆవేదనను వ్యక్తం చేశారు. 18 మంది ఎమ్మెల్యేలు పార్టీలోకి వస్తే రాజీనామా చేయించానని, ఉప ఎన్నికల్లో ఘన విజయం సాధించాం అని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ ఉపఎన్నికల్లో టిడిపి, కాంగ్రెస్ కలిసి పోటీ చేశాయని, 2014లో 67 మందితో గెలిచాం అని అన్నారు. మళ్లీ మన దగ్గర నుంచి 23 మందిని లాక్కున్నారని విమర్శించారు. ప్రజలకు అందుబాటులో ఉండటమనేది చాలా ముఖ్యం అని చెప్పారు. ప్రజలకు సమస్య వచ్చినప్పుడు తోడుగా నిలబడాలి అని మంచి పలకరింపు అన్నది కూడా చాలా ముఖ్యం అని తెలిపారు. ఇవి చేయగలిగితే.. లీడర్ గా ఎదుగుతారు అని జగన్ స్పష్టం చేశారు.

# నిర్దేశిత పనివేళలు ముగిసిన తర్వాత అదనంగా పని చేయొద్దు

## ఆరోగ్యంపై దృష్టి సారించాలని ఉద్యోగులకు ఇన్ఫోసిస్ ఈమెయిల్స్ ద్వారాసందేశం



న్యూ డిల్లీ జూలై 1 : దేశం పురోగతి సాధించాలంటే యువత 70 గంటలు పనిచేయాల్సిందేనని ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి చేసిన వ్యాఖ్యలు చర్చకు దారి తీసిన విషయం తెలిసిందే. రెండేళ్ల క్రితం ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పటికీ దుమారం రేపుతున్నాయి. ఈ నేపథ్యంలో పని గంటలపై ఇన్ఫోసిస్ తన ఉద్యోగులకు తాజాగా కీలక సూచన చేసింది. నిర్దేశిత పనివేళలు ముగిసిన తర్వాత అదనంగా పని చేయొద్దని ఆరోగ్యంపై దృష్టి సారించాలని ఉద్యోగులకు ఈమెయిల్స్ ద్వారా సూచిస్తోంది. ఉద్యోగులు అదనపు పని గంటలు, ఒత్తిడి, నిద్రలేమి కారణంగా అనారోగ్యం బారిన పడుతున్నట్లు సంస్థ గుర్తించింది. ఈ మేరకు ఉద్యోగులు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటూ కీలక సూచన చేసింది. ఇన్ఫోసిస్ ప్రస్తుతం హైబ్రిడ్ పద్ధతిని అవలంభిస్తోంది. దీని ప్రకారం ఇన్ఫీ ఉద్యోగులు నెలకు పది రోజులు ఆఫీసుకు రావాల్సి ఉంటుంది. ఉద్యోగులు వారంలో ఐదు రోజులు.. రోజుకు సగటున 9:15 గంటలు పనిచేయాల్సి ఉంటుంది. అంతకంటే ఎక్కువ సమయం పనిచేస్తున్న వారిని హెచ్ఆర్ విభాగం గుర్తించి వారికి వ్యక్తిగతంగా ఈమెయిల్స్ పంపుతోంది. ముఖ్యంగా రిమోట్‌గా పనిచేస్తున్న వారికి ఏ రోజు ఎన్ని గంటలు పనిచేసిందీ ఈమెయిల్‌లో పేర్కొంటోంది. పనివేళలు ముగిసిన వెంటనే విశ్రాంతి తీసుకోవాలని, పని మధ్యలో విరామం తప్పనిసరి అని ఆ మెయిల్స్‌లో సూచిస్తోంది. పని గంటల తర్వాత ఆఫీస్ పనులకు దూరంగా ఉండాలని స్పష్టం చేస్తోంది. నారాయణమూర్తి వ్యాఖ్యలు దుమారం రేపుతున్న వేళ ఉద్యోగుల వ్యక్తిగత ఆరోగ్యం, వర్క్-లైఫ్ బ్యాలెన్స్‌పై ఇన్ఫీ ప్రత్యేక శ్రద్ధ చూపుతుండటం ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది.

# నాంపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దర్శించుకున్న జిల్లా ఎస్పీ.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రసిద్ధి చెందిన నాంపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో జిల్లా ఎస్పీ మహేష్ బి గితే మంగళవారం రోజున స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా ఎస్పీకి ఆలయ ప్రధాన పూజారి ఘన స్వాగతం పలికారు. పూజా కార్యక్రమం అనంతరం స్వామి వారి ఆశీస్సులు తీసుకొని రాజన్న సిరిసిల్ల జిల్లాలో శాంతిభద్రతల కొరకు ప్రత్యేకంగా ప్రార్థించారు. లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం, దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అనుబంధ దేవాలయం. రాజన్నను దర్శించుకున్న భక్తులు ప్రతినిత్యం నాంపల్లి గ్రామంలో గుట్టపై వెలసిన ఈ పుణ్యక్షేత్రాన్ని సందర్శించేందుకు వేలాది మంది భక్తులు వస్తుంటారు. జిల్లా ఎస్పీ తో పాటు, వేములవాడ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో జాతీయ వైద్యుల దినోత్సవం



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూలై 1:**జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మేడ్చల్%-%మల్కాజిగిరి జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. సి. ఉమా గౌరి గారు అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ

"ప్రతీ ప్రాణం వెనుక ఓ వైద్యుని సేవ ఉంటుంది,వారి నిస్వార్థ కృషికి మనం ఎల్లప్పుడూ రుణపడి ఉండాలి. సామాజిక ఆరోగ్యాన్ని బలోపేతం చేయడంలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లు, బస్తీ దవాఖానాలు, పల్లె దవాఖానాల్లో సేవలందిస్తున్న మా వైద్యుల కృషి అసామాన్యం. వారి సహానుభూతితో కూడిన నిబద్ధత వల్లే మేడ్చల్ జిల్లాలో ఆరోగ్య రంగం ప్రజలకు మరింత దగ్గరైంది . అలాగే, కోవిడ్ వంటి విపత్కర కాలంలో వారు చేసిన సేవలను గుర్తుచేసుకుంటూ, అలాంటి సమయంలో వారు ప్రాణాలను పణంగా పెట్టి సేవలందించిన తీరు ప్రతి ఒక్కరికి ప్రేరణ. డా. బీసీ రాయ్ గారు చూపిన సేవా మార్గం వైద్యులకి ఆదర్శం. అటువంటి ఆచార్యుల వారసులుగా ప్రతి వైద్యుడు సేవలందించడం గర్వకారణం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కీసర మరియు మల్కాజిగిరి ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారులుగా డా. శోభా రాణి గారు మరియు డా. సత్యవతి గారు జిల్లా ప్రోగ్రామ్ అధికారులు, డా. శ్రీదేవి, డా. మల్లేశ్వరి, డా. గీతా, డా. చంద్రకళా, డా. కౌశిక్ మరియు డా. వినోద్ గారు, ఆరోగ్య సిబ్బంది, డీఎంహెచ్వో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.




# దరిపల్లి అనంతరాములు కాలేజీలో వనజీవి రామయ్య జయంతి వేడుకలు




**ఖమ్మం ప్రతినిధి జులై 01 (ప్రజాబలం)** ఖమ్మం దరిపల్లి అనంతరాములు కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో ప్రకృతి ప్రియుడు వనాల రక్షకుడు వనజీవి దరిపల్లి రామయ్య జయంతిని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డా దరిపల్లి కిరణ్ స్వయంగా మొక్కలు నాటారు అనంతరం వనజీవి రామయ్య జీవితం సేవా స్ఫూర్తి, పర్యావరణ పరిరక్షణ పట్ల ఆయన పట్టుదల గురించి విద్యార్థులతో వివరంగా చర్చించారువనజీవి రామయ్య గురించి వనజీవి రామయ్య తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం జిల్లా రెడ్డిపల్లి గ్రామానికి చెందినవారు. పర్యావరణ పరిరక్షణను తన జీవిత లక్ష్యంగా ఎంచుకున్న రామయ్య వేలాది చెట్లను స్వయంగా నాటి లక్షలాది విత్తనాలను ప్రజల్లో పంచారు. సైకిల్పై తిరుగుతూ గ్రామాల్లో మొక్కల ప్రాముఖ్యతను చాటారు ఆయనకు 2017లో భారత ప్రభుత్వం నుండి పద్మశ్రీ అవార్డు లభించింది ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొని మొక్కలు నాటి, రామయ్య గారి ఆశయాలను కొనసాగించాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ విధంగా పర్యావరణాన్ని కాపాడాలన్న బాధ్యతను విద్యార్థుల్లో కలిగించేందుకు ఈ జయంతి వేడుకలు ప్రేరణగా నిలిచాయి కళాశాల ప్రిన్సిపల్ కిరణ్ మాట్లాడుతూ మొక్కలు నాటి వాటిని సంరక్షించడమే నిజమైన గౌరవార్థం రామయ్య ఆశయాలను ప్రతి విద్యార్థి ఆచరించి అందుకు మనం కృషి చేయాలి అని తెలిపారు దరిపల్లి అనంతరాములు కాలేజీ పర్యావరణం పట్ల తమ నిబద్ధతను చాటిచెప్పుతూ ప్రతి సంవత్సరం ఈ జయంతిని ఘనంగా జరుపుకోవాలని తెలిపారు




# అంధుల ఆశ్రమ పాఠశాలలో ప్రవేశాలకు ఆహ్వానం విద్యాలయం ప్రిన్సిపాల్ భాస్కర్



To
The DPRO
Rajanna sircilla Dist.

పత్రిక ప్రకటన తేది:- . 06 .2025

తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా కేంద్రంలో శాతవాహన యూనివర్సిటీ ఎదురుగా, మల్కాపూర్ రోడ్ లో ఉన్న ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాలలో అడ్మిషన్లు ప్రారంభమైనవి. ఈ పాఠశాలలో (1) నుండి (5) వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం మరియు (1) నుండి (10) వ తరగతి వరకు తెలుగు మీడియంలో బోధించబడును. ఈ పాఠశాలలో ఉచితంగా విద్య, భోజన వసతి అందించబడును. విద్యతో పాటు ప్రత్యేక సాఫ్ట్ వేర్ తో రూపొందించిన కంప్యూటర్ శిక్షణలో, వివిధ కళల్లో శిక్షణ అందించబడును. ఈ పాఠశాలలో చేరుటకు (6) నుండి (14) సంవత్సరముల మధ్య వయస్సు కలిగి ఉండి, జిల్లా మెడికల్ బోర్డు చే జారీ చేయబడిన సదరం సర్టిఫికెట్ (40%) నుండి (100%) అంధత్వం కలిగిన బాలబాలికలు అర్హులు. కావున కరీంనగర్ జిల్లా మరియు ఇతర జిల్లాలకు చెందిన అంధ బాలబాలికలను వారి తల్లిదండ్రులు, ఆ గ్రామాల్లోని ఉపాధ్యాయులు, సర్పంచ్ లు, గ్రామ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు, స్వచ్ఛంద సంస్థలు కరీంనగర్ లోని ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాలలో చేర్పించి వారి జీవితాల్లో వెలుగులు నింపాలని కోరుచున్నాము. వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్ సంప్రదించగలరు. 9440550345, 9701190124, 9700457939, 9440338424 ఈ క్రింది నంబర్స్ కి వాట్సాప్ ద్వారా మీ సదరం ఆధార్ కార్డు మీ udid cards కాంటాక్ట్ నంబర్స్ పంపించగలరు.,

(ఎన్.బాస్కర్)
PRINCIPAL
Govt. Residential School
For Visually Handicapped
KARIMNAGAR
(N. Bhaskar)

**రాజన్న సిరిసిల్ల జిల్లా, జూలై - 01 (ప్రజాబలం ప్రతినిధి)**కరీంనగర్ నగరంలోని శాతవాహన యూనివర్సిటీ ఎదురుగా, మల్కాపూర్ రోడ్ లోని ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాలలో అడ్మిషన్లు ప్రారంభమైనట్లు ఆ విద్యాలయం ప్రిన్సిపాల్ భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలలో 1వ తరగతి నుంచి 5 వ తరగతి వరకు, ఇంగ్లీష్ మీడియం, 1వ తరగతి నుంచి 10 వ తరగతి వరకు తెలుగు మీడియంలో బోధన కొనసాగుతుందని పేర్కొన్నారు.

ప్రత్యేక సాఫ్ట్ వేర్ తో బోధన, శిక్షణ ఈ పాఠశాలలో ఉచితంగా విద్య, భోజన వసతి అందిస్తామని, విద్యతో పాటు ప్రత్యేక సాఫ్ట్ వేర్ తో రూపొందించిన కంప్యూటర్, వివిధ కళల్లో శిక్షణ ఇస్తానని పేర్కొన్నారు. ఈ పాఠశాలలో చేరేందుకు 6 నుంచి 14 ఏండ్ల

సంవత్సరముల మధ్య వయసు ఉండాలని, జిల్లా మెడికల్ బోర్డు చే జారీ చేసిన సదరం సర్టిఫికెట్ (40%) నుంచి (100%) అంధత్వం ఉన్న బాలబాలికలు అర్హులని స్పష్టం చేశారు. కరీంనగర్ జిల్లా, ఇతర జిల్లాలకు చెందిన అంధ బాల బాలికలను వారి తల్లిదండ్రులు, ఆ గ్రామాల్లోని ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, అంగన్వాడీ టీచర్లు, స్వచ్ఛంద సంస్థలు కరీంనగర్ లోని ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాలలో చేర్పించాలని కోరారు.పూర్తి వివరాలకు 94405 50345, 97011 90124, 97004 57939, 94403 38424 నంబర్లలో సంప్రదించాలని, వాట్సాప్ ద్వారా సదరం సర్టిఫికెట్, ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్ పంపించాలని ప్రిన్సిపాల్ సూచించారు.

# జూనియర్ కళాశాలలో మెరుగైన బోధన అందించాలి - జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

**లక్ష్యం మేరకు జూనియర్ కళాశాలలో అడ్మిషన్స్ సాధించాలి**
**జూనియర్ కళాశాలలో మరమ్మత్తు పనులు వేగంగా పూర్తి చేయాలి**
**జూనియర్ కళాశాలలో మెరుగైన ఫలితాల సాధనకు కృషి**
**ఇంటర్ విద్య పై ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**





**రాజన్న సిరిసిల్ల జిల్లా, జూలై -01 : (ప్రజాబలం ప్రతినిధి)**జూనియర్ కళాశాలలో మెరుగైన బోధన అందించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో ఇంటర్ విద్య పై ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లతో సమీక్ష నిర్వహించారు. జూనియర్ కళాశాలలో విద్యార్థుల ఎనరోల్ మెంట్, ఇంటర్ పరీక్షా ఫలితాల, జూనియర్ కళాశాలలో మైనర్ రిపేర్, విద్యార్థుల సంక్షేమ కార్యక్రమాలు, పోటి పరీక్షల శిక్షణ, ఫైర్ సేఫ్టీ, ఇతర మౌలిక సదుపాయాలు తదితర అంశాల పై కలెక్టర్ చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు.

జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న 10 ప్రభుత్వ జూనియర్ కళాశాల పరిధిలో మొదటి సంవత్సరం 1777 అడ్మిషన్స్ సాధించడం లక్ష్యం కాగా 63% 1116 మంది విద్యార్థులు ఎనరోల్ చేసుకోవడం జరిగిందని అన్నారు. జూనియర్ కళాశాలలో అడ్మిషన్స్ పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జూనియర్ కళాశాలలో సివిల్ వర్క్ , విద్యుత్ సరఫరా, పారిశుధ్య, నీటి సరఫరా వంటి మౌలిక సదుపాయాల కల్పన, మైనర్ రిపేర్ పనులకు ప్రభుత్వం 1కోటి 80 లక్షల రూపాయల మంజూరు చేసిందని, నిధులను సద్వినియోగం చేసుకుంటూ మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని తెలిపారు.జూనియర్ కళాశాలలో అందించే విద్య నాణ్యత పెరగాలని అన్నారు. లెక్చరర్ సకాలంలో కళాశాలకు హాజరు కావాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన జరగాలని అన్నారు. 2024-25 విద్యా సంవత్సరంలో సప్లమెంటరీ పరీక్షలు ముగిసిన తర్వాత వేములవాడ ,ఎల్లారెడ్డి పేట, ఇల్లంతకుంట కళాశాలలో ఫలితాలు తక్కువగా వచ్చాయని తెలిపారు. సిరిసిల్ల జిల్లాలో ఇంటర్ విద్య చాలా వెనకబడిందని, మౌలిక వసతుల కల్పన పనులు, పరీక్ష ఫలితాలో చాలా ఇంప్రూవ్ కావాలని అన్నారు. జూనియర్ కళాశాలలో విద్యార్థుల సంక్షేమం కోసం అవసరమైన చర్యలు కట్టుదిట్టంగా తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ప్రతి జూనియర్ కళాశాలలో రెగ్యులర్ గా స్టూడెంట్ కౌన్సిలర్ల ద్వారా విద్యార్థులకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. జూనియర్ కళాశాలలో యాంటి డ్రగ్స్ కమిటీ ఏర్పాటు చేసి పోలీసుల సహకారంతో విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాల పై అవగాహన కల్పించాలని అన్నారు. విద్యార్థులకు కెరియర్ కౌన్సిలింగ్ అందించాలని అన్నారు. జూనియర్ కళాశాలలో క్రీడలు ఆడు ఎందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.మన జిల్లాలోని జూనియర్ కళాశాల విద్యార్థులకు మెడిసిన్, ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్షల కోసం అందించిన ప్రత్యేక శిక్షణ కారణంగా మంచి ఫలితాలు సాధించారని, ఇదే స్ఫూర్తి కొనసాగించాలని అన్నారు.

జూనియర్ కళాశాలలో విద్యార్థులందరికీ పాఠ్య పుస్తకాలు, ఇతర పోటీ పరీక్షల పుస్తకాలు , టెన్నిస్ కోర్ట్ టేబుల్ టెన్నిస్ క్యారం బోర్డులు చెస్ బోర్డులు ఏర్పాటు చేసి అందించాలని అన్నారు. విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ఆ రూట్ లలో కాలేజీ సమయాలకు అనుగుణంగా బస్సులు నడిచేలా ప్రతిపాదనలు అందించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి శ్రీనివాస్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో మరో నాలుగు రోజులు వర్షాలు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి

హైదరాబాద్ జూలై 1 బీ రాష్ట్రంలో మరో నాలుగు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఇవాళ, రేపు (మంగళ, బుధ వారాల్లో) తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపింది. రాష్ట్రం అంతటా ఆకాశం మేఘావృతమై ఉన్నదని పేర్కొంది. ఈ నెల 3, 4 తేదీల్లో వర్ష తీవ్రత మరింత పెరిగే అవకాశముందని చెప్పింది.కాగా నగరంలో గత రాత్రి భారీ వర్షం పడింది. పంజాగుట్ట, లక్డీకాపూల్, మలక్పేట, యూసుఫ్గూడ, జూబ్లీహిల్స్, షేక్పేట, ఖాజాగూడ, మణికొండ, మేడ్చల్, సికింద్రాబాద్, హిమాయత్నగర్, నారాయణగూడ, తదితర ప్రాంతాల్లో రహదారులపై భారీగా వరదనీరు నిలిచింది. లక్డీకాపూల్ ద్వారకా హోటల్ కూడలిలో నిలిచిన నీటిని హైడ్రా సిబ్బంది మ్యాన్హోళ్లలోకి మళ్లించారు. బలమైన ఈదురుగాలులవల్ల మణికొండ, అత్తాపూర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది.

# ఘనంగా జరుపుకున్న జన్మదిన వేడుకలు



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి** భారత రాష్ట్ర సమితి మణికొండ మున్సిపాలిటీ అద్యక్షుడు సీతారాం ధూళిపాళ మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగళ్ల ధనరాజ్ ల యొక్క పుట్టిన రోజు వేడుకలు అంగ రంగ వైభవముగా మంగళవారం రోజున నార్సింగి రోడ్డు గీతాంజలి వేదిక స్కూలు దగ్గరలో గల ధరణి ప్లాటినం బిల్డింగ్ రెండవ అంతస్తులో జరుపబడేను, ఇట్టి వేడుకలకు పార్టీ యువ నాయకుడు, రాజేంద్రనగర్ ఇంచార్జి పట్లొల్ల కార్తీక్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి శుభాకాంక్షలు తెలియజేసి సహపంక్తి భోజనం చేయడం జరిగినదని భారత రాష్ట్ర సమితి పార్టీ మణికొండ మునిసిపాలిటీ పార్టీ పదధికారులు, సీనియర్ నాయకులు, యువ నేతలు, మహిళా నాయకురాళ్ళు, భారత రాష్ట్ర స్టూడెంట్ విభాగం కార్యకర్తలు, పార్టీ అభిమానులు తెలియ జేసినారు.

## కరుణించిన వరుణుడు రైతన్నల్లో మొలకెత్తిన ఆశలు



భారీ వర్షం కురుస్తున్న దృశ్యం

**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి (జులై 01 ప్రజాబలం)** సంగారెడ్డి జిల్లా : ఆందోల్ నియోజకవర్గంలో వర్షాకాలం ప్రారంభంలో భారీగా కురిసిన వర్షాలకు, అన్నదాతలు విత్తనాలు విత్తారు, విత్తనాలు నాటిన అనంతరం మొహం చాటేసిన వరుణుడీ, చినుకు కోసం, రైతుల కళ్ళల్లో కన్నీళ్లు చూశాం, ఎంత ఎదురు చూసినా నెలలు గడుస్తున్నా, కరుణించని వరుణుడిపై తీవ్ర కోపంతో ఉన్నా, రైతులు నియోజకవర్గంలోని వివిధ మండల గ్రామాలలో ఉన్నటువంటి దేవాలయాల్లో, నీటితో నింపి వరుణుడి కోసం ఎదురుచూసి ప్రార్థనలు చేశారు, అయినా వరుణుడు కరుణించకపోవడంతో, ఇక వర్షాలు రావు పెట్టిన పెట్టుబడి పోయింది, చేసిన కష్టం పోయిందని నిరాశకు గురయ్యారు, వదిలేసిన ఆశలకు ఒకేసారి రెక్కలు వచ్చినట్టు సోమవారం సాయంత్రం (రాత్రి) ఉరుములు మెరుపులతో కురిసిన భారీ వర్షానికి, దీంతో ఆశలు వదులుకున్న అందోల్ నియోజకవర్గం లోని రైతన్నల మొహంలో, చిరునవ్వు వెలిగిపోయింది, విత్తిన విత్తనం మొలకెత్తి, రైతన్నల కలలను, సహకారం చేసిన వాన దేవుడికి మొక్కారు, కౌలు రైతన్నల ఆనందానికి హద్దులు లేనంతగా ఆనందంలో మునిగిపోయారు....

# విద్యార్థులకు వ్రాత పుస్తకములు వితరణ




**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 1 జూలై 2025** వి ఆర్ 4 సహాయోగ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మంగళవారం రోజున పుప్పాలగూడ గవర్నమెంట్ ప్రాథమిక పాఠశాల మొదటి తరగతి 38 మంది విద్యార్థులకు 2 చొప్పున, 2వ తరగతి 40 మంది విద్యార్థులకు 3 చొప్పున, 3వ తరగతి 48 మంది విద్యార్థులకు 4 చొప్పున, 4 మరియు 5వ తరగతి 80 మంది విద్యార్థులకు 5 చొప్పున మొత్తంగా 786 వ్రాత పుస్తకములు వితరణ గావించడం జరిగినదని వి ఆర్ 4 సహాయోగ్ చారిటబుల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్ రావు తెలియ చేస్తూ, ది సిటిజన్స్ కౌన్సిల్ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ జన్మదినం పురస్కరించుకొని ఇందుకు గాను సంస్థ సభ్యురాలు ఉమ దేవి సీతారాం ఆర్థిక సహకారంతో కార్యక్రమాన్ని జరుపుకోవడం జరిగినది, ఇట్టి సమయంలో వి ఆర్ ఫోర్ సహాయోగ్ చారిటబుల్ ట్రస్టు సంస్థ సభ్యులు దిలీప్ కక్కడ్, రాజశేఖర్, బొడ్డు శ్రీధర్, సుమ నళిని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి.ఎం నాయక్ తో పాటు సహచర అధ్యాపకులు శ్రీధర్ రెడ్డి, ఖాజా మొయినుద్దీన్, శ్రీదేవి తది తరులు పాల్గొనీ కార్యక్రమాన్ని విజయవంతం గావించినారు.




# మున్సిపాలిటీ కమిషనర్ బదిలీ వీడ్కోలు సమావేశం




**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి (జూలై 01 (ప్రజాబలం)** సంగారెడ్డి జిల్లా : ఆందోల్- జోగిపేట, మున్సిపాలిటీ కమిషనర్ గా దాదాపుగా మూడు సంవత్సరాలు విధులు నిర్వహించిన సీ,తిరుపతి, హైదరాబాదులోని( డిడిఎంఏ ) కు, బదిలీ కావడంతో అందోల్ -జోగిపేట, నూతన కమిషనర్ గా ఏ,రవీందర్, విధుల్లో చేరగా, బదిలీపై వెళ్లినందుకు సీ,తిరుపతికి, వీడ్కోలు సమావేశం మునిసిపల్ సిబ్బంది, మాజీ మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ, కమిషనర్ గా తిరుపతి బాధ్యతలు చేపట్టిన తర్వాత, చేపట్టిన అభివృద్ధి పనులపై కొనియాడారు, అందోల్- జోగిపేట, మునిసిపల్ కమిషనర్ బదిలీ వీడ్కోలు సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జి,మల్లయ్య, వివిధ వార్డ్ కౌన్సిలర్లు, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

# సైబర్ ఫిర్యాదులపై తక్షణమే స్పందించండి: జిల్లా ఎస్పీ మహేష్ బి.గీతే ఐపీఎస్





**రాజన్న సిరిసిల్ల జిల్లా జూలై 01,ప్రజాబలం ప్రతినిధి:**జిల్లాలో సైబర్ నేరాల నియంత్రణే లక్ష్యంగా ప్రతి సైబర్ వారియర్స్ పని చేయాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతే సూచించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం సైబర్ వారియర్స్ తో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాలపై వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి కేసులు నమోదు చేయాలని, బ్యాంకులో ఫ్రీజ్ అయి నగదు బాధితులకు అందేలా కృషి చేయాలన్నారు. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని కోరారు. సైబర్ నేరాలకు గురైన బాధితులకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రతి పోలీస్ స్టేషన్లో నియమించిన సైబర్ వారియర్స్ సంబంధిత సైబర్ నేరాలపై వచ్చే ఫీర్యాదులపై తక్షణమే స్పందించి కేసులు నమోదు చేయాలని చెప్పారు. అనుకోని పరిస్థితుల్లో సైబర్ నేరానికి గురైతే ఖంగారు పడకుండా వెంటనే 1930 ఫోన్ నెంబర్ కు ఫోన్ చేయాలని, ఎన్ సి ఆర్ పి పోర్టల్ గాని, దగ్గర్లోని పోలీస్ స్టేషన్లో ఉన్న సైబర్ వారియర్స్ ని సంప్రదించాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండేలా ప్రతి పోలీస్ స్టేషన్లలో సైబర్ వారియర్స్ కి ప్రత్యేకంగా ఒక ఫోన్ నెంబర్ అందజేయడం జరిగిందన్నారు. పోలీస్ స్టేషన్లలో ఉన్న సైబర్ వారియర్స్ కి అనుమానిత లింక్స్ విశ్లేషించడం. అలాగే సోషల్ మీడియా,ఆన్లైన్ ఆర్థిక మోసాలపై దర్యాప్తు చేయడం వంటి వాటిపై వారికి శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. సైబర్ నేరగాళ్ల వలలో విద్యావంతులే అధికంగా మోసపోతుండడం బాధాకరమని మల్టీలెవల్ మార్కెటింగ్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్ ఇతర ఆన్లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నట్లు తెలిపారు. పోలీసు అధికారులు నేరుగా వాట్సాప్ వీడియోకాల్స్ చేయరని, డిజిటల్ అరెస్టులని కాల్స్ వస్తే సంబంధిత పోలీస్ స్టేషన్లో వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రజల బలహీనతలే సైబర్ నేరగాళ్లకు బలంగా మారిందని, సైబర్ నేరగాళ్ల వలలో పడకుండా ఉండటానికి అప్రమత్తతే ప్రధాన ఆయుధం అని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా సైబర్ సెల్ ఆర్ఎస్ఐ జునైద్, సైబర్ సెల్ సిబ్బంది, అన్ని పోలీస్ స్టేషన్ల సైబర్ వారియర్స్ పాల్గొన్నారు.

# అడిషనల్ కలెక్టర్ ని కలిసిన దళితబంధు సాధన సమితి సభ్యులు



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి జూలై 1** దళిత బందు సాధన సమితి ఆధ్వర్యంలో మంగళవారం రోజున కరీంనగర్ జిల్లా అడిషనల్ కలెక్టర్ కి హుజురాబాద్ నియోజకవర్గంలోని దళితబందు గ్రౌండింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలనీ కోరడం జరిగింది.గత నెల 25 న దళితబందు గ్రౌండింగ్ మొదలుపెట్టారు కానీ ఇప్పటివరకు కేవలం ఒక లక్ష రూపాయలు ఉన్న కొంతమందికి మాత్రమే మంజూరు చేస్తున్నారు అయితే 490000 పైన రావాల్సిన వాళ్లకు కూడా గ్రౌండింగ్ వేగవంతం చేసే విదంగా ఎంపీడీఓ లకు మున్సిపల్ కమిషనర్లకు అలాగే మండలాల స్పెషల్ ఆఫసర్లకు ఆదేశాలు జారీ చేయాలనీ అడిషనల్ కలెక్టర్ ని కోరడం జరిగింది.స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ వచ్చే లోపు పూర్తి స్థాయిలో ప్రతి లబ్ధిదారునికి ఏలాంటి షరతులు లేకుండ నిధులు మంజూరు చేయాలనీ విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గం కొంతమంది వ్యక్తులు దళితబందు ఆగిపోయింది అని వివిధ సోషల్ మీడియా గ్రూపులో సాధన సమితి పై తప్పుడు ప్రచారం చేస్తూ లబ్ధిదారులను తప్పుద్రోవ పాటించే ప్రయత్నం చేస్తున్న వారిపై కఠిన చెర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో దళిత బంధు సాధన సమితి సభ్యులు కోలుగూరి నరేష్ అకినపల్లి ఆకాష్ ఉదయ్ కుమార్ సౌజన్య పాలొగొన్నారు

# సమాజానికి సేవ చేయడం లో రాందేవ్ రావ్ ఆసుపత్రి ముందుంటుంది..



**కూకట్పల్లి (ప్రజాబలం) జులై 01** :తల్లి దండ్రులు జన్మనిస్తే, వైద్యులు పునర్జన్మనిస్తారు. వైద్యులు తమ ప్రాణం పోతుందని తెలిసి కూడా తమ ప్రాణాలు సైతం లెక్క చేయకుండా రోగుల కొరకు తమ ప్రాణాలను ఫనంగా పెట్టి వైద్యం చేస్తారు అందుకే వైద్యణ్ణి వైద్యో నారాయనో హరి అంటారు వైద్య%శీ% ఒక వృత్తి గా కాకుండా ప్రాణాలను కాపాడే ఒక మహెూన్నత శక్తి గా వైధ్యాన్ని అభివర్ణింస్తుంటారు ఇలాంటి 115 మంది డాక్టర్లు రాందేవ్రావు ఆసుపత్రి నందు పనిచేయుచున్న వైద్యులందరికి వైద్యుల దినోత్సవ శభాకాంక్షలు.

ఈ 2025 సంవత్సరం నినాదం బేహింద్ ది మాస్క్ హూ హెల్స్ ది హెలర్స్ అనే నినాదం తో వైదలందర్నీ ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమనికి అదునపు ఆకర్షణ గా ప్రముఖ రేఖీ తెరేపిస్ట్ గ్రాండ్ మాస్టర్ లక్ష్మి కమలాకర్ వన్నె తీసుకొని వచ్చారు. ఈ కార్యక్రమం లో రాందేవ్రావు ఆసుపత్రి మెడికల్ డైరెక్టర్ కమలాకర్ ని, ప్రముఖ స్త్రీ నిపుణురాలు చేయదేవిని ఇతర వైద్యులను సత్కరించడం జరిగింది.

అందరికి ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉంటే, కుటుంభం, కుటుంంబం తో పాటు సమాజం, సమాజం తో పాటు ఊరు, ఊరు తో పాటు దేశం కూడా ఆరోగ్యం గా ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమం లో సమాజానికి మరింత చేరువయ్యే సేవలను రాందేవ్రావు ఆసుపత్రి ప్రారంభించినట్లు ఆసుపత్రి మెడికల్ డైరెక్టర్ కమలాకర్ తెలిపారు.

ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సంస్కృతి నుండి ప్రెసిడెంట్ లయన్ సుష్మ, సుజాత సూర్యారాజు పాల్గొన్నారు.

ఆదరణ ఫౌండేషన్ తరుపున ఆరిగెల రఘునాథ్ బాబు , జగన్ ఎర్రవెల్లి, పెరి ప్రసాద్, తెల్ల హరికృష్ణ, నరేంద్ర పాల్గొని వైద్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

## తలమడుగు లో యూరియా కొరత

ఆదిలాబాద్ తలమడుగు మండలం లో రైతులను యూరియా కొరత వేధిస్తోంది. పల్లి(బి) ఏపీసీఎస్ లో ఎరువుల కొరత కారణంగా పల్లి(బి), పల్లి(కె) గ్రామస్థులు ఆధార్కార్డులను క్యూలో పెట్టి వేచి చూస్తున్నారు. చేనులో పనులకు వెళ్లాల్సిన రైతులు గంటల తరబడి ఇక్కడే ఉంటున్నారు. అలాగే ఒక రైతుకు 2 యూరియా బ్యాగులను మాత్రమే ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి ఎరువుల కొరత లేకుండా చూడాలని రైతులు కోరుతున్నారు.

## సి.ఈ.ఐ.ఆర్ పోర్టల్‌తో ప్రజా సేవలో మరో మైలురాయి

### -రికవరీ చేసి బాధితులకు అందజేత

### -పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. శశిధర్ రెడ్డి



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సి.ఈ.ఐ.ఆర్ (సెంట్రల్ ఈక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) పోర్టల్‌ను సమర్థవంతంగా వినియోగించుకుంటూ, మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో ఇప్పటివరకు చోరీకి గురైన మొబైల్ ఫోన్లను 197 సెల్ ఫోన్ లను విజయవంతంగా స్వాధీనం చేసుకున్నామని మందమర్రి సి. ఐ కాసర్ల శశిధర్ రెడ్డి తెలిపారు. మంగళవారం

ఇటీవల రికవరీ చేసిన ?1.2 లక్షల విలువైన 07 మొబైల్ ఫోన్ లను బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల ఆస్తులను కాపాడటంలో మరియు నేరాలను అరికట్టడంలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందని ఉద్ఘాటించారు. రామగుండం పోలీస్ కమిషనర్, మంచిర్యాల డిసిపి ల మార్గనిర్దేశంలో ప్రతి పోలీస్ స్టేషన్‌లో సి ఈ ఐ. ఆర్ ఫిర్యాదుల కొరకు ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశామన్నారు. మందమర్రి స్టేషన్ పరిధిలో ఇప్పటివరకు పోర్టల్‌లో 280 ఫిర్యాదులు నమోదు కాగా, మా బృందాల కృషితో 197 ఫోన్లను రికవరీ చేసి, వాటి యజమానులకు అప్పగించామన్నారు. మిగిలిన ఫోన్లను కూడా త్వరలోనే స్వాధీనం చేసుకుంటామనీ. ప్రస్తుత డిజిటల్ యుగంలో మొబైల్ ఫోన్ ప్రతి ఒక్కరి జీవితంలో ఒక అంతర్భాగమని దానిని పోగొట్టుకున్నప్పుడు ప్రజలు పడే ఆవేదనను మేము అర్థం చేసుకోగలమన్నారు. అందుకే, టెక్నాలజీ సహాయంతో వారికి సత్వర సేవలు అందించడమే మా లక్ష్యం," అని తెలిపారు.

సిఈఐఆర్- పోర్టల్ అనేది పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన ఫోన్లను గుర్తించడానికి అత్యంత శక్తివంతమైన సాధనమన్నారు. ఈ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయగానే, ఆ ఫోన్ ఐ.ఎం.ఈ.ఐ నంబర్ బ్లాక్ చేయబడుతుందన్నారు. దీనివల్ల దేశంలో ఏ నెట్‌వర్క్‌లోనూ ఆ ఫోన్ పని చేయదని ఇది దొంగలకు ఫోన్‌ను ఉపయోగించడం అసాధ్యంగా మార్చి, ఫోన్ల రికవరీని సులభతరం చేస్తుందన్నారు.

ఎవరైనా తమ మొబైల్ ఫోన్‌ను పోగొట్టుకున్నా లేదా అది దొంగతనానికి గురైనా, ఏమాత్రం ఆందోళన చెందకుండా వెంటనే ఈ క్రింది చర్యలు చేపట్టాలన్నారు. వెంటనే www.ceir.gov.in వెబ్‌సైట్‌లోకి వెళ్లి మీ ఫోన్‌ను బ్లాక్ చేయాలని

అదేవిధంగా ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు తక్కువ ధరకు మొబైల్ ఫోన్లు అమ్మినట్లయితే ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో కొనవద్దని అటువంటి వ్యక్తుల సమాచారం పోలీసులకు ఇవ్వాలని ప్రజలను కోరారు.

తమ మొబైల్ ఫోన్లను తిరిగి పొందిన బాధితులు ఆనందం వ్యక్తం చేస్తూ, మందమర్రి పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. పోలీసుల నిబద్ధత మరియు కృషి తమకు ఎంతో భరోసాని ఇచ్చిందని వారు పేర్కొన్నారు.

ప్రజల భద్రత, వారి ఆస్తుల పరిరక్షణే ధ్యేయంగా మందమర్రి పోలీస్ పనిచేస్తుందని పునరుద్ఘాటించారు.

మొబైల్ రికవరీలో కీలకపాత్ర పోషించిన టెక్నికల్ టీం కానిస్టేబుల్ శ్రీనివాస్ ని ఈ సందర్భంగా సిఐ అభినందించారు.

ఈ కార్యక్రమంలో మందమర్రి ఎస్ఐ శివనీతి రాజశేఖర్, టెక్నికల్ టీం కానిస్టేబుల్ శ్రీనివాస్ ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలను సందర్శించిన జిల్లా మలేరియా అధికారి డిప్యూటీ డి ఎం హెచ్ ఓ



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి జూలై 1** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలను జిల్లా మలేరియా అధికారి డాక్టర్ ఉమా శ్రీ రెడ్డి హుజురాబాద్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు సందర్శించారు.ఈ సందర్శనలో భాగంగా వసతి గృహంలోని వాటర్ ప్లాంట్ ను, వంటగదిని పరిశీలించి వాటర్ ప్లాంట్ లో వాటర్ లీకేజీ కాకుండా చూసుకోవాలని వంటగది లోకి ఈగలు దోమలు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వంటగదిని ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని తగు సూచనలు సలహాలు ప్రిన్సిపాల్ కు ఇవ్వడం జరిగింది,తధనంతరం పాఠశాలలోని విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థుల యొక్క ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు,ఈ సందర్భంగా విద్యార్థులకు చేతులను శుభ్రపరచుకునే విధానం,వ్యక్తిగత పరిశుభ్రత, మరియు పరిసరాల పరిశుభ్రత,కాలానుగుణంగా వర్షాకాలంలో సంభవించే వ్యాధుల మీద దోమల ద్వారా సంభవించే వ్యాధులు డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా,మెదడువాపు, నీటి ద్వారా సంభవించే అతిసారం, టైఫాయిడ్,జాండీస్ మొదలగు వ్యాధులు వ్యాపించు విధానం,వ్యాధుల లక్షణాలు తీసుకోవలసిన జాగ్రత్తలను,డ్రై డే మీద అవగాహన కల్పించడం జరిగింది.బయటి తినుబండారాలా జోలికి వెళ్ళవద్దని కాచి చల్లార్చిన నీటిని మాత్రమే త్రాగాలని



విద్యార్థులకు సూచించారు, పాఠశాల ప్రాంగణంలో నీరు నిల్వ ఉండకుండా పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని ప్రిన్సిపాల్ కు సూచించారు,అలాగే పాఠశాలలోని విద్యార్థులకు వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాజేష్ దగ్గు జలుబు వంటి చిన్న చిన్న సమస్యలతో బాధపడుతున్న 32 మంది కి వైద్య పరీక్షలు నిర్వహించి అందులో జ్వరంతో బాధపడుతున్న నలుగురికి రక్త పూతలు సేకరించి వ్యాధి నిర్ధారణకి ల్యాబ్ కు పంపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి డాక్టర్ ఉమా శ్రీ రెడ్డి , డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు,డాక్టర్ రాజేష్,డాక్టర్ మహెూన్నత పటేల్,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్యాం నాయక్,డి పి హెచ్ ఎన్ విమల,హెల్త్ ఎడ్యుకేటర్స్ పంజాల ప్రతాప్ గౌడ్,మోహన్ రెడ్డి,పాఠశాల ప్రిన్సిపాల్ లచ్చయ్య, వైస్ ప్రిన్సిపాల్ రామ్ సింగ్, హెల్త్ సూపర్వైజర్ శ్రీధరచారి, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏఎన్ఎం లు మంజుల,రజిత ఆశా కార్యకర్త రహీమున్నీసా తదితరులు పాల్గొన్నారు.


## కెనరా బ్యాంక్ వ్యవస్థాపక దినోత్సవం






**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూలై 1**:కెనరా బ్యాంక్ 120వ వ్యవస్థాపక దినోత్సవంపురస్కరించుకొని, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ సి. శివ ప్రసాద్ ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా, ఐడిఓసి ప్రాంగణంలో ప్రాణవాయువు నిచ్చే మొక్కలతో బాటు వివిధ రకాల పండ్ల మొక్కలను నాటడం జరిగింది. ఇట్టి కార్యక్రమ%శీ%లో ఎల్ డి ఎం తో బాటు జిల్లా డిఎస్సిడిఓ వినోద్ కుమార్, డి ఆర్ డి ఎ సూపరింటెండెంట్ పారిజాతం, జేడియం దివాకర్, డిపిఎం లు, రెవిన్యూ శాఖ సిబ్బంది ఐన టి.సంతోష్ కుమార్, ఇతర రెవిన్యూ సిబ్బంది, స్పోర్ట్స్ ఆఫీస్ సిబ్బంది, పలు డిపార్ట్మెంట్ ల సిబ్బంది,లీడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ జీవకోటి మనుగడకు మొక్కలు నాటలని పిలుపు నిచ్చారు. ఈ వారాంతం ఇట్టి కార్యక్రమం కొనసాగుతుందని, దాదాపు 500 మొక్కలకు వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో నాటలని లక్ష్యాంగా పెట్టుకున్నామని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఇంటర్ విద్యాధికారి.




**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** మంగళవారం రోజున వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంటర్ విద్యాధికారి వై.శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అలాగే ఆయన ప్రతి తరగతి గదిని పరిశీలిస్తూ, విద్యార్థిని, విద్యార్థులకు తగిన సూచనలు అందించారు. ఈ సందర్భంగా అధ్యాపకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇంటర్ ప్రథమ సంవత్సరంలో విద్యార్థుల ప్రవేశాలను ఇంకా పెంచాలని, అలాగే నైపుణ్యమైన బోధనను విద్యార్థులకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్. శరత్ కుమార్, అధ్యాపకులు శేఖర్, జలపతి,ఇ. మహేందర్, రవీందర్, జయ భరత్ రెడ్డి, గోపి, సంతోష్, నరసింహమూర్తి, అంజయ్య, మహేందర్ రెడ్డి, అశోక్, లత, మంగమ్మ, స్వప్న, మరియు జ్యోతి పాల్గొన్నారు.

## తెలంగాణ జనసమితి మండల అధ్యక్షునిగా పల్లెర్ల శ్రీనివాస్ నియామకం





**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి జూలై 1**తెలంగాణ జనసమితి పార్టీ జమ్మికుంట మండల అధ్యక్షునిగా పల్లెర్ల శ్రీనివాస్ ని నియమిస్తున్నట్టు తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా కన్వీనర్ మోరే గణేష్ తెలిపారు.తెలంగాణ జన సమితి యువజన విభాగంలో చురుకుగా పాల్గొని పలు సమస్యల పట్ల అనేక పోరాటాల్లో పాల్గొన్నటువంటి పల్లెర్ల శ్రీనివాస్ కి ఈ అవకాశం కల్పించాల్సిందిగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి ముక్కెర రాజు, మహిళా విభాగ ప్రధాన కార్యదర్శి అరికిల్ల స్రవంతి ల సూచన మేరకు తెలంగాణ జన సమితి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం ఆదేశాల మేరకు ఈ నియామకం జరిగిందని తెలిపారు.మునుముందు ప్రజల సమస్యల పట్ల పార్టీ బలోపేతం పట్ల కృషి చేస్తారని ఆశిస్తున్నామన్నారు.ఈ సందర్భంగా పల్లెర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ తనకు అవకాశం కల్పించినందుకు రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్కెర రాజు కి,మహిళా విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికిల్ల స్రవంతి,జిల్లా కన్వీనర్ మోరే గణేష్ కి కృతజ్ఞతలు తెలిపారు.

## వేములవాడ నియోజకవర్గ పరిధిలోని పలు దేవాలయాల పునర్నిర్మాణం, మరమ్మతులకు నిధులు మంజూరు.

**ముఖ్యమంత్రి సహకారంతో, దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, విప్ ఆది శ్రీనివాస్ కృషితో నిధులు మంజూరు.**

**నిధులు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న భక్తులు.**



PROCEEDINGS OF THE COMMISSIONER ENDOWMENTS AND SECRETARY-CUM- TREASURER OF COMMON GOOD FUND COMMITTEE, T.S., HYDERABAD.

PRESENT: S.VENKAT RAO, I.A.S, DIRECTOR

Proceedings in Rc.No.E1/7550/2025, Dated: 24-06-2025.

Sub: Endowments Department – C.G.F – Sanction of financial aid towards Reconstruction / Renovation of temples – C.G.F Committee in its meeting held on 13-06-2025 accorded administrative sanctions – Orders – Issued.

Ref: 1. G.O.Ms.No.726, Revenue (Endts-II) Dept., Dated 21-06-2006.
2. G.O.Ms.No.39, Revenue (Endts-I) Dept., Dated 20-02-2017.
3. G.O.Ms.No.261, Revenue (Endts-I) Dept., Dated 28.11.2017.
4. G.O.Ms.No.170, Revenue (Endts-I) Dept., Dated 18-08-2018.
5. G.O.Ms.No.148, Revenue (Endts-I) Dept., Dated 11-04-2025.
6. Minutes of the C.G.F. Committee meeting, Dated 13-06-2025.

** ** ** **

ORDER:

In exercise of the powers vested under Section 70 & 71 of Telangana State Charitable & Hindu Religious Institutions and Endowments Act 30/87, read with rules made there under in the reference 1st, 2nd 3rd 4th & 5th cited, the C.G.F Committee in its meeting held on 13-06-2025 has accorded administrative sanction from C.G.F towards reconstruction/ renovation subject temple as detailed below:

| Sl. No. | Name of the Temple, Village, Mandal & District & Name of the Work (Nature of the Work) | Category of the temple. | Proposed Estimate Value of Rs. | Matching Contribution (20 %) Paid or Not Paid | CGF Sanction Given | Remarks |
|---|---|---|---|---|---|---|
| 1 | Reconstruction / Renovation of Sri Renuka Yellamma Temple, Sirikonda (V), Kathalapur (M), Vemulawada. | 6 (c) | 5000000 | Paid | 50,00,000/- | |

Considering the administrative sanctions accorded from the C.G.F, the Executive Officer/Executive Authority, concerned temple is requested to get the estimates technically sanctioned from the competent authority and call for the tenders as per rules in force.

The administrative sanction accorded will be reviewed and can be cancelled during the process of work if funds are inadequate in C.G.F. The sanctioned amount will be paid in installments as per the utilization certificate issued by the competent authority keeping in view of progress of work subject to availability of funds in C.G.F.

The Executive Officer / Executive Authority of the concerned temple shall execute the works after finalization of mode of execution. The sanctioned amount will be paid in installments, as the work proceeds. The work shall be executed as per the program and completed within the scheduled time.

The above grant will be lapsed, if it is not utilized within five years from the date of its sanction.

Contd...,

**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** మంగళవారం రోజున వేములవాడ నియోజకవర్గ పరిధిలోని పలు దేవాలయాల అభివృద్ధి మరియు పునరుద్ధరణ కోసం సిజిఎఫ్ కింద 1 కోటి95 లక్షల రూపాయల నిధులు మంజూరు చేస్తూ దేవాదాయశాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. వేములవాడ నియోజకవర్గ పరిధిలోని కథలాపూర్ మండలం సిరికొండ గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయానికి 50 లక్షలు, శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయానికి 50 లక్షలు, మేడిపల్లి మండలం కేంద్రంలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయానికి 45 లక్షలు, వేములవాడ అర్బన్ మండలం మారుపాక గ్రామంలోని శ్రీ పెద్దమ్మతల్లి దేవాలయానికి 50 లక్షల నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈ నిధులతో ఆయా దేవాలయాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు, పునర్నిర్మాణం, మరమ్మతులు చేపట్టనున్నారు. ఇప్పటికే వేములవాడ పట్టణంలో దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం విస్తరణ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం 150 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసిన విషయం తెలిసిందే. నియోజకవర్గ అభివృద్ధి ప్రజల సంక్షేమంతో పాటు నివేకవర్గంలోని పలు దేవాలయాలను అభివృద్ధి చేసి భక్తులకు మెరుగైన సౌకర్యాలు వసతులు కల్పించడానికి కృషి చేస్తానని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. కాగా అడగగానే ఆయా దేవాలయాలకు నిధులు మంజూరు కి కృషి చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు గ్రామ ప్రజలు, భక్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## షాట్ సర్క్యూట్ తొ ఇంట్లో సామగ్రి దగ్ధం

జయశంకర్ భూపాలపల్లి షాట్ సర్క్యూట్ తొ ఇంట్లో సామగ్రి దగ్ధం అయింది. భూపాలపల్లి పట్టణ కేంద్రంలోని కారల్ మర్క్స్ కాలని లొ షాట్ సర్క్యూట్ తో.. జలిగాపు రమేష్ ఇంట్లో ఘటన చోటు చేసుకుంది. ఫ్రీజ్ లో షాట్ సర్క్యూట్ వల్ల మంటలు చెలరేగడంతో 20 వేల నగదు... విలువైన పత్రాలు బట్టలతో పాటు సామగ్రి పూర్తిగా దగ్ధం అయింది.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మెటీరియల్ లో ఇబ్బందులు, సిపిఐ కడారి రాములు.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం),** తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ మంచి నిర్ణయమే అయినా ఇండ్ల నిర్మాణానికి అవసరమైన మెటీరియల్స్ అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సిపిఐ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి కడారి రాములు తన తీవ్ర ఆవేదనను వ్యక్తం చేశారు. మంగళవారం జరిగిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రానైట్, కాంక్రీట్, మొరం వంటి నిర్మాణ సామాగ్రిని తీసుకువచ్చే వాహనాలపై మైనింగ్ అధికారులు కేసులు పెట్టి, వాటిని పోలీస్ స్టేషన్లలో నిలిపివేస్తుండడంతో, ప్రజలు భారీ ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ చర్యల కారణంగా మార్కెట్లో రేట్లు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. గ్రానైట్ ధర 9000 నుండి 13 వేల రూపాయలకు, మొరం రెండు వేల రూపాయల నుండి 4000 రూపాయల వరకు, కంకర 8 వేల రూపాయల నుండి 11 వేల రూపాయలకు పెరిగిందని ఇది పేదలకు మరింత బరంగా మారుతుందని ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లకు కావాల్సిన మెటీరియల్ అందించేందుకు ప్రభుత్వ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ప్రతిరోజు ఇసుక, మొరం వంటి సరుకులకు అనుమతులు ఇవ్వాలని, కేసులు, వాహనాల సీజ్ వంటి చర్యలను నిలిపేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే స్టీల్, సిమెంట్ దుకాణదారులు విచ్చలవిడిగా రేట్లు పెంచుతున్నారని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం పేదల పక్షాన నిలబడి, ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే వారికి పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ విషయమై వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జోక్యం చేసుకొని తగిన చర్యలు తీసుకోవాలని సిపిఐ నాయకులు అభ్యర్థించారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ వేములవాడ పట్టణ కార్యదర్శి ఎల్లా దేవరాజ్, పోశెట్టి, కోరేపు క్రాంతి, పెంట రాజేష్, పెంబర్ రాజు, దుర్గయ్య, గాజుల రమేష్ తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి.

## కలెక్టర్ సందీప్ కుమార్ ఝ.
## చింతల్ టానా ప్రాథమికోన్నత పాఠశాల, అంగన్వాడి కేంద్రం తనిఖీ.

**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** విద్యాలయాలలోని ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి బోధించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఆదేశించారు. వేములవాడ అర్బన్ మండలం చింతల్ టానా ఆర్ అండ్ ఆర్ కాలనీలోని ప్రాథమికోన్నత పాఠశాలలో కలెక్టర్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా తరగతి గదులను, అలాగే ఉపాధ్యాయులు, విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్న తీరును ఆయన పరిశీలించారు. అంతస్తు పైన కిచెన్ షెడ్ నిర్మించాలని, వెంటనే పనులు ప్రారంభించి, సాధ్యమైనంత త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులతో నిత్యం చదవడం, రాయడంపై ప్రత్యేక దృష్టి సారించి, నిత్యం అభ్యాసన చేయించాలని కలెక్టర్ సూచించారు. డెస్కులు తక్కువగా ఉండడంతో, వేరే పాఠశాల నుండి తెప్పించాలని పేర్కొన్నారు. విద్యార్థులకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆయన ఆదేశించారు.



అంగన్వాడి కేంద్రం ఆకస్మిక తనిఖీ.



చింతల్ టానా ఆర్ అండ్ ఆర్ కాలనీలోని అంగన్వాడి కేంద్రంను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎంతమంది చిన్నారులు ఉన్నారు? మంగళవారం రోజు ఎంతమంది వచ్చారు అనే వివరాలను ఆరా తీశారు. అర్హులైన పిల్లలందరికీ బాలామృతం, కోడిగుడ్లు అందరికీ అందించాలని నిర్వాహకులకు సూచించారు. చిన్నారుల ఎత్తు, బరువును కొలిచి పరిశీలించారు. చిన్నారుల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్లైన్ రిజిస్టర్లు నమోదు చేయాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ఉదయం సందర్శన, మధ్యాహ్నం సౌకర్యాల కల్పన.

## విద్యార్థులకు అందుబాటులోకి డెస్క్ లు.
## కలెక్టర్ ఆదేశాల మేరకు చింతల్ టానా ఆర్ అండ్ ఆర్ కాలనీలోని స్కూలుకు తరలింపు.




**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** వేములవాడ అర్బన్ మండలం చింతల్ టానా ఆర్ అండ్ ఆర్ కాలనీలోని ప్రాథమికోన్నత పాఠశాలలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మంగళవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేసి, విద్యార్థులకు మరిన్ని డెస్క్ లు అందుబాటులో ఉంచాలని ఆదేశాలు తక్షణమే అమల్లోకి వచ్చాయి. డెస్క్ లు వేరే పాఠశాల నుంచి తెప్పించాలని విద్యాలయం సందర్శించిన సందర్భంగా కలెక్టర్ సూచించగా, విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి డెస్కులు తరలించారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ డెస్కులు ఏర్పాటు చేయడంపై ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

# వేములవాడ రాజన్న లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్స్ డే, చార్టెడ్ అకౌంటెంట్స్ డే, పోస్టల్ డే వేడుకలు.




**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** జూలై 1వ తేదీ జాతీయ డాక్టర్స్ డే, చార్టెడ్ అకౌంటెంట్స్ డే, పోస్టల్ డే ను పురస్కరించుకొని వేములవాడ రాజన్న లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. వేములవాడ పట్టణానికి చెందిన ప్రముఖ డాక్టర్లకు, చార్టెడ్ అకౌంటెంట్లకు, సీనియర్ పోస్ట్ మాన్ లకు శాలువాలు కప్పి, పూల బొకేలు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమానికి చార్టెడ్ ప్రెసిడెంట్ గోస్కుల రవి, తీగల వెంకటేశ్వర్ రావు, ఎం జి ఎఫ్ కోళ్ల శ్రీనివాస్, ఎం జి ఎఫ్ రాపల్లి శ్రీధర్, జెర్సీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వేములవాడ రాజన్న లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కొలిపాక నరసయ్య మాట్లాడుతూ ప్రజలు డాక్టర్లను దేవుళ్ళుగా భావిస్తారని, కరోనా వంటి విపత్తుల సమయంలో తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా సేవలందించిన వైద్యులు మానవత దృక్పథానికి నిలువెత్తు నిదర్శనం అన్నారు. వేములవాడ పట్టణంలోని నందిని ఆసుపత్రి ఎం.డి ఫిజిషియన్ డాక్టర్ పరశురాములు, శ్రీ ప్రసూతి వైద్య నిపుణురాలు డాక్టర్ అరుణ, డెంటల్ డాక్టర్ లహరి, వేములవాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఇన్చార్జి డాక్టర్ పెరుగ తిరుపతి లను వేములవాడ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. మారుమూల ప్రాంతంలో







ఇంటింటికి సమాచారం అందించే విషయంలో రాజీ పడకుండా ఇతర దేశాల నుండి వచ్చే సమాచారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు సైకిళ్లపై తిరిగి ఇంటింటికి సమాచారం చేరవేయడంలో ఎనలేని కృషి చేస్తున్న వేములవాడ సబ్ పోస్ట్ మాస్టర్ రాజేందర్ రెడ్డి, పోస్టల్ అసిస్టెంట్ కావ్య సత్యనారాయణ, రాజేందర్ లను శాలువా, పూల బొకేతో సత్కరించడం జరిగింది. చార్టెడ్ అకౌంటెంట్ వారు ఇటు ప్రభుత్వానికి అటు ప్రజలకు వారధిగా నిలుచని ప్రభుత్వ ఆదాయంలో కీలక పాత్ర పోషిస్తున్న కరీంనగర్ చార్టెడ్ అకౌంటెంట్ సీనియర్ తోట ఆంజనేయులును శాలువా, పూల బొకేతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేములవాడ రాజన్న లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కొలిపాక నరసయ్య, కార్యదర్శి ఈసంపల్లి శ్రీనివాస్, ట్రెజరర్ తోట శేఖర్, ఉపాధ్యక్షుడు తంపుల సుమ, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# రెడ్డి సంఘం ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి 20వేల ఆర్థిక సహాయం.




**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** వేములవాడ రూరల్ మండలం హనుమాజీపేట గ్రామంలో కరెంటు షార్ట్ సర్క్యూట్ కారణంగా గొర్రె మైసయ్య ఇల్లు మొత్తం దగ్ధం కాగా, ఇల్లు మొత్తాన్ని కోల్పోయింది. ఈ ప్రమాదంలో ఇంట్లో విలువైన వస్తువులు, నిత్యావసర సరుకులు, బట్టలతోపాటు ఇంటి ఆస్తి పూర్తిగా దగ్ధమైంది. ఊహించని సంఘటనతో గొర్రె మైసయ్య - రాజవ్వ దంపతుల కుటుంబం రోడ్డున పడ్డారు. ఈ కష్ట సమయంలో హనుమాజీపేట గ్రామ రెడ్డి సంఘం సభ్యులు ఆర్థిక సహాయం చేయడానికి ముందుకు వచ్చారు. రెడ్డి సంఘం ఆధ్వర్యంలో 20 వేల నగదు రూపాయలను బాధిత కుటుంబానికి అందించి గొప్ప మనసును చాటుకున్నారు. ఈ సందర్భంగా రెడ్డి సంఘం అధ్యక్షులు మెరుపుల రాకేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రమాదవశాత్తు నివాస గృహం దగ్ధం కావడం చాలా బాధాకరమని, ఇలాంటి కష్ట సమయంలో ఆర్థిక సాయం చేయడానికి కుల సంఘాలు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హనుమాజీపేట రెడ్డి సంఘం సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి కొత్త అధ్యక్షునికి శుభాకాంక్షలు తెలిపిన, ప్రతాప రామకృష్ణ.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** మంగళవారం రోజున నూతనంగా ఎన్నికైన బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ రాం చందర్ రావు ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన రాజన్న సిరిసిల్ల జిల్లా మాజీ అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ.

ఈ సందర్భంగా వేములవాడ బిజెపి పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో ముఖ్య నాయకులతో కలిసి నూతనంగా ఎన్నికైన రాష్ట్ర బిజెపి రథసారథి రామ్ చందర్ రావు కు రాజన్న లడ్డు ప్రసాదం అందజేసి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రేగుల మల్లికార్జున్, సంటి మహేష్, కృష్ణ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com